Ayurvedasrama Series—8.

# BESHAJAKALPA

A

Treatise on the
Technology of the Ayurvedic Science

BY

**VENKATACHARYULU**

*with a telugu commentary*

**"PRAKASIKA"**

BY

**Vaidyaratna,**
**Ayurvedamarthanda, Bhishangmani,**

## Pandit, D. Gopalacharlu, A.V.S.,

*Principal, Madras Ayurvedic College and*
*Senior Physician, Madras Ayurvedic Free Dispensary, Madras,*
*Examiner, Mysore Government Ayurveda Vidwat Examinations and, of*
*D. A. V. College, Lahore, and, Ayurveda Mahamandal Allahabad,*
*Examiner & Member, Text Book Committee Dellhi Ayurvedic & Unani Tibi College*
*Member of the "Sree Sayajee Ayurveda Vidyaptha",*
*Commentator on Susruta, Madhavanidana, Pathyapathya, &c.,*
*Ex President 7th Congress of Aryavaidya Samaj Malabar 1909, and*
*Ex President Akhila Bharatavarsha Ayurvedic Conference Bombay 1913*
*and Gold Medallist in the Various Industrial and*
*Agricultural Exhibitions in India*

**AYURVEDASRAMA, MADRAS.**

1914.

Registered Copy-right.] [Price Re. 1-0-0.

MADRAS:

PRINTED AT

THE AYURVEDIC PRINTING WORKS

*12 Thambu Chetty Street, George Town.*

AND PUBLISHED FROM

AYURVEDASRAMA, MADRAS.

ఆయుర్వేదాశ్రమ గ్రంథమాల—౫.

శ్రీమద్ధన్వంతరయేనమః.

వేంకటాచార్యులవారిచే రచించబడిన

# భేషజకల్పము.

ఇది

చెన్నపురి ఆయుర్వేదకాలేజ్ ప్రిన్సిపాలును,
చెన్నపురి ధర్మ ఆయుర్వేద వైద్యశాలా ప్రధాన చికిత్సకులును,
మైసూరు దొరతనమువారియొక్కయు,
పంజాబు డి. ఏ. వి. కాలేజివారియొక్కయు, అల్లహాబాదు
ఆయుర్వేద మహామండలివారియొక్కయు ఆయుర్వేద విద్వత్పరీక్షకులును,
ఢిల్లి ఆయుర్వేద యూనాని తిబికాలేజియొక్క పఠనగ్రంథ నియామక
సభాసభ్యులును, ఆయుర్వేద విద్వత్పరీక్షకులును,
శ్రీసయాజీ ఆయుర్వేద విద్యాపీఠ సభ్యులును,
సుశ్రుత-మాధవనిదానాది గ్రంథములకు వ్యాఖ్యానకర్తలును,
కేరళ ఆయుర్వేదసమాజ సప్తమ సమ్మేళనాధ్యక్షులుగను,
బొంబాయి అఖిల భారతవర్షీయ ద్వితీయాయుర్వేద సమ్మేళనాధ్యక్షులుగను
నుండినట్టియు,
భరతఖండమునందలి దేశీయమహాసభానుబంధముగ జరిగిన
మహాచిత్రవస్తు ప్రదర్శనములలో ననేక స్వర్ణపదకములను బొందినట్టియు,
శ్రీమత్పంచమజార్జి సార్వభౌమునిచే ప్రదత్తమగు
"వైద్యరత్న" బిరుదాంచితవిరాజమానులునగు
ఆయుర్వేదమార్తాండ, భిషఙ్మణి

పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. ఎస్., గారిచే

విపులముగ విశేషార్థములతో వ్రాయబడిన
"ప్రకాశిక" యను నాంధ్రటీకతోఁ గూడినది.

రిజిష్టర్డు-కాపిరైటు.] ౧౯౧౮. [వెల రూ. ౧-౦-౦.

వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్యులవారియొక్క

చెన్నపురి :

12 తంబుశెట్టివీథియందు గల

స్వకీయాయుర్వేద ముద్రాయంత్రమున ముద్రింపంబడి

ఆయుర్వేదాశ్రమమున ప్రకటింపంబడియె.



వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లు,

ఎ. వి. ఎస్. అండ్ ఎ. ఎమ్. బి.

# పీఠిక.

శ్రీమదనంతకల్యాణగుణవిభూషితుండగు శ్రీ శ్రీనివాసుని యనుగ్రహ విశేషంబునను దేశబాంధవులును ఆయుర్వేదవైద్యాభిమానులునగు నాంధ్ర సోదరుల యభిమానప్రోత్సాహములవలనను ఇప్పుడీ యేనిమిదవగుచ్ఛమును ప్రకటించుచున్నాడను. ఇంతవరకు నీ గ్రంథమాలయందు ప్రచురింపబడియుండు గ్రంథరత్నములలో కొన్ని సంస్కృతమూలములకు వ్యాఖ్యానరూపములుగను కొన్ని కేవలగద్యరూపములుగను వ్రాయబడినవై యున్నవి. నాచే నింతవఱకును సంపాదింపబడియుండు వైద్యగ్రంథములలో మరియొకవిధమగునవి కొన్నిగలవు. అవి యాంధ్రభాషయందు పద్యరూపమున వ్రాయబడినవై యున్నవి. ఆంధ్రవైద్యుల యుపయోగమునకై యింతకుపూర్వము చిరకాలముక్రిందటనే ఆంధ్రజననీప్రియపుత్రులగు కవివైద్యశిఖామణులు ఆంధ్రభాషాగౌరవమున కలంకారములుగ రచియించియుంచిన యావిధములగు గ్రంథంబులనుగూడ ప్రచురించుట నాకర్తవ్యంబులలో ముఖ్యమగుటచే నట్టి గ్రంథ మొకటి యిప్పుడు ప్రచురింపందలంచి అందు చూర్ణవటిక కషాయ స్నేహ ఘృత అరిష్ట ఆసవాదిరూపంబులగు భేషజంబుల విధానంబును తదుపయుక్తంబులగు నోషధిమానాది వివరణంబును ననునీమొదలగు కల్పనములను దెలుపు "భేషజకల్పము" నను గ్రంథరత్నంబును మున్ముందు వెలువరింప దొరకొంటిని. ఈగ్రంథము సంస్కృతమునందుండు భేషజకల్పమునకు పద్యరూపమగు నాంధ్రీకరణము.

## సంస్కృతభేషజకల్పము.

ఈగ్రంథము ప్రచురించునప్పటికి దానిని సరిచూచుకొనుటకు పీఠిక యొక్క పదియవపేజీయందు గనబరచినప్రకారము నాచే పది భేషజకల్పప్రతులు సంపాదింపబడినవి. వానినిబట్టి చూచినచో నాగ్రంథము భరద్వాజమతానుసారంబుగ చందనాచార్యాత్మజుండగు గంగాధరాచార్యునిచే కూర్చబడిన యొక యాయుర్వేదసంహితాగ్రంథమునందలి కల్పస్థానములోని కొన్ని భాగములని తెలియదగియున్నది. ఈగంగాధరుని పుత్రుడగు మాధవాచార్యుడు

అష్టాంగహృదయమునకు దీపిక యను నొక వ్యాఖ్య వ్రాసినట్లగుపడుచున్నది. మరియు నీయన తండ్రియగు చంద్రనాచార్యుడును వైద్యశాస్త్రమున ప్రసిద్ధ సిద్ధాంతప్రవర్తకుడుగ తెలియుచున్నది. దీపికాకర్తయగు మాధవాచార్యుడు తన గ్రంథమునకు మొదట ననంతుడు రంగనాథుడు మొదలగు తనవంశస్థులు విఖ్యాత వైద్యశాస్త్రప్రవర్తకులని తెలిపియున్నాడు. కావున ప్రస్తుత భరద్వాజమత వైద్యగ్రంథమునకు కర్తయగు గంగాధరాచార్యుడు విఖ్యాతవైద్యుల వంశస్థుడే నియు వైద్యక సంప్రదాయముల నెరింగినవాడనియు నిశ్చయింపదగియున్నది. ఇట్టి యీగంగాధరకృతికి ఆత్రేయగోత్రజుడును అవధానసరస్వతియను మహాభాగుని తనయుండునగు వేంకటేశపండితుండను వైద్యవిద్యావతంసుండు వ్యాఖ్యానమును రచించియున్నాడు. దీని ననుసరించి యాంధ్రమున భేషజకల్పము పద్యరూపమున శ్రీవేంకటాచార్యులవారిచే రచియింపబడినది.

## ఆంధ్రభేషజకల్పము.

ఇట్లు రచింపబడిన యీగ్రంథముయొక్క ఆదియందును ఆశ్వాసాంత గద్యములయందును నగుపడు నాధారములనుబట్టి విచారించిన నీయన బహుపాదకులజాతుడనియు ప్రియజనకుడు శరణ్యాచార్యుండనియు గురువు కందాళ - రంగాచార్యులవారనియు తా నాంధ్రగీర్వాణభాషాకవితారసవిజ్ఞుండనియు తెలియవచ్చుచున్నది. వేంకటాచలాధీశ్వరుని తన యిష్టదైవముగ జెప్పకొనుటచే నీయన తిరుపతిప్రాంతవాస్తవ్యుడని యూహించదగియున్నది. సామాన్యముగ వైష్ణవులు "నైనార్" అనుదానికి "సుందరాచార్యః" అనియు "పోరేత్తనాయకనార్" అనుటకు "సమరపుంగవాచార్యః" అనియు నిట్లు అరవభాషయం దేర్పడియుండు తమ నామములను సంస్కృతమునకు మార్చి యుపయోగించుటకలదు. ఇట్లే ఈగ్రంథకర్తయు తనవంశనామమును "బహుపాదకుల" మనియు పితృనామమును "శరణ్యాపాద" యనియు మార్చి యుండవచ్చును. కాని వీనికి మూలములగు ద్రవిడనామములు తెలియరాలేదు. కొందరీయన ముడుంబి వేంకటాచార్యులవారని చెప్పెదరు. అది సరియని తోచదు. ఏలయన; ఆవేంకటాచార్యులవారు రసప్రదీపిక యనుగ్రంథమును నాంధ్రపద్యకావ్యముగ రచించియున్నారు; అందు తాను శ్రీవత్సగోత్రజుడ ననియు ముడుంబవంశజాతుడననియు వేదాద్రీశుడు తన యిష్టదైవమనియు

జూపియున్నారు. మరియు నాగ్రంథ మిచ్చటగాని యీగ్రంథ మచ్చటగాని యుద్ఘాటనము చేయబడియుండలేదు. కావున వీరిద్దరును భిన్నులని జెప్పవలసి యున్నది ఇంతకంటె నీకవివైద్యుని కాలాదుల నిర్ణయించుటకు తగు తృప్తికరములగు నాధారములు కానరావు.

## గ్రంథము.

వీరిచే నాంధ్రీకరింపబడిన యీగ్రంథము నాలుగాశ్వాసములుగ విభజింపబడి యందు క్రమముగ వేషములు దేశములు కాలములు ఔషధశాలలు మానములు వాని పరిమాణములు స్నేహపాకములు మొదలగునవి వివరింపబడినవి. అట్టి వివరణము ప్రాచీనగ్రంథములయందలి భేదములవలననో మరియే కారణముననో గాని కొన్నిభాగములు విడువబడుటయు పూర్వోత్తర సందర్భములు మారియుండుటయు సంభవించుచు వచ్చినవి. అదిగాక మూలమున చెప్పబడని నల్లమందు మొదలగువానిని నిర్యాసపాకములయందు చెప్పియున్నాడు. మూలమునగల గుగ్గులుశుద్ధి విడువబడినది. ఇట్టి విషయములను పరిశీలించినచో నీయన కాలానుసారముగ గ్రంథవిషయములను కొంత మార్చినట్లు గూడ నగుపడును.

ద్వితీయాశ్వాసమున చేయబడిన మానముల చర్చనుబట్టిచూడ వీరి కాలమునకే మానములను గురించి అనేకవిధములగు పద్ధతులు యేర్పడెననియు అందు నిశ్చితరూప మేర్పడలేదనియు తెలియవచ్చును. కాని గ్రంథకర్త మాత్రము పరిశ్రమచేసి కొన్నివిషయములను తేల్చియున్నాడని యొప్పుకొనక తప్పదు. ఇట్లే మానవినియోగాదులయందును సందిగ్ధవిషయములను చర్చించియున్నాడు. ఇట్లు గ్రంథసారమంతయు చూచినచో నీగ్రంథకర్త యిప్పటి కొందరు సామాన్యవైద్యులవలె అనుభవమాత్రముచే వైద్యము చేయనేర్చినవాడు గాక ఆయుర్వేదగ్రంథముల ననేకముల విమర్శనాపూర్వకముగ నవలోకించి విషయముల బాగుగ నెరింగి యనుభవమునకు దెచ్చుకొనిన మహానుభావుడని తెలియవచ్చును. ఇట్లు రచియింపబడిన యీగ్రంథము విషయమునందే గాక శైలియందును మృదుమధురముగ నున్నయది. కాని యతులయందును ప్రాసములయందును ఛందస్సునను భాషయందునుగూడ నచ్చటచ్చట కొన్ని చ్యుతు లగుపడుచున్నవి

## వ్యాఖ్యానము.

గ్రంథమును మొదట మూలమాత్రము ముద్రింపవలయునని తలచితిని. కాని వైద్యపరిభాషకు సంబంధించిన పదములు వివరించవలసి యుండుటచే చిన్నటీక యవసరమని తోచెను. తరువాత నాప్రకారము చేయుటకు గడంగ విషయ మంతకంతకు పెరిగి చర్చనీయాంశము లధికమై విషయ మధికముగ చేర్చవలసివచ్చినది. కావున సంస్కృత భేషజకల్పపు ప్రతులనేకములు చేర్చి తదనుసారముగను అష్టాంగహృదయాది గ్రంథాంతరముల సహాయమునను అన్యూనాధికముగ విషయములను జేర్చి "ప్రకాశిక" యను వ్యాఖ్యానను యథామతిని వ్రాసితిని.

## కృతజ్ఞత.

ఈ వ్యాఖ్యను వ్రాయుట కుపయోగించునటుల తమవద్దనుండు తాళపత్రలిఖిత గ్రంథములనొసంగి నాకత్యంతసహాయము నాచరించిన మహీసూరు మహారాజులవారి ఆస్థాన వైద్యవిద్వాంసులగు మ॥ అ స్లో. అన్నయ్యాపండితుల వారికిని, మచిలీబందర్ వాస్తవ్యులగు శ్రీమాన్. అగ్నిహోత్రం. అప్పలాచార్యులవారికిని, చెన్నపురమందలి ఆంధ్రసాహిత్య పరిషత్తువారికిని అనేక కృతజ్ఞతా పూర్వక వందనము లర్పించుచున్నాడను.

మరియు నీ వ్యాఖ్యానరచనయందు నాకు దోడ్పడిన ఆయుర్వేదాశ్రమాస్థాన విద్వాంసులగు బ్రహ్మశ్రీ. విద్వాన్, వైయాకరణ. నదురుపాటి. విశ్వనాథశాస్త్రిలవారికిని, వైయాకరణ, శ్రీమాన్. ప్రతివాదిభయంకర. కృష్ణమాచార్యులవారికిని వందనశతంబు లర్పించుచున్నవాడ.

## సమాప్తి.

ఇట్లు చాలశ్రమకోర్చి వ్రాయబడిన యీగ్రంథము నాంధ్రులు చూచి యిందలి విషయముల గ్రహించి నాకుత్సాహమును గలిగింప కోరుచున్నాను. మరియు భ్రమ ప్రమాదాదులచే కలిగిన లోపములున్న తెలిపినచో రెండవ కూర్పున సవరించుకొనుచున్నాను.

ఆయుర్వేదకలాశాల,
12, తంబుశెట్టివీధి.
18–12–14.

వైద్యరత్న,
పండిత డి. గోపాలాచార్యులు,
ఎ. వి. ఎస్., ఎ. ఎమ్. బి.

శ్రీ

# విషయానుక్రమణిక.


| విషయము. | పుట. |
|---|---|
| **ప్రథమపూర్వాశ్వాసము.** | |
| ఇష్టదేవతాప్రార్థనాదికము | ౧ |
| తాత్పర్యప్రారంభము | ౨ |
| గ్రంథావతరణము | ౩ |
| షష్ఠ్యంతములు | ౪ |
| గ్రంథప్రారంభము | ౫ |
| ఆరుకాలంబులు | ౬ |
| మూడుదేశములు | ,, |
| జాంగలదేశము | ౭ |
| అనూపదేశము | ,, |
| సాధారణదేశము | ౮ |
| సౌమ్యాగ్నేయములను ద్వివిధౌషధులు | ,, |
| ఓషధిగ్రహణార్హభూమి | ,, |
| ఐదువిధములగు భూములు | ౧౦ |
| పృథ్వీగుణాధికభూమి | ౧౧ |
| ఉదకగుణాధికభూమి | ,, |
| వహ్నిగుణాధికభూమి | ౧౨ |
| వాయుగుణాధికభూమి | ,, |
| ఆకాశగుణాధికభూమి | ,, |
| భూమిభేదమున నోషధిగుణముల భేదము | ౧౩ |
| ఓషధగ్రహణము, పూర్వోక్తకృత్యము | ౧౪ |
| యోగ్యములగు మూలికలు | ౧౫ |
| ఆయాఋతువులయందు గ్రహింపదగు నోషధులయంగములు | ,, |
| అన్ని ఋతువులయందును గ్రహింపదగిన ఓషధ్యవయవములు | ౧౬ |
| వసంతాదిఋతువులయందు క్షీరాదిగ్రహణము | ౧౭ |
| సౌమ్యాగ్నేయౌషధుల యుత్పత్తిస్థానము | ౧౮ |
| ఓషధులసారభాగములు | ,, |
| కందసారములు | ,, |
| త్వక్సారములు | ౨౦ |
| మూలసారములు, మూలత్వక్సారములు | ,, |
| సారసారములు | ౨౧ |
| పత్రసారములు | ౨౨ |
| పుష్పసారములు | ౨౩ |
| ఫలసారములు | ,, |
| బీజసారములు | ,, |
| క్షారసారములు | ౨౪ |
| క్షీరసారములు | ౨౫ |
| నిర్యాససారములు, సర్వసారములు | ౨౫ |
| మూలికలను భద్రపరచుట కుపాయము | ౨౬ |

| విషయము. | పుట. |
|---|---|
| ఆరోగ్యశాలానిర్మాణము | ౨౮ |
| ఓషధుల వీర్యకాలము | ౩౦ |
| పొట్టుదీసి యుపయోగించు వస్తువులు | ,, |
| పచ్చిగనే గ్రహించు వస్తువులు | ౩౧ |
| పెసలు మొదలగువాని నుపయోగించువిధము | ౩౨ |
| అలాభప్రతినిధిద్రవ్యములు | ,, |
| అనిర్దిష్టయోగ్యప్రయోగము | ౩౬ |
| ఆశ్వాసాంతము | ,, |
| **ద్వితీయాశ్వాసము.** | |
| మానప్రశంస | ౩౯ |
| పలప్రశంస | ౪౦ |
| ద్రవ్యమానము | ,, |
| పలమానవివరణము | ౪౧ |
| నిష్కమానవిభాగము | ౪౩ |
| ధాన్యమానము | ,, |
| తులామానము | ౪౪ |
| మతాంతరము | ౪౭ |
| మఱియొకమతము | ౪౯ |
| ఇంకనొకమతము | ౫౦ |
| జారభ్రిమతము | ౫౧ |
| దైర్ఘ్యమానము | ,, |
| ఆశ్వాసాంతము | ౫౫ |
| **తృతీయాశ్వాసము.** | |
| పూర్వోక్తమానవినియోగము | ౫౭ |
| ఆర్ద్రద్రవంబులకు పరిమాణద్వైగుణ్యము | ౫౮ |
| కుడబాదిమానంబులకు ద్వైగుణ్యసామ్యవచనంబులు | ,, |
| పలమునకు ద్వైగుణ్యనిషేధము | ౬౦ |
| పలమునకు చతుస్సువర్ణనిర్ణయము | ౬౧ |
| ప్రసృతమునకు ద్వైగుణ్యనిషేధము | ,, |
| అంజలికి ద్వైగుణ్యములేదు | ౬౨ |
| ఖరనాదమతము | ,, |
| పైవిషయముల కుదాహరణములు | ౬౩ |
| శుష్కార్ద్రౌషధప్రయోగము | ౬౪ |
| సామనిరామద్రవములు | ౭౧ |
| సామనిరామద్రవములపరిమాణము | ౭౨ |
| మతాంతరమున పరిమాణము | ,, |
| ప్రస్థమానభేదము | ,, |
| మాగధప్రస్థప్రమాణము | ౭౩ |
| దాక్షిణాత్యమతము ననుసరించిన లౌకికప్రస్థప్రమాణము | ,, |
| గజతురగాదిచికిత్సకమానము, తన్నిషేధము | ౭౫ |
| ద్రవ్యభేదమును బట్టి భోజమతమున ప్రస్థమానములు | ,, |
| కషాయపంచకము | ౭౬ |
| పంచవిధకషాయంబుల గుణతారతమ్యము | ౭౭ |
| కషాయంబుల పరస్పర గుణభేదవివరణము | ,, |
| స్వరసకషాయగుణములు | ,, |
| కల్కకషాయగుణము | ౭౮ |

| విషయము | పుట |
|---|---|
| శృతకషాయగుణము | ,, |
| శీతకషాయగుణము | ,, |
| ఫాంటకషాయగుణము | ౭౯ |
| స్వరసకల్కపరికల్పనములు | ,, |
| చూర్ణపరికల్పనము | ౮౦ |
| త్రిఫలానిర్ణయము | ,, |
| చూర్ణకల్కములకు గుణభేదము కలుగమి | ౮౧ |
| శృతశీత ఫాంటకషాయ పరికల్పనము | ,, |
| పానకషాయము | ౮౨ |
| కషాయము చేయుపద్ధతి | ,, |
| మతాంతరము | ౮౩ |
| కషాయపానవిధి | ౮౪ |
| వాతాదిగతులయం దుపయోగింపఁబడు కషాయపుస్థితి | ౮౬ |
| ప్రాతస్సంధ్యల బుచ్చుకొనదగు కషాయపరిమితి | ౮౭ |
| శమనశోధ నౌషధముల సేవించుటకు కాలము | ,, |
| రాత్రుల కషాయముల బుచ్చుకొనుటకు తగుసమయము | ,, |
| దోషభేదమున ప్రతివాపపరిమాణభేదము | ౮౮ |
| శాకాదులపాకము | ౮౯ |
| కషాయముత్రాగుటకు పాత్రములు | ,, |
| పానక్వాథాదులయందు ప్రతివాపచూర్ణాదులకుప్రమాణభేదము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| కషాయమున గలుపదగు తేనె పరిమితి | ౯౦ |
| శర్కరాపరిమితి | ౯౧ |
| కషాయపానమునకు కాల నియమము | ,, |
| భోజమతమున కషాయభేదములు | ,, |
| పానకషాయవిధి | ౯౨ |
| గండూషకషాయవిధి | ,, |
| పానీయకషాయవిధి | ౯౩ |
| సేకకషాయవిధి | ,, |
| ఆశ్చ్యోతనకషాయవిధి | ౯౪ |
| వ్రణప్రక్షాళనకషాయము | ,, |
| ఆననప్రక్షాళనకషాయము | ,, |
| అభ్యంగజలకషాయము | ౯౫ |
| వస్తికషాయవిధి | ,, |
| వమనకషాయవిధి | ,, |
| విరేకకషాయవిధి | ౯౬ |
| స్నానకషాయవిధి | ,, |
| పేయకషాయవిధి | ,, |
| స్నేహకషాయవిధి | ౯౭ |
| చరకమతమున కషాయభేదములు తద్విధానములు | ,, |
| కషాయపాకము | ౯౮ |
| కషాయపరిమితి జెప్పనప్పటి పద్ధతి | ౯౯ |
| కృష్ణాత్రేయమతము | ,, |
| జలభిన్నములగు కషాయద్రవముల యుపయోగము | ,, |
| తైలాదుల కుపయోగింపఁబడు కషాయము | ౧౦౦ |

| విషయము. | పుట |
|---|---|
| సుశ్రుతాచార్యమతమున స్నేహక్వాథము | ౧౦౧ |
| రవిగుప్తమతమున స్నేహక్వాథకల్పనము | ,, |
| ఆర్ద్రప్రయోగము | ౧౦౨ |
| త్రివిధతైలములు | ,, |
| మతభేదమున నుపయోగింపబడు ద్రవ్యముల పరిమాణము | ,, |
| ఔషధభేదముచే పాకకాలభేదము | ౧౦౩ |
| అనుక్తమాంసపరిమితి | ౧౦౪ |
| మతాంతరమున ఔషధిపాకప్రకారము | ౧౦౫ |
| కషాయ మింకిపోయినప్పటి కృత్యము | ,, |
| పరిమాణములు చెప్పబడనపుడు చేయవలసిన రీతులు | ౧౦౬ |
| అనుక్తకల్కకల్పనము | ౧౦౭ |
| మతాంతరము | ౧౦౮ |
| మరియొకమతము | ,, |
| తైలంబులజేర్చు పాలప్రమాణము | ౧౧౦ |
| స్నేహరోపణక్రమము | ,, |
| కట్టెల గుణదోషములు | ౧౧౧ |
| ఆశ్వాసాంతము | ౧౧౨ |
| **చతుర్థాశ్వాసము.** | |
| తైలద్రవ్యముల పరిమితి చెప్పనితరి చేయవలయు విధులు | ౧౧౫ |
| మతాంతరములు | ౧౧౬ |

| విషయము. | పుట. |
|---|---|
| సామాన్యముగ స్నేహపాకకాలపరిమితి | ౧౨౨ |
| ద్రవభేదమునుబట్టి స్నేహపాకకాలభేదము | ,, |
| మతాంతరము | ౧౨౩ |
| స్నేహావరోపణము | ౧౨౪ |
| స్నేహపాకలక్షణము | ,, |
| పాకభేదంబులును వాని లక్షణంబులును | ౧౨౫ |
| స్నేహపీడనక్రమము | ౧౨౬ |
| తైలపాకదోషములు | ౧౨౭ |
| వడపోయదగని ఘృతములు | ౧౨౮ |
| తైలరక్షణము | ,, |
| ధన్వంతరిపూజ | ౧౩౧ |
| లేహ్యములు | ,, |
| లేహ్యావివరణము | ,, |
| మృద్భాండదృఢీకరణము | ౧౩౨ |
| జలమానములు వాని యుపయోగము | ౧౩౩ |
| అరిష్టకషాయపాకక్రమము | ౧౩౪ |
| మతాంతరము | ,, |
| ఆత్రేయమతము | ,, |
| అరిష్టకషాయావతరణము | ౧౩౫ |
| బెల్లమునకు శుద్ధి | ,, |
| క్రొత్తబెల్లమును శుద్ధిజేయుక్రమము | ౧౩౬ |
| తేనెకు శుద్ధి | ,, |
| లేహ్యోపయోగిక గుడపాకలక్షణము | ౧౩౮ |

| విషయము. | పుట | విషయము. | పుట |
|---|---|---|---|
| ప్రతివాపదార్థపరిమాణము | ౧౪౦ | జలాదుల న్యూనాధిక్యమున గల్గు దోషము | ౧౪౫ |
| ప్రతివాపదార్థమును కలుపురీతి | ,, | అభయాలక్షణము | ౧౪౬ |
| శేషాద్యుల శ్రేణిని జేర్చుక్రమము | ౧౪౧ | అభయాపరిమాణము | ౧౪౭ |
| అరిష్టాదుల నుంచదగిన పాత్ర నియమము | ,, | అభయాసంస్కారము | ౧౪౮ |
| అరిష్టకల్పనమున గుడాది ప్రమాణము | ౧౪౩ | అభయాపాకము | ౧౫౦ |
| మతాంతరము | ౧౪౪ | శ్రేణిగలుపుట | ౧౫౧ |
| అరిష్టపాకానంతరకృత్యము | ,, | గుడరహితాభయాపాకము | ,, |
| | | ఆశ్వాసాంతము | ౧౫౫ |

ఈ గ్రంథవ్యాఖ్యారచనమునకు మాకీక్రిందిప్రతులు సహాయములైనవి.

1. క. — మైసూరు మహారాజాస్థాన విద్వద్వైద్యులగు అశ్లో. అన్నయ్య పండితులవారిచే పంపబడిన తాటాకులప్రతి.

2. ఖ.
3. గ.
4. ఘ. — చెన్నపురియందలి ఆంధ్రసాహిత్య పరిషత్పుస్తక భాండాగారమువారొసగిన తాటాకులప్రతులు.

5. ఙ. — మచిలీబందరు వాస్తవ్యులగు శ్రీమాన్, అగ్నిహోత్రం-అప్పలాచార్యులవారు పంపిన తాటాకులప్రతి.

ఆయుర్వేదకలాశాలా పుస్తక భాండాగారములోని.

| | | | |
|---|---|---|---|
| 6. చ. | ఆంధ్రలిపి | కాగితపుప్రతి | వ్యాఖ్యానముతో |
| 7. ఛ. | ,, | ,, | మూలముమాత్రము |
| 8. జ. | ,, | ,, | ,, |
| 9. ఝ. | కన్నడపులిపి | ,, | ,, |
| 10. ఞ. | ,, | ,, | ,, |

---

## వి జ్ఞా ప న ము.

ఆయుర్వేద వైద్యగ్రంథములు సంస్కృతము లేక తెనుగు భాషల యందు వ్రాయబడియుండునవి అచ్చటచ్చట పిరివిగనుండవచ్చును. ఆయుర్వేదాభిమానులగువారు మా ఆయుర్వేదాశ్రమ కార్యాలయమునకు ఆ గ్రంథముల వివరమును నాకు దెల్పిన వానిని వ్రాయించి ముద్రించుటకు తగుప్రయత్నము జేసెదను.

ఆయుర్వేదకలాశాల,
చెన్నపురి.

ఇట్లు విన్నవించు,
వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్లు,
ఎ. వి. ఎస్.; ఎ. ఎమ్. బి.

శ్రీరస్తు.

శ్రీమతే శ్రీనివాసాయనమః.

శ్రీధన్వన్తరయేనమః.

# భేషజకల్పము.

ఆన్ధ్రతాత్పర్యసహితము.

## ప్రథమాశ్వాసము.

—॥ ఇష్టదేవతా ప్రార్థనాదికము. ॥—

సీ॥ శ్రీవేంకటేశుని చిత్తమందున జేర్చి
కందాళ వంశరంగ గురుదలచి।
శ్రీభాగవతులకు శేషత్వ మొనరించి
విబుధ వర్గంబుల వినుతిజేసి।
సోమభీమాదుల క్షేమంబు దలపోసి
యాత్రేయ ముఖ్యుల నభినుతించి।
బాహటమాధవ ప్రముఖుల జింతించి
ధన్వంతరి ప్రవర్ధనము బొగడి।
అశ్వినీ దేవతా ప్రజ్ఞ నాత్మనుంచి
ఆధునిక వైద్యమాహాత్మ్య మనుమతించి।
బాలురకు లీలబోధ సంపద ఘటింప
గ్రంథ మొనరింప బూనిన కాలముననుః॥ ౧॥

## —। తాత్పర్య ప్రారంభము. ।—

ఉ॥ శ్రీలసదక్షియుగ్మమున జంతులువారు సుధార్ద్రదృష్టులన్ ।
చాలఁగఁజిమ్మిలోకతత సంసృతిరోగ భయంబుఁబాపఁగా ।
మేలగుఁగృత్యముల్ నెరపి మించి చరించుచు సర్వలోకజా ।
లాలయుఁడైనయావిభు శ్రియఃపతినెంచెద నిష్టసిద్ధికై॥

గీ॥ రోగజాలమెల్ల లోకంబులం జేరి । మనుజకోటినార్చి మసఁగుచుండ ।
దానినుత్తరింప ధన్వంతరీరూపు । డైయొసంగెనెవ్వఁడతనిఁదలఁతు॥

క॥ చరకునిసుశ్రుతునత్రిజు । వరగుణులాయాశ్వినేయ వైద్యోత్తములన్ ।
వరుసన్ వాగ్భటునన్యుల । సురుచిరవైద్యాబ్ధిమథన సూరులఁదలఁతున్॥

ఉ-మా॥ ఖ్యాతినిమించుదీవియను నన్వయమందున పూతతాలసత్ ।
గౌతమగోత్రయుక్తమున గౌరవమందిన కృష్ణమార్యుడన్ ।
భూతలదేవుపౌత్రకుఁడ పుణ్యచరిత్రకు రాజ్యలక్ష్మికిన్ ।
పూతుఁడు రామకృష్ణునకుఁ బుత్రుఁడ వైఖనసూత్రనిష్ఠుడన్ ।
ఆతతకీర్తియౌ మహీశురాధిపకృష్ణనరేంద్రునాస్థితిన్ ।
నేతయటంచుఁబొండితిని నిస్తులకీర్తిగడించి సంస్కృతా ।
ద్యైత్రుకలాలయాంగ భిషగీయవిభాగపు దేశికుండనై ।
వీతమలాంబురాంబునిధి జాతుఁడనై యల పుట్టసామిసం ।
ప్రీతికిఁబాత్రుఁడై వివిధ రీతులనొప్పెడు వైద్యవార్ధిలో ।
లోతు నెరింగితిన్ సుజన లోలుపుడై మన జాడ్యఖండితా ।
రాతిముదంబుతో నొసగ రక్తిఁజెలంగితి "వైద్యరత్న" నా ।
నూతనమౌ బిరుందమతి మోదమునందగ గంటినిద్ధరన్॥

క॥ సంగంబుల గవిరాజులు । భంగంబింతయును లేని పరమప్రీతిన్ ।
సంగతిఁజేసి "భిషఙ్మణి" । వింగమ్మని చెప్పిరెంతొ వేడ్కఁదలిర్పన్॥

మ॥ అటఁబొంబాయి సమీపదేశ బునులత్యంతోత్థ మోదంబునన్ ।
"దిటవార ర్త్రికి వైద్యవిద్యజగతిన్ దీప్తిన్ జెలంగంగ జే।

యుటచేనిన్ను దలంతు మెప్పుడును "నాయుర్వేదమార్తండ" యనఁ ।
పటువౌ బేరున" నంచుననుగుతుక సంపన్ముగ్ధుగా జేసిరా॥

క॥ గోపాలాచార్యుండని । సూపాన్వితకీర్తులందు సొంపొందెను నే ।
నోపినకొలదిని బుద్ధిఁ । రూపించియెరింగినట్లు రూఢిపలిర్పఁ॥

చ॥ వరమతి వేంకటార్య కవివర్యుఁడు దాను తెలుంగు బాసకుఁ ।
సరసగతిఁ వివర్తనము సంస్కృతమందున నుండిజేయగా ।
బెరసిన పద్దెముల్ గలిసి భేషజకల్పమనం బ్రసిద్ధమై ।
వరలెడు గావ్యముఁ సులభ వాక్యములఁ వివరింతు నేర్పుతో॥

తా॥ ఇష్టదైవముగు వేంకటేశ్వరులను గురువర్యులగు కందాళ. రంగా
చార్యుల అయ్యవార్ల వారిని మనంబున దలంచి భగవద్ భక్తులకు నమస్కార
ములం జేసి దేవతలబొగడి సోముడు భీముడు మొదలగు నాంధ్రకవులదలచి
వైద్యసంప్రదాయ ప్రవర్తకులగు ఆత్రేయ బాహట మాధవకర ధన్వంతరి
ప్రముఖుల నుతించి ఆధునిక వైద్యుల మాహాత్మ్యము నంగీకరించి బాలురకు సులభ
ముగ దెలియు వైద్యవిషయక గ్రంథ మొకటి రచింప దలంపుబూని యుండు
సమయమున,

## —॥ గ్రంథావతరణము. ॥—

గీ॥ స్వప్నమందున వేంకటశైలభర్త
యెదుటబొడకట్టి బల్కెసమ్మోద మొనర్ప ।
దెలిసి భేషజకల్పంబు దెనుగుజేయు
మతులితంబుగ నినుజెందు సమలకీర్తి॥     ౧॥

తా॥ కలియుగ మహాదైవంబగు శ్రీ వేంకటేశ్వరుండు స్వప్నంబున
నగుపడి భేషజకల్పంబును దెనిగింపుమనియు దానివలన నధికముగా కీర్తిగలుగు
ననియు జెప్పెను.

క॥ ఇటులానతిచ్చి శ్రీవెం
కటభర్త తిరోహితుండు గామేలొ్కని యం।
తటనద్భుత ముదములగని
యటుజేయుటకుఁ సునిశ్చయంబు దలిర్పఁ॥ 3॥

తా॥ ఇట్లాజ్ఞనిచ్చి వేంకటాచలాధీశ్వరుండగు నద్దేవు డంతర్ధానంబు నందుటయు నేమేలొ్కని యద్భుతమును సంతసమును బొంది వారియాజ్ఞ నెఱవేర్ప నిశ్చయించుకొనినవాఁడనై,

క॥ భారద్వాజుల గ్రంథ
ప్రారంభుల సంస్మరింతు భక్తిదలిర్పఁ।
గోరిక భేషజకల్పం
బారూఢిగ దెనుగు జేతు నవగతరీతిఁ॥ ౪॥

తా॥ భేషజకల్ప గ్రంథకర్తయగు భారద్వాజమునితిలకుల సంస్మరించి యీగ్రంథంబును నాదెలిసిన తెలుంగున దెలుగుజేతును.

క॥ సిద్ధప్రక్రియ మునిసం
బద్ధముగావించె గూఢ పద్ధతిగ్రంథం।
బిద్ధర దానిఁ వెల్వడ
సిద్ధాంతము జేతుగొనుడు శ్రీమతులారా॥ ౫॥

తా॥ సిద్ధులపద్ధతి ననుసరించి గూఢమార్గమున బద్ధముగావించబడి యుండు నాగ్రంథమును సిద్ధాంతముజేసి వెడల్చుచున్నాను. గాన నో బుద్ధిమంతులారా? స్వీకరింపుడు.

—॥ షష్ఠ్యంతములు. ॥—

క॥ స్మరణీయ యోగిగతికిఁ
కరిదంతత్రాణరతికి కరుణాకృతికిఁ।

మరుదవన కర్మభృతికిఁ
హరముఖకృత నుతికి వెంకటాచలపతికిఁ॥ ౬॥

తా॥ స్మరింపదగిన యోగులకు గతియైనవానికిని, గజభర్తను రక్షించుటయందు దాసక్తిగలవానికిని, కరుణాస్వరూపుడైనవానికిని, దేవతారక్షణ వ్యాపారమును భరించినవానికిని, హరుడు మొదలగువారిచే నుతులనందు వానికిని, వేంకటేశ్వరునకు,

వ॥ సమర్పణంబుగా నా రచియింప సంకల్పించు భేషజకల్పంబను వైద్యశాస్త్రంబునకు ప్రారంభంబెట్టిదనిన॥ ౭॥

తా॥ స్పష్టము.

—॥ గ్రంథప్రారంభము. ॥—

శా॥ కైలాసాద్రిని పార్వతీపశుపతుల్ కాంక్షావినోదంబుచే।
లీలాకౌతుక మావహిల్ల మరుకేళిందేలి వర్తింపుచుఁ।
ఆలోలాక్షి శివుంగనుగొనుచు నిత్యానందయై బల్కెనీ।
లీలన్ సంస్తుతిజేసి కొంతవడి హాళిన్ లోకరక్షార్థమై॥ ౮॥

తా॥ కైలాసపర్వతంబున పార్వతీ పరమేశ్వరులు విలాసోత్సాహములతో మన్మథక్రీడలందేలి విహరింపుచుండుతరి నొకసమయంబున పార్వతీదేవి ఈశ్వరు నవలోకించి లోకరక్షణము కొఱకీవిధమున స్తుతింపుచు బల్కెను.

సీ॥ నాథ త్రిలోకేశ నాగభూషణ కామ
దమన పరాజితశమన వామ।
దేవ గణాధిప దేవతావల్లభ
ధనదాప్త నీకు వందనమొనర్తు।

శివ మున్ను వింటి నశేషమోహఘరసేం
ద్రాదులు తత్ప్రకారములుతత్ప్ర ।
యోజనంబులు దేవరాజ నీవలననే
యికవినగోరుదు ప్రకటముగను ।
వానియునికి స్థలంబులు వానిఋతువు
వానిమానంబులును వానివరుస వాని ।
మహిమ వానికి ప్రతినిధుల్ మట్టి వాని
గుణగణం బానతీయుము గోతురంగ॥ ౯॥

తా॥ త్రిలోకములకు ప్రభువైనట్టియు సర్వభూషణుడ వైనట్టియు కాముని శిక్షించినట్టియు యముని గెలిచినట్టియు సోమామదేవా! గణాధిపా! దేవతల ప్రభువా! కుబేరసఖా! నాథా! నీకునమస్కారము చేసెదను. శివా! యింతకు పూర్వ మోహఘలును, రసశ్రేష్ఠములును, వానిప్రకారములును, వాని ప్రయోజనములును నీవలన వినియుంటిని. ఇకనవి యుండుచోట్లును, వాని ఋతువులును, వాని మానంబులు (కొలతలు), వాని వరుసలును, వాని మహిమయు, వానికి బదులువస్తువులును, మన్నును, వాని గుణసమూహములును వినగోరుచున్నాను. ఓ ఋషభవాహనా! ఆనతీయుము (అనియడిగెను.)

చ॥ వినిశివుడిట్లుబల్కె వినవే రమణీమణి దేవి నీలసద్।
ఘనసమవేణి సంస్ఫురితతామర సారుణపాణి నీవుబ ।
ల్కినయది లోకరక్షణము లీలదనర్చు నశేషరీతులొ ।
ప్పను వినుపింతు సావహితభావమునన్ విను శైలనందనా॥

తా॥ ఆమాటలు నాలకించి నల్లనిమేఘమువంటి వేణికలుగుదానా! ప్రకాశించెడి పద్మమువంటి హస్తములుకలదానా! దేవీ! పార్వతీ! నీవడిగిన

విషయము లోకములకు రక్షణజేయును. కావున సమస్తరీతులు నొప్పునట్లు వినుపింతు. సావధానమతివై వినుమని ఈశ్వరు డిటుల జెప్పెను.

క॥ కాలమునకు దేశమునకు
నోలిగ శాస్త్రోక్తమునకు నుచితక్రమముల్ ।
దేలగసమకూర్చౌషధ
జాలంబమృతస్వరూప సరణింజెందున్ ॥ ౧౧॥

తా॥ దేశకాలములకును శాస్త్రమునకును తగియుండు క్రమమున నౌషధముల సేకరించిన నవి అమృతస్వరూపములైయుండును.

—{ ఆరుకాలంబులు }—

క॥ ఆరగుకాలంబులు కును
మారంభము గ్రీష్మముఙ్ ఘనాగమమున్ స ।
చ్ఛారదముఙ్ హేమంతము
నారయశిశిరంబులనెడు నాఖ్యలుమెరయన్ ॥ ౧౨॥

తా॥ వసంతము, గ్రీష్మము, వర్షకాలము, శరత్కాలము, హేమంతము, శిశిరము, అని కాలము లారువిధముల నుండును.

—{ మూడు దేశములు. }—

గీ॥ సరసగతినిమూడు జాంగలానూపసా
ధారణంబులనగ దగుచుదేశ ।
ములుతదీయరూపములు వివరింతుత
ద్రూఢవస్తుజాల రూఢిదెలియ॥ ౧౩॥

తా॥ దేశములు జాంగములు అనూపములు సాధారణములని మూడు విధములనుండును. అందు మొలచు వస్తువుల రూఢిదెలియునట్లు వానిరూపము తెలింగింతు,

## జాంగలదేశము.

చ॥ పులినములున్ గిరుల్ ఝరులు భూరుహముల్ మృదుకంట
కంబులున్ । జలకము లుప్పనై దనరు చాలగ ద్రవ్యగ
నాకసంబు మి । క్కిలిగనిపించు మానవులు క్లేశముచే
గృశియింత్రు వాతరో । గులుకటువౌరసంబు సమకూ
డును జాంగలలక్షణంబులై॥ ౧౪॥

తా॥ ఇసుకతిన్నెలు, పర్వతములు, ప్రవాహములు, మృదువగుముండ్లు గలచెట్లు, చాలలోతున నుప్పనగు జలములగాపడుట, ఆకాశము విస్తారమగు పడుట, మనుజులు వాతరోగముగలిగి క్లేశయుక్తులై కృశించియుండుట, కటువగు రుచిగలుగు ద్రవ్యంబులగలిగించు భూములు నివి జాంగలప్రదేశ లక్షణములై యొప్పును.

## అనూపదేశము.

మ॥ మెరుపున్ శైత్యము నాచుగప్పమడుగుల్ మీనంబులున్
రాళ్ళుభూ । ధరముల్ వృక్షములుం దృణోచ్ఛ్రయ
ము హింతాలంబులున్ తాళముల్। నరులున్ స్థూలులు
గండమాలలు గళగ్రంథుల్ కఫవ్యాధిమా । ధురిఁ జె
న్నారురసంబనూపమునకున్ దోఁచున్ లలామంబులై॥

తా॥ మెరుగును చల్లదనమును గలభూములును, నాచుగప్పి చేపలుగల మడుగులును, రాళ్లును, కొండలును, చెట్లును, విస్తారము గడ్డియు, ఈతచెట్లును, తాటిచెట్లును, లావుగనుండు మనుజులును, గండమాలలు గళగ్రంథులు కఫవ్యాధులును కలిగియుండుటయు, తీయనిరుచిగల ద్రవ్యంబులుగలుగు ప్రదేశములును అనూపదేశలక్షణములుగ నెఱుంగునది.

—॥ సాధారణదేశము. ॥—

గీ॥ జాంగలమనూపమను భేద సరణి రెండు
నాదనర్చును సాధారణంబు నాద్య ।
దేశమున చేదువగరులు తెలియునన్య
దేశమున నుప్పుపులుసులు తేజరిల్లు॥     ౧౬॥

తా॥ సమమగు వాతపిత్తకఫరూప దోషత్రయయుక్తంబును, శీతోష్ణ వాతాతపాదుల సాధారణంబుగ నుండునదియు, జాంగలానూపోభయ గుణయుతంబునునగు సాధారణ ప్రదేశము జాంగలగుణము లధికములుగనుండిన జాంగలసాధారణమనియు, అనూపగుణంబు లధికములుగనుండిన అనూపసాధారణంబనియు నిరుతెరంగుల జెప్పబడును. అందు మొదటిదానియందు చేదువగరులను రసంబులుగల ద్రవ్యంబులును రెండవదానియందు నుప్పు పులుసులను రసంబులుగలుగు ద్రవ్యంబులును పుట్టుచుండును.

—॥ సౌమ్యాగ్నేయములను ద్వివిధౌషధులు. ॥—

గీ॥ రమణి వినుమహౌషధంబులు రాజవహ్ని
భేదమున రెండువిధముల బొలుచు శిశిర ।
కాలమున చంద్రసంబంధగణము గ్రీష్మ
మందుదగువహ్నిగణములు బొందుపరుప॥     ౧౭॥

తా॥ దేవీ! సౌమ్య (చంద్రసంబంధములగు నౌ) షధంబులనియు, వహ్నేయ (అగ్నిసంబంధములగు నౌ) షధంబులనియు నోషధులు రెండువిధంబులనుండును. అందు చంద్రౌషధంబులు శిశిరకాలంబునను వహ్నేయౌషధంబులు గ్రీష్మకాలంబునను సమకూర్పవలయును.

—॥ ఓషధిగ్రహణార్హభూమి. ॥—

సీ॥ చుట్టునీరొప్పుచు సుళ్ళుగల్గుచు మంచి
దర్భలుగల్గి నిద్దంపుమెరుపు ।

బడసినల్లనిరూపు పచ్చనిరూపైన
దనరి మాధుర్యంబుదగిలి మంచి।
పరిమళంబునమించి పాషాణవల్మీక
సైకతంబులులేక చైత్యసభలు।
తోట దేవునిగుళ్ళు కోట స్మశానముల్
బడకనాగట దున్నబడని బలిమి॥
సాలములులేక వర్ణరసంబుగల్గు
జాంగలమునైన సాధారణాంగ భూమి।
నైన ఋతుకాలపక్షంబు లరసియౌష
ధములు గొనితెచ్చి దాచ సత్వము దనర్చు॥ ౧౭॥

తా॥ చుట్టును సుళ్ళుగల నీరుగలిగి దర్భలుగలిగి మంచికాంతిగలిగి నల్లనైనట్టిగాని పచ్చనైనట్టిగాని రూపముగలిగి మధురమగు రుచియు మంచి పరిమళంబునుగలిగి రాళ్ళు, పుట్టలు, ఇసుకయునుండక బౌద్ధసభలు, తోటలు దేవాలయములు, కోటలు, స్మశానములు నిర్మింపబడక దున్నబడక మద్దిమొద లగుగొప్పవృక్షములచే వ్యాప్తముగాక మంచివర్ణంబును రుచియుకలిగియుండు జాంగలప్రదేశమునగాని సాధారణప్రదేశమునగాని ఋతువును కాలంబును పక్షంబును విచారించి గ్రహించి దాచినయెడ నౌషధములు సత్వము (బలము) కలిగియుండును.

## — ఐదువిధములగు భూములు. —

క॥ భూమిజలానలవాయు
వ్యోమగుణాధిక్య సరణి బొందుచునైయై।
భూములు దనర్చు దత్త
త్క్షేమంబులు వేరువేర జెప్పెదతరుణీ॥ ౧౮॥

తా॥ తరుణీ! భూములు పృథివి, జలము, వాయువు, అగ్ని, ఆకాశము అను పంచభూతములలో నొక్కొక దానియొక్క గుణముల నధికముగ కలిగియుండుటచే నైదువిధములనొందును. వానివాని లక్షణముల వేరు వేరుగ నెఱింగించెద.

— ( పృథ్వీగుణాధిక భూమి. ) —

గీ॥ గొప్పచెట్లు గడ్డి గూడిన సస్యంబు
గట్టిమట్టి నల్లుగల్లు రాళ్లు ।
పొలుపుమిగుల నవియె భూమిగుణాధిక
భూమి లక్షణముల బొల్పవచ్చు॥ ౨౦॥

తా॥ గొప్పచెట్లును, గడ్డితోగూడిన సస్యంబులును, గట్టిమట్టియును నల్లనిరాళ్ళును కలిగియుండిన భూమిగుణ మధికముగనుండు భూమియొక్క లక్షణములని తెలియవచ్చును. ఇట్టి భూములయందు గురుత్వము, స్థైర్యము, గంధము మొదలగు పృథివీగుణంబులుండును.

— ( ఉదకగుణాధిక భూమి. ) —

గీ॥ చలువ నునుపు కాంతి చక్కనగల్గి వృ
క్షములు సస్యములు తృణములు నొప్పి ।
యూరు చేరువ జల ముదకగుణాధిక
భూమిలక్షణములు పొసగుచుండు॥ ౨౧॥

తా॥ చలవయు, నునుపును, చక్కనికాంతియుగలిగియుండు నేలలచేనొప్పుచు అట్టినేలలు మంచివృక్షములు, తృణములు, సస్యములు, వీనిచే ప్రకాశింపుచు కొంచము త్రవ్వగనే పైభాగముననే జలమూరునవియై యుండు ప్రదేశములు ఉదకగుణ మధికముగనుండునవియని తెలియవలయును. ఇట్టి భూములయందు స్నిగ్ధత్వము, సాంద్రత, ద్రవత్వము, శైత్యము మొదలగు గుణము లుండును.

— వహ్నిగుణాధికభూమి. —

గీ॥ వరుసతోడనొప్పు వహ్నిగుణాధిక
భూమియందుచిన్ని పూలుగల్గి।
తెల్లబారుచెట్లు తీగలుచుల్కన
మట్టివెచ్చనైయు మహిదనర్చు॥ ౨౨॥

తా॥ అగ్నిగుణ మధికముగనుండు భూములయందు చిన్నపువ్వులు గలిగి తెల్లబారుచెట్లును తీగలును చులకనగు మట్టియు వెచ్చనగు భూమియును నుండును. ఇట్టి భూములయందు గంధాదికమగు నితరగుణములును అధికముగ తీక్ష్ణత, వైశద్యము మొదలగు నుష్ణసంబంధములగు గుణములు నుండును.

— వాయుగుణాధికభూమి. —

గీ॥ అలరుచుండు నెప్పు డనిలగుణాధిక
భూమినల్ప సస్యములు రసంబు।
కొద్దివృక్షములును కొంచెపు తొఱ్ఱలు
పలుచనైన మన్ను బభ్రుకాంతి॥ ౨౩॥

తా॥ వాయుగుణ మధికముగనుండు భూములయందు కొద్దిగ పైరులును, అల్పరసంబును అచ్చటచ్చట తొఱ్ఱలునుగలచెట్లును, పలుచనిమన్నును, బూడిదెకాంతియు నుండును. ఇట్టి భూములయం దితరగుణములును అధికముగ లాఘవము వైశద్యము మొదలగు వాయుగుణములు నుండును.

— ఆకాశగుణాధికభూమి. —

క॥ గగనగుణాధిక భూమిం
దగునల్లని మన్నురుచులుదప్పిన నీళ్ళన్ ।
మిగులంగ ఘనమవృక్షము
లొగిని మహావృక్షతతులు నొప్పారంగన్॥ ౨౪॥

తా॥ ఆకాశగుణ మధికముగనుండు భూములయందు నల్లనిమన్నును, రుచిలేనినీళ్ళును సర్జములు, (మద్ది) మొదలగు చెట్లును అందుగు మొదలగు గొప్పవృక్షముల సమూహములును నుండును. ఇట్టి భూములయందు ఆకాశగుణములగు శబ్దము, వైశద్యము, లాఘవము మొదలగున వధికముగనుండును.

—( భూమిభేదమున నోషధిగుణములభేదము. )—

గీ॥ భూమిసలిలగుణాధికభూమి బుట్టు
నౌషధములు విరేకయోగ్యములగు।
ననల పవమాన గగన గుణాధికలను
బుట్టినవి వాంతికృతులకు బోల్పవచ్చు॥ ౨౫॥

తా॥ భూజలములయొక్క గుణ మధికముగనుండు భూములబుట్టిన యోషధులు విరేచనయోగ్యంబులు. అగ్ని, వాయు, ఆకాశముల గుణము లధికముగనుండు భూములబుట్టునోషధులు వమనకార్యముల కుపకరించును.

"తత్రక్ష్మాంబుగుణోద్రిక్త భూమిజాతంవిరేచనం। వమనంవహ్నిపవనఖగుణోల్బణభూమిజం। తదేతద్ద్వివిధంప్రోక్తం బృంహణంలంఘనంస్మృతమ్॥ సర్వభూతగుణోత్కృష్ట భూమిజంతూభయాత్మకం। ఆకాశగుణభూయిష్ట భూమిజంశమనంస్మృతమ్॥" అని సంస్కృతమున గానంబడుచున్నది. పైప్రమాణశ్లోకములంబట్టి పృథ్వీ గుణములగు గంధ రసములు అధికముగాగల భూమియందు జనించిన యోషధి విరేచనకరమై బృంహణముగూడనగుననియు, అగ్ని వాయు ఆకాశగుణములగు రూపస్పర్శ శబ్దములు అధికములుగాగల భూమిలో జనించిన యోషధులు వమనకరంబులై లంఘనకరంబులుగ నుండుననియు, పృథివ్యాదిపంచభూతములయొక్క గుణములన్నియు సమముగనుండు భూమిని జనించిన యోషధులు వమనవిరేచనాత్మకము లగుననియు, ఆకాశగుణముమాత్రము యెక్కుడుగనుండు భూమిజనించిన యోషధులు శమనంబులనియు విశేషార్థములు గానంబడుచున్నయవి. యీవివరణమునే అష్టాంగహృదయ వ్యాఖ్యయందు శ్రీహేమాద్రి విపులముగ దెలిపియున్నారు.

ఉ॥ ఏగుణసంపదల్ దనరి యింపలరారుచు నుండుభూములం।
దాగుణసంపదల్ గలుగు నౌషధసంఘమటంచు నిత్యముగ్।
బాగలరంగ నెమ్మది ప్రభావమునందల పోసిమంచివై।
ద్యాగమవేత్తసంగ్రహణ మాదరరీతిని జేయనొప్పెడిన్॥

తా॥ బాగుగ వైద్యశాస్త్ర మెఱింగినవాడు ఆయా భూభేదముల యందుండు గుణములే అందుబుట్టు నౌషధములయందుగూడ నుండునని నిశ్చయముగానెఱింగి గుణభేదముననుసరించి యౌషధసంగ్రహణము జేయవలయును.

—( ఓషధిగ్రహణము, పూర్వదినకృత్యము. )—

సీ॥ వినుమింక పార్వతి వినుపింతు నోషధి
గ్రహణంబు జేయు ప్రకారమంత।
శుభచరిత్రము భక్తి శుచిగల్గు మానవుం
డుపవాసమొనరించి యుచితదేవ।
తలగొల్చి భూదేవతలకు పూజన జేసి
యశ్వినీదేవత లర్చనంబు।
గావించిభక్తి వేంకటశైల భర్తకు
మ్రొక్కియక్కడ నాల్గుదిక్కులందు।
నల్పదేవతతుల కానంద మొనరింప
చల్లిబలులుమంచి సమయమందు।
మూలికలకుపోగు ముదముతోడుత గట్ట
వలయు వరుసపూర్వ వాసరమున॥ ౨౭॥

గీ॥ అపరదినమందున రహస్యముగను నుచిత
మాయసము గానిదానితో నమరద్రవ్వి।

తెచ్చిమంత్రజసత్వంబు తేటపడగ
దాచవలె నర్ధభాస్కరోదయము వేళ॥ ౨౫॥

తా॥ ఓపార్వతీ! ఇక నోషధుల సంగ్రహించు ప్రకార మెఱింగింతు వినుము, మంచిచరిత్రమును శుచియు భక్తియుగల నరుండు ఓషధినిదీయు దినమునకు పూర్వదినమున ఉపవాసము జేసి యుచితులగు దేవతలకును అశ్వినీదేవతలకును బ్రాహ్మణులకును పూజలు జేసి శ్రీ వేంకటేశ్వరునకు నమస్కరించి క్షుద్రదేవతల సంతోషపెట్టుట కచ్చోట నాలుగుదిక్కులయందును బలులనుచల్లి మంచిసమయమున మూలికలకు నూలుపోగునుకట్టి రావలయును. అటుపై నామరునాడు సగము సూర్యుడుదయించు సమయమున రహస్యముగ ఇనుముకంటె నితరమగు నాయుధముచే త్రవ్వియెత్తి మంత్రముల ప్రభావము వెలయునట్లు భద్రపరచి యుంచవలయును.

సంస్కృతి భేషజకల్పమున రక్షాబంధన విధానమునకు మంత్రంబును గానంబడుచున్నయది, మఱియు "సూత్రైస్త్రిత్రిక్రియాయోగ్య వర్ణైః క్షౌమాదిభిర్నవైః" అని యుండుటవలన వ్యాధులున్నను వానికై యోషధులగ్రహించుతరి ఆయాక్రియలకు దగినట్టులు శ్వేతరక్తాది వర్ణములుగల పట్టు నూలు దారములను చెట్టునకు రక్షగట్టవలెననియు దెలియుచున్నది.

మఱియు "యేనత్వాంఖనతేబ్రహ్మ యేనత్వాంఖనతేహరిః। తేనాహం త్వాం ఖనిష్యామి పఞ్చశాఖేనపాణినా" అను మంత్రముచే నోషధుల గ్రహించవలెనని దెలిపెడిని.

గ్రహింపదగిన యోషధినిజెప్పునపుడు "అసంబాధమమార్గస్థం విజ్ఞాతం వీర్యవత్తరం। అవగాఢంమహీమూలం ఉదీచీందిశమాశ్రితం। రాత్రౌనమూలికాగ్రాహ్యా రాహోరన్యత్రదర్శనాత్" అని విశేషములజెప్పెను.

అట్టి యోషధి నితర మూలికలచే నావరింపబడక మార్గమునువిడచి యితరస్థలమున నుండునదియు తనకు సందేహ మించుకేనియులేక స్పష్టముగ దెలిసినదియు మిక్కిలి లోతున భూమిలోదిగి లావై వేరుగల్గినదియు తాను

నివసించు స్థలమున కుత్తరపుదిక్కున నుండునదియు నగు దానిని రాత్రి గాక పగటియందు గ్రహించవలెను. చంద్రగ్రహణమున మాత్రము రాత్రివేళ గ్రహించదగును అని యర్థము.

మఱియు "పూర్వాగ్రముత్తరాగ్రంవా పాతయేదథవోద్ధరేత్" అని యుండుటవలన ఔషధమునకై వృక్షమును గ్రహించునెడ పైజెప్పినరీతిగ త్రవ్వి వృక్షమును తూర్పుకొనగనైనను ఉత్తరపుకొనగనైనను పడవేయవలెననియు, మూలికల గ్రహించవలసెనేని భూమిలో తూర్పుదెసనైనను ఉత్తరపుదెసనైనను బ్రాకియుండు మూలికను గ్రహించవలెననియు చందనాచార్య వ్యాఖ్యవలన దెలిసెడిని. ఈయన్వయము మిక్కిలి మనోహరముగనున్నయది.

—( యోగ్యములగు మూలికలు. )—

ఉ॥ చిచ్చునగాలబోక జలసేచన మాతపఖేలనంబులన్ ।
హెచ్చక జంతుఖాదనము లేమియొఱుంగక భూతసంపదల్ ।
మచ్చుపడంగ దారితల మాని జనించిన మూలికావళుల్ ।
దెచ్చినచో గదంబుల మధించి దనర్చును తేటనెంతయున్ ॥

తా॥ నిప్పుచేగాలక అధికమగు నీటిదెబ్బనుగాని గాలిదెబ్బనుగాని తినక జంతువులచే తినబడక పంచభూత సంపదలను కనుపరచుచు మార్గమును విడిచి యితరస్థలముల మొలచినదై యుండు మూలికాసమూహమును దెచ్చిన రోగంబుల యాషముగ నశింపజేయును.

—( ఆయాఋతువులయందు గ్రహింపదగు నోషధులయంగములు. )—

మ॥ వానకాలములందు కొమ్మలువాసి యాకువసంతమం ।
దీనెలున్ మరి బంసుటాకులు గ్రీష్మమున్ శిశిరంబునన్ ।
గానిచాంద్రమసౌషధంబులుగల్గుటన్ శిశిరంబునన్ ।
దానవౌషధపంక్తి గ్రీష్మమునందు జెందుటవల్లయా॥ ౩౦॥

ఉ॥ దుంపలుత్రోళ్ళపాలు రుచివోచుశరత్సమయంబునందునా।
గ్గింపగ లావుమూలికలు జెన్నలరారు హిమాగమంబునం।
దింపగుపువ్వులున్ ఫలము లేబుతువందు దనర్చునత్తరిన్ ।
బెంపుగదెచ్చి దాచదగు భేషజసిద్ధికి తత్వవేత్తకున్॥ ౩౦॥

తా॥ వర్షకాలమునందు కొమ్మలను వసంతకాలమునం దాకులను గ్రీష్మకాలమునందును శిశిరకాలమునందును ఈనెలను పండుటాకులను గ్రహింపవలయును. అందును చంద్రసంబంధములగు నోషధులు శిశిరంబునను అగ్నిసంబంధములగు నోషధులు గ్రీష్మంబునను కూర్చుటయుక్తము. మరియు తీగలు, దుంపలు, పట్టలు, పాలు వీనిని శరత్కాలమునందును చేవలను మూలికలను హేమంతకాలంబునను తీసి దాచియుంచవలయును. పుష్పములను ఫలములను వానివానికాలములయందు దీసియుంచవలయును. ఇట్లుదీసిన యోషధులు వీర్యవంతములై ఔషధసిద్ధికి మిగులనుపయుక్తములుగనుండు.

ఇచ్చో మొదటి పద్యముయొక్క రెండవపాదమునకు సంస్కృతమున నిట్లుగానబడుచున్నది "శీర్ణప్రరూఢపర్ణానాం మూలంశిశిరఘర్మయోః" దీనినిబట్టిచూచినచో ఆకులురాలినచెట్లయొక్క వేళ్ళు శిశిరకాలంబునను చిగిర్చిన చెట్లవేళ్ళు గ్రీష్మకాలమునను గ్రహింపవలయునని యేర్పడుచున్నది.

—॥ అన్నిఋతువులయందును గ్రహింపదగిన ఓషధ్యవయవములు.॥—

గీ॥ కొమ్మ తామరనాళ మిగుళ్ళు జిగురు
బూడిదలు ముళ్ళు తైలంబు లూడ స్వరస ।
శృంగములు క్షారములు నారుఋతువులందు
దెచ్చిదాచినచో గుణస్థిరతగల్గు॥ ౩౧॥

తా॥ కొమ్మలు, తామరతూండ్లు, చిగుళ్ళు, జిగురులు, భస్మములు, ముండ్లు, తైలములు, ఊడలు, స్వరసములు, మట్టి మొదలగువాని మొగ్గలు, క్షారములు, నివి యేఋతువునందైనను గ్రహింపవచ్చును.

—(వసంతాది ఋతువులయందు క్షీరాదిగ్రహణము.)—

గీ॥ పాలు చేవలు నాకు లింపైన తోళ్ళు
వరుస నిర్యాసములు వేళ్ళు సరసముగను।
ముదముతోడ వసంతంబు మొదలుగొనిన
ఋతువులను దెచ్చిదాచిన కృతిదనర్చు॥ 33॥

తా॥ పాలు, చేవలు, ఆకులు, పట్టలు, జిగురులు, వేళ్లు వీనిక్రమముగ వసంతము, గ్రీష్మము, వర్షము, శరత్తు, హేమంతము, శిశిరము, అను కాలములయందు దీసియుంచవలయును.

మఱియు సంస్కృతమున మతాంతరము నవలంబించి యీశ్లోకములు జెప్పంబడియె. “సౌమ్యర్తువ్వథవాసౌమ్యం స్యాదుతిక్తకషాయకమ్। అన్యదన్యర్తుషుగ్రాహ్య మమ్లంలవణమూషణమ్। శీతవర్షాశరద్ధేమ వసన్తోష్ణాగమర్తుషు। క్రమేణామూలపత్రత్వ జ్నిర్యాసక్షీరసారకాః। ఆదదీతఫలంపుష్పం యథర్త్వివ త్యపరేజగుః” మేఘములు వర్షము గాలియను నీమూటియొక్క శీతగుణముచే సౌమ్యములగు వర్షాశరద్ధేమన్త ఋతువులయందు మధురతిక్త కషాయరసములతోగూడిన సౌమ్యౌషధముల గ్రహించవలెననియు, సూర్యునియొక్కయు గాలియొక్కయు తీక్ష్ణగుణముచే నుష్ణప్రధానము లగుటంజేసి యాగ్నేయము లగు శిశిరవసన్త గ్రీష్మములను మూడుఋతువులయందును అమ్ల లవణ కటురసములుగల యాగ్నేయౌషధముల గ్రహించవలెననియు, శీత (శిశిర) ఋతువునందు మూలములను, వర్షర్తువున ఆకులను, శరత్కాలమున పట్టలను, హేమన్తమున జిగురును, వసన్తర్తువున పాలను, గ్రీష్మఋతువున చేవను వరుసగగ్రహించవలెననియు, పండ్లు కాయలు పువ్వులు ఈమూడిటిని అవి యేఋతువుల జనించునో ఆఋతువులయందే గ్రహించవలెననియు నర్థము. ఇందులో “శీతవర్షా” అనియుపక్రమించి మూడుపాదములచే జెప్పిన విషయము ప్రకృతమూలమునను్నది. తక్కినవిషయము గానంబడదయ్యె. ముఖ్యమున కీవిషయమంతయు మతాంతరమనుట సుస్పష్టము.

—{ సౌమ్యాగ్నేయౌషధులయుత్పత్తిస్థానము. }—

మ॥ హిమవద్వింధ్య మహీధరస్థలములం దింపారగా నౌషధో
త్తమముల్ బుట్టు హిమాద్రియందు మొలచుఁ దా రేశ
సంబంధముల్ । కొమరై వింధ్యగిరిం జనించి నుతికెక్కుఁ
వహ్ని సంబంధముల్ । శమముందీక్ష్ణము తేజరిల్లువరుసన్
సారంగలోలేక్షణా॥ ౩౮॥

తా॥ హిమవత్పర్వత వింధ్యపర్వత ప్రదేశములయందు ఓషధులు బుట్టు చుండును. అందు హిమవత్పర్వత ప్రదేశమున చంద్రసంబంధములగు నౌషధములు బుట్టి శీతగుణము గలిగియుండును. వింధ్యపర్వతప్రదేశముల అగ్నిసంబంధములగు నోషధులుబుట్టి తీక్ష్ణగుణము కలిగియుండును.

మధురతిక్త కషాయరసయుక్తములును శీతగుణముకలవియునగు నోషధులు సౌమ్యములనియు అమ్లలవణకటురస యుక్తములును తీక్ష్ణగుణము కలవియునగు నోషధులు ఆగ్నేయములనియు తెలియవలయును.

గీ॥ అనినవిని గౌరిపల్కె భూతాధిపతికి
దేవ నీబల్కు విధమెల్ల తెలిసివేడ్క ।
నాదుచిత్తంబు బడసెనీ మీఁదబల్క
వలయునయ్యాయి సారముల్ వామదేవ॥ ౩౯॥

తా॥ ఇట్లుబల్కిన ఈశ్వరునితో “దేవా! వామదేవా! నీవిదివరకుజెప్పిన పద్ధతులన్నియు దెలిసి సంతసమును కలిగించినవి. ఇక ముందు వానివానిసారముల జెప్పవలయు” నని పార్వతీదేవి జెప్పెను.

ఓషధుల సారభాగములు.

—{ కందసారములు. }—

సీ॥ చెంగల్వకోష్టు మంజిష్ఠ కచోరముల్
నేలగుమ్మడి వస నేలతాటి ।

పసుపు పెన్నే రతివస తుంగముస్తలు
చిలుకనాలుక చాగ చెన్నజరుకు।
పుల్లబచ్చలి రాస్న పిల్లిపీచర దంతి
యల్లంబును సుగంధి యడవికంద।
నాగరముస్త లెన్నగ కందసారముల్

తా॥ చెంగల్వకోష్టు, మంజిష్ఠ, కచ్చోరములు, నేలగుమ్మడి, వస, నేలతాటి, పసుపు, పెన్నేరు,అతివస, తుంగముస్తలు, చిలుకనాలుక, చాగ, చిన్నజెరుకు (నాగేటిచాలుకూర,) పుల్లబచ్చలి, కళింగరాష్ట్రికం (సన్నరాష్ట్రిక) పిల్లిపీచర, దంతి, అల్లము, సుగంధిపాల, అడవికంద, నాగరముస్తలు, ఇవి దుంపయందు బలముగల యోషధులని యెఱుంగవలయును.

— త్వక్సారములు. —

గుమ్మడు లొద్దుగ తుమ్మ కొడిశ।
మఱ్ఱి కానుగు నేరేడు మానుబసుపు
బూరుగ లవంగ మోదుగ బారిజములు।
రేలమొదలైనవియు వివరింప దగును
మానుచెక్కల సారంబు మలయుననుచు॥ ౩౬॥

తా॥ గుమ్మడు, లొద్దుగ, తుమ్మ, కొడిశ, మఱ్ఱి, కానుగు, నేరేడు, మానుపసుపు, బూరగ, లవంగము, మోదుగ, బారిజము, రేల యీమొదలగునవి మానుచెక్క పట్టయందు బలముకలవిగ నెఱుంగునది.

— మూలసారములు, మూలత్వక్సారములు. —

సీ॥ మూలసారంబులు ములక వాకుడు కోల
పొన్నలు ముయ్యాకుపొన్న నాగ।

బల మహాబల యతిబల పేరముద్దులు
చిరుమద్ది వావింట చిత్ర్తి వట్టి।
వేళ్ళు గజ్జేరు ముమ్వెంపలి కురువేళ్ళు
తెల్లగజ్జేరు యాదిత్యభక్తి।
గోరింటయుం దూలగొండి ముల్గోరింట
లప్పార తెగడలు నుప్పిదోయి।
మొదలుగాగల వస్తువుల్ మూలచర్మ
సారములనం దగును గన్నేరు నీలి।
చిత్రమూలంబు తెగడ విచిత్ర సరణి
వకుళ సుకుమారి హిమశైల వరకుమారి॥ ౩౭॥

తా॥ సేలఘులక, వాకుడు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, జీబిలిక, పెద్దముత్తవపులగము, పిన్నముత్తవపులగము, పెద్దమద్ది, చిరుమద్ది, వావింట, చిత్ర్తి, వట్టివేళ్ళు, గజ్జేరు, వెంపలి తెల్లవెంపలి ములువెంపలి అను మూడు విధముల వెంపలులు, కురువేళ్ళు, తెల్లగజ్జేరు, ప్రొద్దు తిరుగుడు, గోరింట, దూలగొండి, ములుగోరింట, చిరుబొద్ది, తెగడ, రెండువిధములగు ఉప్పులు, (తెల్లఉప్పి నల్లఉప్పి), మొదలగునవి వేళ్లయందు బలముగలవిగను గన్నేరు, నీలి, చిత్రమూలము, నల్లతెగడ, యఱ్ఱతెగడ, ఇవి వేళ్ళపట్టలయందు బలము కలవిగను దెలియవలయును.

—{ సారసారములు. }—

గీ॥ ఒప్పు సోమిదమాను నిప్ప శ్రీగంథంబు
చంద్ర వేము రక్తచందనంబు।
వెలయు దేవదారు వేగిస లివిసార
సారములు దనర్చు సరసగతుల॥ ౩౮॥

తా॥ సోమిదపుచెట్టు, ఇప్ప, మంచిగంధము, చంద్ర, వేప, రక్తచందనము, దేవదారు, వేగిస, ఇవి చేవయందు బలముకలవిగ దెలియునది.

—॥ పత్రసారములు. ॥—

సీ॥ గుంటకలగర కొయ్యగూర యుచ్చిత నేల
యుశిరిక కసివింద యుప్పియుగము।
గంజాయి యుమ్మెత్త కాకర వావిలి
పుల్లబచ్చలి కుప్పి పొన్నగంటి।
మండూకపర్ణియు మారేడు తంగేడు
జిల్లేడు మోదుగ చెప్పుతట్ట।
పులిచించలంబు తెక్కలి నెల్లి గుంజ గల్
జేరును దుష్టుప చేదుపొట్ల।
ప్రాచితీగ హరిక్రాంత బ్రహ్మదండి
గోడుగుతామర కూతురు బుడమ గరిక।
ఆనగము పుచ్చ సహదేవి యాఖుపర్ణి
చక్రవర్తంబు గుమ్మడి ఛదబలములు॥ 3౯॥

తా॥ గుంటకలగర, కొయ్యదోటకూర, ఉచ్చింత, నేలయుసిరిక, కసివింద, రెండువిధములగు యుప్పి, గంజాయి, ఉమ్మెత్త, కాకర, వావిలి, పుల్లబచ్చలి, మూరుకొండ, పొన్నగంటి, మండూకపర్ణి, మారేడు, తంగేడు, జిల్లేడు, మోదుగ, చెప్పుతట్టు, పులిచింత, తెక్కలి, కూరనెల్లి, గురివింద, గల్జేరు, దుష్టుపు, చేదుపొట్ల, ప్రాచితీగ, విష్ణుక్రాంతము, బ్రహ్మదండి, గోడుగుతామర, కూతురుబుడమ, గరిక, సార, పుచ్చ, సహదేవి, ఎలుకచెవి, చక్రవర్తి, గుమ్మడి, ఇవి ఆకుయందు బలముకలవిగనుండును.

## —॥ పుష్పసారములు. ॥—

మ॥ కలిగొట్టుల్ విరజాజి సంపెగలశోకంబుల్ లవంగంబు పొ।
న్నలుచామంతులుమల్లెదాసనమునంద్యావర్తముల్ రేలము
న్గలుజాజుల్ భుజపత్రిబండిగురివెందల్ గేదగుల్ కల్వలుల్ ।
అలరంగాబొగడల్ గణింపదగు నొయ్యంబుష్పసారంబులై ॥

తా॥ కలిగొట్టు, విరజాజి, సంపెంగ, అశోకము, లవంగము, పొన్న, చామంతి, మల్లె, దాసాని, నంద్యావర్తము, రేల, మునగ, జాజి, భుజపత్రి, బండిగురివెంద, మొగలి, కలువ, పొగడ, ఇవి పుష్పమునందు బలముకలిగి యుండును.

## —॥ ఫలసారములు. ॥—

మ॥ పనసల్ మామిడిద్రాక్షనారికడదబ్బల్ యీడమారేడులుల్
గనదానిమ్మయరంటినిమ్మమొఱళుల్ ఖర్జూరముల్ రేగుమూ।
డునుమాదీఫలగుమ్ముడుల్ విరిగిదాళ్ళుల్ నారదబ్బల్ గరం।
బునువెల్గల్ ఫలసారయుక్తులదలిర్పన్ లోకవిఖ్యాతమై॥ 2౧

తా॥ పనస, మామిడి, ద్రాక్ష, కొబ్బరి, దబ్బ, ఈడి, మారేడు, దానిమ్మ, అరటి, నిమ్మ, మొరళి, ఖర్జూరము, మూఁడువిధముల రేగులు, మాదీఫలము, గుమ్ముడు, విరిగి, తాటి, నారదబ్బ, వెలగ, ఇవి ఫలమున బలము కలవిగ నెఱుంగునది.

## —॥ బీజసారములు. ॥—

సీ॥ పెసలు రాజనములు పేరాముదము పొన్న
ప్రత్తి తగిరిశ సారపప్పు వేము।
పొగడ కానుగు మున్గ లగసి మారేడు గచ్చ
కల్లె మామిడి జాజికాయ కరక ।

గిలిగిచ్చ చిల్లగింజలు నేలకుల్ మోదు
గులు నుత్తరేణి తక్కోలములును ।
జీరక మిరియముల్ జీడి పిప్పళ్లు నో
మంబు యావాల్ కొదిమర్లు సెనగ ।
తాడి కారుగచ్చ యూడుగు రేగు వి
ళంగము లుశిరిక రంగు మీర ।
బీజసారయుక్తి దేజరిల్లుచు శేష
మున్న బుద్ధివలన నొందవలయు॥ ౮౨॥

తా॥ పెసలు, సంబావువడ్లు, పెద్దాముదము, పొన్న, ప్రత్తి, తగిరిశ, సారపప్పు, వేప, పొగడ, కానుగ, మునగ, అవిసె, మారేడు, గచ్చ, కల్లె, మామిడి, జాజికాయ, కరక్కాయ, గిలిగిచ్చ, చిల్లగింజలు, ఏలకులు, మోదుగు, ఉత్తరేణి, తక్కోలము, జీలకఱ్ఱ, మిరియాలు, జీడి, పిప్పళ్ళు, ఓమము, ఆవాలు, దనియాలు, సెనగ, తాటి, కారుగచ్చ, ఊడుగు, రేగు, వాయువిళంగములు, ఉసిరిక, ఇవి బీజమందు బలముకలవిగనుండును. ఇంక నిట్టివి స్వయముగ నూహించుకొనవలయును.

సంస్కృతమునందు « రక్తాద్యాశ్శాలయస్తద్వన్ముద్గాద్యాశ్శిమ్బిజాతయః» అనియున్నదిగాన నిచ్చోటకూడ «పెసలు రాజనములు» అనుపదములను శింబీధాన్యమునకును శాలిధాన్యమునకును నుపలక్షకములుగజేసి పెసలు అనుపదముచే మినుములు మున్నగువానిని రాజనములు అనుపదముచే ఎఱ్ఱవరి మున్నగు వరిధాన్యములను గ్రహింపందగును.

—॥ క్షారసారములు. ॥—

సీ॥ చిత్రమూలము బ్రహ్మజెము డడ్డసరము చ
వ్యము కాన్గు గలిజేరు నెములు తెగడ ।

కలిగొట్టు దుందిల కలబంద బొరిజ
డింకెన మోదుగ త్రిఫల వంగ।
యిప్ప వాకుడు కల్లె యిరుగుడు జిల్లేడు
పసుపు వావిలి యుప్పి ప్రబ్బ గొబ్బి।
మొగలి బోడతరంబు మునగ యుచ్చిత నీలి
మద్ది వాయింట కామంచి నువ్వు।
మొక్కదేవదారు కుక్కవాయింటయు
నుత్తరేణి మొదలు నొప్పుచుండు।
క్షారమందు సారసంగతి నొనగూడి
నౌషధముల కెల్ల నమలమగుచు॥ ౭౩॥

తా॥ చిత్రమూలము, బ్రహ్మజెముడు, అడ్డసరము, చవ్యము, కానుగు, గలిజేరు, నెమిలి (పూతికరంజమను కానుగులోని భేదము), తెగడ, కలిగొట్టు, దుందిలము, కలబంద, బొరిజము, డింకెన, మోదుగ, కరక, తాడి, ఉశిరక, వంగ, ఇప్ప, వాకుడు, కల్లె, ఇరుగుడు, జిల్లేడు, పసుపు, వావిలి, ఉప్పి, ప్రబ్బలి, నీరుగొబ్బి, మొగలి, బోడతరము, మునగ, ఉచ్చిత (ఉస్త్రి), నీలి, మద్ది, వాయింట, కామంచి, నూవు, మొక్కపుచెట్టు, దేవదారు, కుక్కవాయింట, ఉత్తరేణి యీ మొదలగునవిక్షారమున సారముగలవై ఔషధప్రయోగయోగ్యములై యుండును.

—౹ క్షీరసారములు. ౹—

సీ॥ క్షీరసారంబులై నుతికెందు తిల్వ
కంబు జిల్లేడు యాస్ఫోటకంబు బ్రహ్మ।
జెముడు కన్యకుమారాకుజెముడు పాల
మాను నాదిగ వృక్షసంతాన మరయ॥ ౭౪॥

తా॥ బాల్దుకసు, జిల్లేడు, తెల్లజిల్లేడు, బ్రహ్మజెముడు, కన్యకుమారి, ఆకుజెముడు, పాలమాను, మొదలగునవి పాలయందు సారముగలవై యొప్పుచుండును.

—( నిర్యాససారములు, సర్వసారములు. )—

సీ॥ మాంకేడు మోదుగ మద్ది ధూపము వేము
మహిసాక్షి బూరుగు మాచిపత్రి ।
కడిమియు శ్రీవేష్టకంబు సర్జరసంబు
తుమ్మ యింగువ తెల్లతుమ్మ వెలగ ।
శేల గుగ్గులు చంద్ర బాలింతబోళం బభిని తం
గేడు వేగిసలు సంకీర్తితములు ।
నిర్యాససారమై, నేలవేమును పుల్ల
బచ్చలి గరికి పర్పాటకంబు ।
చవ్యముఁ గ్రంథితగరంబు చేదుపొట్ల
గుంటకలగర గొంతెమగోరు నడ్డ ।
సరము కలబంద పిప్పలి యరయ పుల్ల
చించలము సర్వసారముల్ సంచితముగ॥ ౭౧॥

తా॥ మాంకేడు, మోదుగ, మద్ది, తురుష్క-ధూపము, వేప, మహిసాక్షి, బూరుగు, మాచిపత్రి, కడిమి, శ్రీవేష్టకము, సర్జరసము, నల్లతుమ్మ, ఇంగువ, తెల్లతుమ్మ, వెలగ, శేల, గుగ్గిలము, చంద్ర, బాలింతబోలు, నల్లమందు, తంగేడు, వేగిస ఇవి జిగురున సారముగలవని చెప్పబడినవి.

నేలవేము, పుల్లబచ్చలి, గరికి, పర్పాటకము, చవ్యము, గ్రంథితగరము, చేదుపొట్ల, గుంటకలగర, గొంతెమగోరు (సీతామ్మవారికురులు),

అడ్డసరము, కలబంద, పిప్పలి, పుల్లచించలము (పులిచింత), ఇవి సమూలము సారవంతములని తెలియవలయును.

సంస్కృతమున కందసారాదిగణముల చెప్పునపుడు ప్రతిగణమునందును "మూర్వామ్లికాద్యాః" "శ్యామాద్యాః" ఇవి మొదలగు వాక్యములలో నాదిశబ్దము గన్పడుచున్నది. గాన నియ్యెడ కందసారాదిగణములయందు చెప్పిన యోషధులుగాక వానికి సమానములగు వానినెల్ల నాయాగణములయం దూహించునది.

మ॥ పొలుపొదుంపలు వేళ్లుత్వక్ఫలముల్ ప్రసూనాలు నిర్యాస
　ముల్ । దళముల్ విత్తులు సారసారములు క్షారంబుల్
　యథాయోగ్య వృ । త్తుల నానందముతోడ బొందు
　పరుపన్ దోషంబులం ద్రుంచి ని । మ్ముల నారోగ్యమొ
　నర్చు సర్వజగమున్ బ్రోవన్ సమర్థంబులై ॥　　౭౬॥

తా॥ కందసారములు, మూలసారములు, త్వక్సారములు, ఫలసారములు, పుష్పసారములు, క్షీరసారములు, నిర్యాససారములు, పత్రసారములు, బీజసారములు, సారసారములు, క్షారసారములు అను నీభేదములను బాగుగ నెరింగి ఆయావస్తువుల సారభాగముల నౌషధముల జేర్చిన దోషములనుబోగొట్టి జనులకు ఆరోగ్యమునిచ్చి రక్షించును.

—॥ మూలికలను భద్రపరచుట కుపాయము. ॥—

మ॥ వనముల్ సోకక ధూమముల్ దగలకన్ వహ్నిం బ్రబాధింప
　బో । కను కీటంబులు బట్టకుండ చెద లెల్కల్ గొట్టకుం
　డంగ కుం । డను నిండారగనుట్టిబెట్టవలె విన్నాణంబు
　గాచండ మో । హనపాషాణ పరంపరాగనిత దివ్యా
　రోగ్యశాలాస్థలిన్ ॥　　౭౭॥

తా॥ ఓషధులను నీళ్లు తగులకుండులాగున పొగ దగలకుండునట్లు నిప్పంటుకొనకుండ కీటకములు చెదలు ఎలుకలు మొదలైనవి తినకుండులాగున కుండలలో నిండుగబెట్టి గాలిపోకుండునట్లు మూతలిడి అందమైనట్టి గొప్పవారిచే గట్టబడిన ఆరోగ్యశాలలో నట్లపై నేర్పుగ జాగ్రతగ నుంచవలయును. ఇక్కాలమున కనుకూలమగునట్లు మంచి మూతలుగల జాడీలలోగాని సీసాలలోగాని సిద్ధమగు ఔషధములుంచుటయు నుచితము.

—॥ ఆరోగ్యశాలానిర్మాణము. ॥—

సీ॥ సాధారణాఖ్య దేశమున నానావిధ
భూజముల్ దీగలు భూధరములు।
వనములదగ్గర వ్యాధులు లేనిచో
టరసి తూరుపున నుత్తరమునైన।
నారోగ్యశాల నెయ్యనగట్టి తూర్పు ను
త్తరమైన వాకలేర్పరచి యందు।
నొకగవాక్షముగూర్చి యకలంకగంధ పు
ష్పాదుల భూషించియందు చక్ర।
ధరుని శంకరముఖ్యుల దక్షముఖుల
ద్విరదవదనాదు లశ్వినీదేవు లత్రి।
తనయు ధన్వంతరిని ఖగాధ్యక్షు శేష
ముఖుల నిలుపగవలయు సమ్మోదమొదవ॥ ౪౮॥

తా॥ సాధారణప్రదేశమున అనేకవిధములగు చెట్లు తీగలు కొండలు అడవులుగలిగి వ్యాధులులేకుండ నుండుచోటును విచారించి తూర్పుముఖముగగాని యుత్తరముఖముగగాని యారోగ్యశాలనుగట్టి తూర్పుగగాని యుత్తరముగగాని ద్వారమేర్పరచి ఆశాలకొక గవాక్షముంచి మంచి గంధములు పు

ప్పము మొదలగువానిచే నలంకరించి అందు విష్ణువు, ఈశ్వరుడు మొదలగువారు దక్షాదులు వినాయకాదులు అశ్వినీదేవతలు, ఆత్రేయుడు, ధన్వంతరి, గరుడుడు, శేషుడు మొదలగువారు వీరినందరిని ప్రతిమలుగ నుంచవలయును.

ఈయారోగ్యశాలా నిర్మాణవిధానము సంస్కృతమున నింతకన్న విపులముగ జెప్పఁబడియెడు.

మరియు "తస్యాః ప్రాగ్దక్షిణే భాగే సర్వోపకరణాన్వితమ్ । బహువాతాయనచ్ఛిద్రం విశ్వాస్యజనసేవితమ్ । సర్వేషా మౌషధానాంచ పచనాగారమిష్యతే" అను శ్లోకములచే నా యారోగ్యశాలకు ఈశాన్యభాగమున సర్వవిధౌషధ పచనసాధనములతో గూడినదియు అనేక గవాక్షములు కలదియు విశ్వాసపాత్రులగు సేవకులతో గూడినదియునగు ఔషధపచనశాల యుండవలయునను విశేషము చూపబడియున్నది.

గీ॥ సకలమైన దేవసంఘాత మయ్యెయి
చోటనిలిపి సకలసులభ వస్తు ।
జాల మొనరగూర్చి చంద్రసూర్యాది యో
గముల నౌషధముల గట్టవలయు॥ ౪౯॥

తా॥ మరియు సమస్తదేవతల నాయాస్థలములయందు నిలిపి సమస్త సులభవస్తు సమూహములను చేర్చి చంద్రసూర్యాది శుభగ్రహయోగమున నౌషధముల గట్టవలయును.

వ॥ అనినవిని భవాని భవునకిట్లనియె. ౫౦॥

ఉ॥ శంకర నీకు వందన మొసంగెద సర్వము నీవు దెల్పగా ।
శంకలు బాసె నింక వనశాలిక నౌషధపంక్తి దాచినన్ ।
కొంకక నెంతకాల మనుకూలగుణంబొనరించుచుండునో ।
బొంకక తెల్పుమీ వినెడుబుద్ధి దనర్చెను దేవ నావుడున్॥

తా॥ ఓ ఈశ్వరా! తాము జెప్పిన సర్వవిషయములయందును సందేహములు నివర్తించినవి. వనమందలి యారోగ్యశాలయందు దాచబడిన యౌషధము లెంతకాల మనుకూలగుణమును కలిగియుండునో తెలుపుడు; ఆ విషయ మెరుగ కోరికగలదు.

—( ఓషధుల వీర్యకాలము. )—

గీ॥ అనిన శంకరు డిటుబల్కె నద్రికన్య
నూనె బెల్లంబు గొత్తిమర్లు తేనె నెయ్యి।
పిప్పలి విళంగముల్ దప్ప విడచినంత
మిగులునవి యేటికిని మున్నొసగు గుణంబు॥ ౫౨॥

తా॥ అనియడిగిన పార్వతింగూర్చి యీశ్వరు డిట్లనియెను. నూనె, బెల్లము, దనియాలు, తేనె, నేయి, పిప్పలి, వాయువిళంగములు గాక తక్కిన వన్నియు ఒకసంవత్సరమునకు లోపల గుణము నిచ్చును.

ఉ॥ పల్లెరు జాజిపువ్వులు లవంగము పత్రము లొక్కయేఁడు రెం।
డేళ్ళును మానుకొమ్ము లయిదేళ్లు దనర్చును బీజపంక్తి మూ।
డేళ్ళును వేళ్లు జెన్నగు బదేళ్ళలరన్ జిగటల్ బదంపడిన్ ।
యేళ్ళ నతిక్రమింప గుణవత్త ధరింపవు మత్తకాశిని॥ ౫౩॥

తా॥ పల్లేరు, జాజిపువ్వులు, లవంగము, లవంగపత్రి, ఇవి యొక వత్సరకాలమువరకును, మొదళ్ళు, కొమ్మలును రెండేండ్లవరకును, గింజలన్నియు నైదేండ్లవరకును, వేళ్లు మూడేండ్లవరకును, జిగురులు పదేండ్లవరకును గుణయుక్తములై యుండును. ఈకాల మతిక్రమించిన గుణయుక్తములుకావు.

—( పొట్టుదీసి యుపయోగించు వస్తువులు. )—

గీ॥ బిల్వపంచకంబు పిల్లిపీచర వెలి
యుల్లి తిప్పతీగ యొసర శుంఠి॥

పసుపు మొదలు నివియు పైపొట్టు వదలించి
గూర్చు నట్టిచోట గుణము గల్గు॥ ౫౮॥

తా॥ ఐదువిధములగు మారేడులు, పిల్లిపీచర, వెల్లుల్లి, తిప్పతీగ, శుంఠి, ఇవి యౌషధముల జేర్చునపుడు పైపొట్టు దీసివైచిన గుణము కలుగును.

—॥ పచ్చిగనే గ్రహించు వస్తువులు. ॥—

సీ॥ కొడిశడ్డసరము గుమ్మడి తిప్పతీగ వె
ల్లుల్లి ముల్గోరింట నల్లగల్వ।
మారేడు ములక కామంచి తామరతూళ్ళు
నల్లంబు కలిగొట్టు నాముదంబు।
పిల్లిపీచర దర్భ రెల్లు పల్లేరు వా
కుడు గుమ్ముడు సుగంధి కోలపొన్న।
చెఱుకు మాంసము కాకిచెఱుకు రాజనము త
క్కాల కురువేళ్ళు దుందిలము కంద।
చిరగడము తుంగముస్త తామరపుదుంప
పాల ముయ్యాకుపొన్నలు వట్టివేళ్ళు।
పఱిగ ఖర్జూరములు మొదల్ పచ్చివైన
గుణము గావించు నెండిన గుణములేదు॥ ౫౯॥

తా॥ కొడిశ, అడ్డసరము, గుమ్మడి, తిప్పతీగ, వెల్లుల్లి, ములుగోరింట, నల్లగలువ, మారేడు, నేలములక, కామంచి, తామరతూండ్లు, అల్లము, కలిగొట్టు, ఆముదాలచెట్టు, పిల్లిపీచర, దర్భ, రెల్లు, పల్లేరు, వాకుడు, గుమ్ముడు, సుగంధపాల, కోలపొన్న, చెరుకు, మాంసము, కాకిచెరుకు, వరిదుంపలు,

తక్కోలి, కురువేరు, దండిలము, కంద, చిరగడము, తుంగముస్తలు, తామర దుంప, పాల, ముయ్యాకుపొన్న, వట్టివేళ్ళు, ఖర్జూరములు ఈ మొదలగునవి పచ్చివగునపుడే గుణము నిచ్చును ఎండిన గుణమునీయవు.

— పెసలుమొదలగువాని నుపయోగించువిధము. —

మ॥ శనగల్ మినుములు నుల్వలుం బెసలు శ్రేష్ఠంబౌకషాయంబు బె
ట్టను బొట్టూడ్చక పిండివంటలకు బెట్టగ రాదు బొట్టూడ్చ
కెం। దును మారేలూరములుగ విళంగములు కందుల్
యావలుం బొట్టుదీ। సినమే లంగము లెవ్వి దెల్పని దరిం
శ్రేష్ఠంబులౌ మూలముల్॥ ౫౬॥

తా॥ సెనగలు, మినుములు, ఉలవలు, పెసలు, ఇవి పొట్టుదీయక యూష(కట్టు)కషాయంబులలో నుపయోగింపవలయును. పొట్టుదీసి పిండివంటల కుపయోగింపవలయును. మారేడు, వాయువిళంగములు, కందులు, యవలు, వీటిని పొట్టుదీసి యుపయోగింపవలయును. ఓషధులయొక్క ఆయాభాగముల నిర్దేశించి చెప్పనితరి ఆయోషధి కందాదిసారముకానిచో దానియొక్క వేళ్ళ నుపయోగింపవలయును.

— అలాభప్రతినిధి ద్రవ్యములు —

సీ॥ ద్రాక్ష లేకున్నచో దగును ఖర్జూరంబు
మధుకంబుగాని సమ్మతి దనర్చు।
పిప్పళ్ళు లేనిచో నొప్పను మిరియము
లల్లంబు శొంఠికి నందమగును।
మిరియము ల్లేనిచో మెలగు పిప్పళ్ళను
రాస్న లేకున్న మెలంగు శుంఠి।

చెంగల్వకోష్టుకు జెలగు జటామాంసి
యొగిముస్తలకు గ్రంధితగరమగును।
జరుగును లవంగముల కేను జాజపూవు
జీలకఱ్ఱకు దగు నల్లజీలకఱ్ఱ।
పరగ భారంగి లేనిచో వాకుడమరు
నెసగు తాళిసపత్రంబు లేలకులకు॥ ౫౭॥

తా॥ ద్రాక్షకు ఖర్జూరంబును అతిమధురమును, పిప్పళ్ళకు మిరియములును, శుంఠి కల్లంబును, మిరియములకు పిప్పళ్ళును, సన్నరాష్ట్రమునకు శుంఠియు, చెంగల్వకోష్టుకు జటామాంసియు, తుంగముస్తలకు గ్రంథితగరమును, లవంగములకు వేరు జాజిపూవును, జీలకఱ్ఱకు నల్లజీలకఱ్ఱయు, గంటుబారంగికి వాకుడును, ఏలకులకు తాళిసపత్రంబును, ద్రాక్ష మొదలగు ప్రధాన వస్తువులు లేనపుడు ప్రతివస్తువులుగ నుపయోగింపవచ్చును.

సీ॥ పుష్కరమూలంబు పొసగనిచో మంచి
గంధ తామరతూళ్ళగాని తగును।
కుంకుమపువ్వు లేకున్నచో తామర
ల్మనుబాలయిన యష్టిమధుకమైన।
తగ బలాత్రయమైన నెగ డష్టవర్గుకు
వేయు మైసాక్షికి వేపజిగురు।
లవణంబు లేనివేళల సైంధవము కరి
వేముకు గలిజేరు పెట్టవచ్చు।
నటికెమామిడి గలిజేరు నగును పెద్ద
మాను లేకున్న కానుగు బూనవచ్చు।

చిత్రమూలంబు జీడికి శ్రేష్ఠమగును
వెలగ మారేడు లేకున్న వెలగపచ్చు॥ ౫౮॥

తా॥ పుష్కరమూలమునకు మంచిగంధము, తామరతూళ్ళు వీనిలో నెద్దియైనను, కుంకుమపూవునకు తామరకేసరములును, అష్టవర్గమునకు (జీవకము, ఋషభకము, మేద, మహామేద. కాకోలి, క్షీరకాకోలి, ఋద్ధి, వృద్ధి.) బలాత్రయము (చిట్టాముట్టి, పేరాముట్టి, జిబిలిక), మనుబాల, అతిమధురము వీనిలో నెద్దియైనను, మైసాక్షికి వేపజిగురును, ఉప్పునకు సైంధవలవణమును, కరివేపకు గలిజేరును, గలిజేరుకు అటికమామిడియు, పెద్దమానుకు క్రానుగుయు, జీడికి చిత్రమూలంబును, మారేడునకు వెలగయు ప్రతివస్తువులుగ గ్రహింపనగును.

సీ॥ అతిబల లేనిచో నమరు మహాబల
తేగటిదూలకు బాగు పాఠ।
వాకుడుకుఁ ములక్క వాసికెక్కను బ్రహ్మ
మేడికి మోదుగ గూడవచ్చు।
జెముడు లేకున్న చవ్యము మంచివాయింట
కుక్కవాయింటల గూడు నొకటి।
లలితమా వట్టివేళ్ళకును శ్రీగంధంబు
నమరు సుగంధిపాలయిన గాని।
దంతికిని గూడు తెగడ చిత్రముల నొకటి
కరకకుం దాడి బెల్లంబు ఖండమునకు।
తేనె లేకున్నచో ప్రాతనూనె యూవు
నెయ్యి లేకున్నచో మేకనెయ్యి దనరు॥ ౫౯॥

తా॥ చిట్టాముట్టికి పేరాముట్టియు, దూలగొండికి చిరుబొద్దియు, వాకుడుకు నేలములకయు, బ్రహ్మమేడికి మోదుగయు, జౌముడుకు చవ్యమును, మంచివావింట కుక్కవావింట లొకదాని కొకటియు, వట్టివేళ్ళకు మంచిగంధము సుగంధపాల వీనిలో నొకటియు, దంతి(నేపాళము)కి తెగడయు, చిత్రమూలంబును,కరక్కాయకు తాడికాయయు, పటికబెల్లమునకు (కలకండకు) బెల్లమును, తేనెకు పాతనూనెయు, ఆవునేయికి మేకనేయియు ప్రతివస్తువులుగ స్వీకరించునది,

సీ॥ ఆవుపాల్ లేకున్ననగు మేకపాలు నా
పాలు లేమికి గొఱ్ఱెపాలు దనరు।
యేపాలు లేకున్న నెనగు పెసరకట్టు
చిరుసెనగకట్టైన జెల్లు రాజ।
నములకు వడ్లునెన్నగ నూనె కాముద
మును కారుకోడికి నెమలిపిట్ట।
మాంసంబు లేమికి మత్స్యంబు దానికి
గుల్లలు దానికి జెల్లు గాకి।
చిప్పలుం బైడికిని వెండి యొప్పు దాని
కెనయు లోహంబు నీగతి నెఱుగవలయు।
నొకటి కొక్కటి లేక మఱొక్క మంచి
వస్తువు ప్రయోగ మొనరింప వరలు గుణము॥    ౭౦॥

తా॥ ఆవుపాలకు మేకపాలును, మేకపాలకు గొఱ్ఱెపాలును, అన్నిపాలకును పెసరకట్టు,చిరుసెనగకట్టు వీనిలోనొకటియు, రాజనములకువడ్లును, నూనె కాముదమును,కారుకోడికి నెమలిపిట్టయు,మాంసమునకు మత్స్యంబును,

మత్స్యమునకు నత్తగుల్లలును, నత్తగుల్లలకు కాకిచిప్పలును, బంగారమునకు వెండియు, వెండికి లోహంబు (ఇనుము)ను ప్రతివస్తువు లగును. ఇట్లే ద్రవ్యంబులన్నిటికిని రసవీర్య విపాక ప్రభావంబుల సామ్యమునుబట్టి సాదృశ్యమును నిశ్చయించుకొని ప్రతివస్తువుల నెఱింగి ఒకటిలేకున్న మఱొక్కటియు నదియు లేకున్న నింకొకటియు నుపయోగించుకొనదగును.

—( అనిర్దిష్టయోగ్యప్రయోగము. )—

గీ॥ నెయ్యి పాల్మాత్ర మావువే నెగడు చమురటన్న నూనియ క్షారంబటన్న యవము ।
లవణ మను-చోట సైంధవ లవణ మగును
లవణము లనంగ నయిదు నీలాలివేణి॥ ౬౧॥

తా॥ నేయి పాలు నూనెయని యనిర్దిష్టముగా జెప్పినపు డావుసంబంధమైన వానినే గ్రహింపవలయును. తైలమన్నచో నూవుల నూనెనే గ్రహింపవలయును. క్షారమన్నచో యవక్షారమాత్రమును లవణమన్నచో సైంధవలవణమాత్రమును గ్రహింపవలయును. మఱియు లవణములని బహువచనముగా నంబడినచో సైంధవలవణము బిడాలవణము సముద్రలవణము సౌవర్చలలవణము కాచలవణము లను నైదింటిని గ్రహింపవలెను.

కం॥ అనినవిని శైలనందని
మనమున సంతోషవృత్తి మలయగ శివు నం
దన మొనరింపుచు నవ్వలి
ఘనరీతులు దెల్పుమనుచు గనబల్కెటయున్॥ ౬౨॥

—( ఆశ్వాసాంతము. )—

ఉ॥ భాషణనిర్జితామృత విభాసురరత్నపరంపరాలస ।
ద్భూషణ సర్వదేవగణపోషణ నారద ముఖ్యయోగిసం ।

తోషణ ఖండితారి కవితోషణ సాగరనందనీరసా ।
శ్లేషణ శేషశైలపద శేషభుజంగమరాజతల్పగా॥ ౬౩॥

తరళ॥ సమరభీషణ సత్యభాషణ చారుకాంచన భూషణా ।
కమలలోచన కాంతిరోచన కల్పితాఘ విమోచనా ।
శమవిభాసుర సౌమ్యభూసురసన్నుత ప్రహతాసురా ।
విమలసాయక వీర్యదాయక వేంకటాచలనాయకా॥

క॥ హారకమనీయ రిపుసం ।
హారక హింస్రాసురప్రహారక సుసుధా ।
హారకదంబకవిషదప
హారక సువిలాస వేంకటాచల వాసా॥ ౬౪॥

గద్య॥ ఇతి శ్రీవేంకటేశ్వరవరప్రసాదలబ్ధోభయవిధకవితారసా
మోదశుక బహుపాదకులకలశజలధిశీతపాద శరణ్యాపా
దినందన వేంకటాచార్యవిరచితంబగు భేషజకల్పంబను
వైద్యశాస్త్రమునందు కాలనిర్ణయంబును దేశనిర్ణయం
బును పంచభూమివర్ణనంబును ఔషధగ్రహణపురుషవ
ర్ణనంబును వహ్నిచంద్రసంబంధములైన యౌషధంబు
లందెచ్చెడు కాలనిర్ణయంబును ఔషధోత్పాదక శైల
వర్ణనంబును కందపత్రఫలమూలాది సారనిర్ణయంబును
ఔషధంబులదాచు లక్షణంబును ఆరోగ్యశాలానిర్మాణ
లక్షణంబును అభీష్టదేవతాపూజనంబును ఔషధసారం

బునకు సంవత్సరనిర్ణయంబును ఆర్ద్రప్రయోగ యోగ్య
వస్తువర్ణనంబును నిస్స్వగౌషధప్రకారంబును అలాభ
ప్రతినిధివిధానంబును అనిర్దిష్టయోగ్యప్రయోగవర్ణనం
బును నన్నది ప్రథమాశ్వాసము సంపూర్ణము.

---

తా॥ ఇట్లు బలుకు నీశ్వరు వచనము లాలకించి పార్వతి యానందమున నీశ్వరునకు నమస్కరించి తరువాతి గొప్పపద్ధతుల దెలుపుమని యడిగెను.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్న సింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీ శ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రి చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"ప్రకాశిక" యను భేషజకల్పాంధ్ర
తాత్పర్యమున ప్రథమాశ్వాసము
సమాప్తము.

---

# ద్వితీయాశ్వాసము.

ప్రథమాశ్వాసమున నౌషధులకు సంబంధించిన విషయముల వివరించి యట్టి యౌషధుల నౌషధములయం దుపయోగించునపుడు మానజ్ఞాన మావశ్యక మగుటచే నామానవిభాగముల నీయాశ్వాసమున జూపుచున్నాడు.

క॥ శ్రీమహనీయ పయోద
శ్యామల కోమలశరీర సర్వసుపర్వ।
క్షేమంకర శంకరము
ఖ్యామోదవిలాస వేంకటాచలవాసా॥ ౧॥

గీ॥ అవధరింపుము శీత మహాచలేంద్ర
నందనికి నిట్లు బల్కె బాలేందుమౌళి।
వినుము పరిమాణములు నీకు విశదపడగ
జేతు హరిముఖసురవర్గగీత దుర్గ॥ ౨॥

తా॥ ఇంద్రాదిదేవతలచే స్తుతింపబడు నోదుర్గా? తూనికలను కొలతలను నీకెఱింగింతు వినుమని చంద్రకళావతంసుండగు పరమేశ్వరుడు పార్వతి కిట్లనియెను.

## మానప్రశంస.

క॥ ప్రమితుల నేనెఱుగక వి
క్రమపరిమాణము లొసంగ రాదౌషధ సం।
ఘము జేయు సుగుణ మండల
మమల క్రమమొదవ దెప్పు డచలకుమారీ॥ 3॥

తా॥ పరిమాణము తెలియక విరుద్ధక్రమముగ పరిమాణముల నౌషధము గూర్పందగదు. అట్లు జేసిన నాయౌషధములు తమ సుగుణములను క్రమముగ నీయజాలవు.

## — పలప్రశంస. —

క॥ వెలయు పరిమాణములలో
పలమెఱిగిన క్రిందుమీదు పరిమాణంబుల్ ।
దెలియగ వచ్చును వికచో
త్పలలోచన నీకెఱుంగ బల్కెద దరుణీ॥ ౪॥

తా॥ ఓతరుణీ! ఒప్పుచుండెడి పరిమాణము లన్నిటిలో పలపరిమాణము నెఱింగిన దానికంటె కొద్దియు గొప్పయునగు పరిమాణముల దెలియ వచ్చు. గావున నద్దాని నెఱింగించెద.

## — ద్రవ్యమానము. —

గీ॥ కొద్దికన్న కొద్ది గొప్పకన్నను గొప్ప
చెప్ప దగుచు మాన మొప్పుచుండు ।
సర్షపంబు మేరు శైలరాజము లక్ష్య
మై దనర్చు జగతి మానగణన॥ ౫॥

తా॥ మానమున కొద్దికంటె కొద్దియు గొప్పకంటె గొప్పయు నగుపడుచుండును. ఇందు ఆవగింజయు మేరుపర్వతమును లక్ష్యములై యుండును.

అనగా లోకంబున మిగుల కొద్దిదిగ నగుపడు నావగింజకంటె కొద్ది పదార్థములును గొప్పదిగ నగుపడు మేరుపర్వతముకంటె గొప్పపదార్థము లును కనుపడుచుండుటచే మానవిషయమున నాద్యంత నియమము లేదని తాత్పర్యము.

— పలమానవివరణము. —

క॥ పలుగతుల శాస్త్రవేత్తలు
పలికెదరు పలప్రమాణ పద్ధతివరుసన్ ।
బలికెద దెలివిగ వినుమ
బ్బలితంబగు మార్గములను పంకజనేత్రా॥ ౬॥

తా॥ పలముయొక్క ప్రమాణమునుగురించి శాస్త్రవేత్త లనేకవిధముల జెప్పెదరు. ఆమార్గముల నన్నిటిని నీకు జెప్పెద వినుము.

క॥ పదునెనిమిది ముప్పాతిక
పదిరెండున్నర పదారు పదియు వరాలున్ ।
పదపడి యీ యెత్తులచే
బొదువుచు నాల్గుప్రకారముల పలమొప్పున్॥ ౭॥

తా॥ పదునెనిమిదిమ్ముప్పాతిక(౧౮॥౦)వరహాయెత్తు పండ్రెండున్నర (౧౨౹౦) వరహాయెత్తు పదునారు వరహాల (౧౬) యెత్తు పది (౧౦) వరహాల యెత్తునని పలము నాలుగువిధములనుండును.

క॥ పదినిష్కంబులు పలమగు
పదిరెండగునిష్కములును పలమగునట యె ।
న్మిది నిష్కములును పలమగు
పదపడి నిష్కంబులైదు పలమగు ధాత్రిన్॥ ౮॥

తా॥ పదినిష్కములయెత్తు పండ్రెండునిష్కములయెత్తు యెనిమిదినిష్కములయెత్తు అయిదునిష్కములయెత్తు ననియును పలమునాల్గువిధములనుండును.

ఇచ్చట జూపబడిన పలమానప్రశంసకు మూలమెట్లున్నదని విచారించగ నొక్కప్రతియం దిట్లగుపడుచున్నది. "పలానాంచత్రిధామాన ముత్తమాధమ

మధ్యమమ్ । వరః షోడశనిష్కంతు మధ్యంద్వాదశనిష్కకమ్ । కేచిద్దశకమిచ్ఛంతి పరేనిష్కాష్టకంవిదుః॥'' దీనిననుసరించి అయిదునిష్కముల పరిమితిగల పలమునుచేర్చి పదునారునిష్కముల పరిమితిగల పలమునుతీసివైచి యిచ్చట నెనిమిదవపద్యమున చూపబడిన పలవివరణము చేయబడినది. ఏడవపద్యమున కనుపరచిన వరహాల మొత్తములచే నేర్పడు పలములయొక్క వివరణమునకు మూలమగుపడదు. కావున నయ్యది యప్పటిలోకవ్యవహారము ననుసరించిచేయబడిన విభాగముగ కన్పట్టుచున్నది. మరియు తరువాత తొమ్మిదవపద్యమున చెప్పబడిన ప్రతిజ్ఞననుసరించి చేయబడిన మానవివరణమున నిష్కములును పలములును అయిదువిధములుగ చూపబడినవి.

1. అవిరెండు పలము నిష్కము
   ల విషోడశ సంఖ్యదగుచు నలరారు భువిన్ (౨-ఆ. ౧౮-ప.)
2. శాణదశకమైన సరసి పలము
   అలరునదియు నూటయరువది వరిగింజ
   లెత్తు నిష్కమువియు నెనిమిదైన॥ (౨-ఆ. ౨౦-ప)
3. దశపణం బౌనిష్కమున్ నిష్కముల్ ।
   రస బన్నెండయినం బలంబు (౨-ఆ. ౨౨-ప.)
4. ... ... ... ... ... శాణ
   ములు రెండు నిష్కంబు పలములైదు
5. ... ... ... ... ... మాష
   లిరువదైనను నిష్కంబు నరయ నిష్క
   ములు బదైనను పలము. ... ... (౨-ఆ. ౨౩-ప.)

ఇట్లు ప్రతిజ్ఞకు భిన్నముగ నైదువిధముల పలముల రూపించుటకును కొన్నిటియందు నిష్కమానము పెద్దదిగను కొన్నిటియందు పలమానము పెద్దదిగను వ్రాయుటకును కారణ మగుపడదు. మరియు నీ పద్యభాగము లన్నియు

మూలమునకును ప్రతిజ్ఞకును వ్యతిరిక్తముగ నుండునట్లగుపడుచున్నయవి. ఈ విషయమగు విమర్శము నాయా పద్యములయందు చూతురుగాక.

—⁓ నిష్కమాన విభాగము. ⁓—

క॥ నిష్కములు నాల్గుకీతుల
నిష్కర్షము నొందువాని నెలవుల నీకా ।
విష్కార మొదవ బల్కెద
పుష్కల సంగతుల నానుపూర్విక మొప్పన్॥ ౯॥

తా॥ నిష్కములు నాలుగువిధములై యుండును వాని వివరమంతయు క్రమముగ నీకు వివరించి చెప్పెదను.

—⁓ ధాన్యమానము. ⁓—

క॥ అవు నొకమరీచి యూరం
శువు లారుమరీచు లైనచో సర్షప మా ।
నవి యెనిమిది వరిగింజగు
నవి రెండును ధాన్యమాష యవమవి రెండున్॥ ౧౦॥

క॥ నాలుగు యవలుం గూడిన
వేళల నండిక మటంచు వెలయును నవియున్ ।
నాలుగు గూడిన చోటన్
మేలగు మాషం బటంచు మేదిని దనరున్॥ ౧౧॥

సీ॥ మాషక ధాన్యహేమములు మాషాఖ్యలై
యవిరెండు శాణమై యవియు నాల్గు ।
పాణితలంబగు పాణితలంబులు
నాల్గు గూడిన ముష్టి నాల్గుముష్టు ।

త్రైనచో కుడవంబు లవినాల్గు ప్రస్థమౌ
నగునాల్గు ప్రస్థంబు లాఢకంబు।
నాలుగాఢకము లెన్నగ ద్రోణమానంబు
గొలమాన మిదిదాని కలకు వినుము॥

తా॥ ఆరంశువులు ఒకమరీచి, ఆరుమరీచు లొకసర్షపము, ఎనిమిది సర్షపము లొకవరిగింజ, రెండువరిగింజ లొకధాన్యమాషము, రెండుధాన్యమాషము లొకయవము, నాలుగుయవములు ఒకయండికము, (దీనికె నాడికమని నామాంతరము.) నాలుగండికములు ఒకమాషము, దీనికే మాషకమనియు ధాన్యమనియు హేమమనియు పేర్లుగలవు. రెండుమాషము లొకశాణము, నాలుగుశాణము లొకపాణితలము, నాలుగు పాణితలము లొకముష్టియగు నాల్గుముష్టు లొకకుడవంబగు, నాలుగుకుడవంబు లొకప్రస్థమగు, నాలుగు ప్రస్థము లొకయాఢకము, నాలుగాఢకము లొకద్రోణమగును. ఇది ధాన్యము మొదలగువానిని కొలుచుట కుపయోగించు మానము. ఇక దూనికలమానము జెప్పెద.

## —॥ తులామానము. ॥—

పటకమగు శాణయుగళంబు పటకె నామ
ధేయములు గోల బదరముల్ ద్రఙ్మ మనగ।
పటకములు రెండుగూడిన వాసికెక్కు
నక్ష మనుపేర డబ్బెత్తనంగ నదియె॥ ౧౨॥

గీ॥ కర్షము సువర్ణమును తిందుకము బిడాల
పదము కబళగ్రహము పిచు పాణితలము।
అక్షముం బాణిమానిక లన్నదగును
అక్షమున కాఖ్యలైనమాన మరయుచోట॥ ౧౩॥

క॥ అవి రెండు నరపలం బగు
వివరింపగ నదియశుక్తి పేరొప్పెడు న।
య్యవి రెండు పలము నిష్కము।
లవి షోడశ సంఖ్య దగుచు నలరారు భువిన్॥ ౧౪॥

తా॥ రెండు శాణము లొకపటకము దీనికే కోలము, బదరము, ద్రుగ్మము, అని పేర్లుగలవు. రెండుపటకములొకయక్షమగు, ఈయక్షమునకు దబ్బెత్తు, కర్షము, సువర్ణము, తిందుకము, బిడాలపదము, కబళగ్రహము, పిచువు, పాణితలము, అక్షము, పాణిమానిక యను పేర్లుగలవు.

యీయక్షములు రెండుగూడిన నరపలంబగు దీనికే శుక్తియని పేరుగలదు. రెండరపలము (శుక్తు) లొకపలము. పలమునకు పదునారు నిష్కములు.

సీ॥ పలములు రెండైన ప్రసృతంబు నయ్యవి
రెండైన కుడవార్ధరీతి నవియు।
యుగమైన కుడవంబు దగుకుండి కుండము
లంజలి యని దాని కాహ్వాయములు।
కుడవద్వయంబైన కుంభం బనందగు
పరికింపగ పదారు పలము లగును।
అవి నాలుగైనచో నాఢకంబగు కంస
భాజన శుభ ముఖ వాద్య పాత్ర।
కలశ చషక సముద్రాఢకంబులనగ
నాఢకాఖ్యలు పదిదగు నాఢకములు।
రెండు శివమగు శివములు రెండు ద్రోణ
సంజ్ఞ నొందును తన్నామ సరణి వినుము॥ ౧౫॥

గీ॥ ద్రోణ కుంభ శివ ద్వయోన్మాన కలశ
చక్ర నల్వణములు ద్రోణ సంజ్ఞలమరు।
ఖారియగు ద్రోణములు రెండు ఖారిపేరు
శూర్పమగు శూర్పయుగళంబు గూర్ప మూష॥ ౧౬॥

క॥ ఆరయ గోణిక మూషకు
పేరగు పలములు శతంబు బెంచిన తులనా।
భారం బిరువది తులములు
ఖారిత్రయమగును శాస్త్రగతి కొన్నింటన్॥ ౧౭॥

తా॥ రెండుపలము లొకప్రసృతము, రెండుప్రసృతము లొకయర్ధకుడవము, రెండర్ధకుడవము లొకకుడవము, దీనికే కుండి, కాండము, అంజలియను పేళ్లుగలవు. రెండు కుడవములు జేరిన యొక కుంభంబగు. (దీనికే ప్రస్థమనియు పేరుగలదు). యీకుంభమునకు పలములు పదునారగును. నాలుగు కుంభంబు లొకయాఢకము దీనికి కంసము, భాజనము, శుభము, ముఖము, వాద్యము, పాత్రము, కలశము, చషకము, సముద్రము, ఆఢకములను పదిపేళ్లుగలవు. రెండాఢకము లొకశివము, రెండుశివము లొకద్రోణము, దీనికి ద్రోణము, కుంభము, శివద్వయము, ఉన్మానము, కలశము, చక్రము, నల్వణము నను పేళ్లు గలవు. రెండుద్రోణము లొక ఖారియగును. దీనికి శూర్పమనియును పేరుగలదు. రెండుశూర్పము లొక మూషమగును. దీనికి గోణికమనియు పేరుగలదు.

నూరుపలము లొకతులమగు కొన్నిశాస్త్రముల పద్ధతిననుసరించిన భారమున కిరువదితులములు. కొందరిమతమున మూడుఖారు లొకభారమగును.

ఇచ్చట పదియవపద్యము మొదలు మూడు పద్యములు ధాన్యమాన బోధకములుగను పదమూడవ పద్యము మొదలు పదునేడవ పద్యమువరకు నుండు పద్యములు ఆరును తులామాన బోధకములుగను విభజింపబడినవి. ఇట్టి విభాగము సంస్కృతమున గానరాదు. అయినను మూలమున వంశీమొ

దలు ఘటమువరకు మానమును జెప్పి తిరిగి యీమానప్రణాళిలోఁ జేరిన శాణమును మొదలుచేసి భారాంతమగు మానమును చెప్పుటచే శాణపర్యంతమగు మానము రెంటికిని సమానమనియు అచ్చటినుండి ధాన్యతులామానములకు భేదముగల దనియు సూచింపబడుచుండుటచేతను మానస్వభావమునుబట్టియు నామపద్ధతి ననుసరించియు గ్రంథకర్త యిట్లు విభజించినట్లగుపడుచున్నయది. మరియు సంస్కృతమున "ద్రోణంఘటశ్చ క్రమశః విజానీయాచ్చతుర్గుణమ్" అని ధాన్య మానాంతమున నాల్గుద్రోణములొకఘటమని చెప్పబడినది. ఇచ్చట ధాన్యమానము ద్రోణముతో నిలుపబడినది. ప్రథమపరిమాణము సంస్కృతమున "వంశి" యనియు నిచట "అంశువు" అనియు వాడబడినది.

అదిగాక యిచ్చట పద్యమున "అవి రెండుపలము నిష్కము, లవిషోడశ సంఖ్యదగు మ నలరారుభువిన్" అను భాగముచే అవి (శుక్తులు) రెండైనపల మనియు, అవి (పలములు) పదునారైన నిష్కమగుననియు యేర్పడుచున్నది. ఇట్టి విభాగము మూలమునకును ప్రతిజ్ఞకును ఇతరములగు మానవిభాగములకు వ్యతిరిక్తముగనుండుటచే క్లిష్టమైనను తాత్పర్యమున మాపబడిన తెరంగున అవి (శుక్తులు) రెండుచేరిన పలమగును. నిష్కము షోడశసంఖ్యదగు అవి (పలములు) అలరారును అని యర్థముచేయుట యుక్తముగనగుపడుచున్నది.

క॥ ఇదియొక మతాంతరమునా
మదికలరిన భంగిశాస్త్రమర్యాదలనే।
వదలక దెల్పితి నిక జె
ప్పెద నొక్కమతాంతరంబు ప్రియ మానములన్॥౧౮॥

తా॥ ఒకమతము ననుసరించి యీమానమును నీకు జెప్పితి. మరియొక మతము ననుసరించెదరు మానము చెప్పెద.

— మతాంతరము. —

సీ॥ జాలాంతరము భాస్కర కరాంతర్గత
పరమాణువులు జూడబడక బారు।

నవి యెన్మిదైనచో నగు త్రసరేణువు
నయ్యవి రథరేణు వష్టకంబు ।
నెనిమిది యవి దూడికొన దదష్టకము వా
వాలాగ్రంబు నవి యెన్మిదైన గునుకు ।
వి త్తవి యెన్మిది వెలయు తిలంబని
తిలకింప కాకిణి తిలలు రెండు ।
వ్రీహి నాలుగు కాకిణుల్ వ్రీహి యుగము
విదళ మగు రెండు విదళముల్ వెలయు గుంజ ।
జెల్లు గుంజలు రెండు మంజిష్ఠి యనగ
జెలగు పాదాఖ్య నైదు మంజిష్ఠలైన॥ ౧౯॥

గీ॥ మూడు పాదకములు గూడ శాణం బగు
శాణ దశకమైన సరవి పలము ।
అలరు నదియు నూటయరువది వరిగింజ
లెత్తు నిష్క మవియు నెనిమిదైన॥ ౨౦॥

క॥ పలములు నూరైన తులం
బలరు ననుచు తెల్పు నొక మతాంతర మిది ని ।
చ్చల గొన్ని శాస్త్ర రీతులు
దెలియ నొక మతాంతరంబు దెలిపెద సరణిన్॥ ౨౧॥

తా॥ గవాక్ష రంధ్రములనుండి ప్రసరించు సూర్యకిరణములయందు పరమాణువులు కండ్లకనుబడక పయిగెత్తు మండును. అట్టి పరమాణువు లెనిమిది గూడిన నొక త్రసరేణువగు. అట్టి త్రసరేణువు లెనిమిదియైన నొక రథరేణువు,

ఎనిమిది రథరేణువు లొక దూదికొన, ఎనిమిది దూదికొన లొకవాలాగ్రము, ఎనిమిదివాలాగ్రము లొక గసనసవిత్తు, (తృణధాన్యవిశేషము) ఆవిత్తు లెనిమిదిచేరిన నొకతిల, రెండుతిల లొక కాకిణి; నాలుగు కాకిణు లొక వ్రీహి, రెండువ్రీహు లొకవిదళము, రెండువిదళము లొక గుంజ, రెండుగుంజ లొక మంజిష్ఠి, అయిదుమంజిష్ఠు లొకపాదము, మూడుపాదము లొకశాణము, పదిశాణము లొకపలము. ఈపలము నూటయిరువది వరిగింజల యెత్తుండును.

ఎనిమిదిపలము లొకనిష్కము. నూరుపలము లొకతులము. ఇది యొకమతము ననుసరించిన మానముగ శాస్త్రవేత్తలు పలికెదరు. మరియొకమతము ననుసరించిన మానమును జెప్పెద.

ఇచ్చట గీతమునకు పైజెప్పబడిన యర్థము స్ఫుటముగా నగుపడుచున్నది. దీనికి సరియైన సంస్కృతభాగ మిట్లున్నయది. "మంజిష్ఠా, పంచతాః పాదం శాణం పాదత్రయం భవేత్ । శతషష్టి ప్రమాణంతు వ్రీహీణాం నిష్కముచ్యతే । అష్టనిష్కం పలంప్రోక్తం పలానాంతు శతంతులా॥" దీనిని బట్టి చూచినచో నయిదుమంజిష్ఠము లొకపాదమనియు మూడుపాదము లొక శాణమనియు నూటయిరువది వ్రీహు లొకనిష్కమనియు నెనిమిది నిష్కము లొక పలమనియు నూరుపలము లొకతులమనియు మాన మేర్పడుచున్నది. ఇందు పదిశాణము లొక పలమను విషయ మగుపడక పోవుటయేగాక తక్కిన సందర్భమంతయు మిగుల భేదించుచున్నయది. కావున మూలము ననుసరించునట్లు గీతమున కర్థము నిట్లు నిశ్చయించుట యుక్తమని తోచుచున్నది. "శాణదశకమైన సరవి పలము" ఈవిషయము పాఠాంతరములనుండి గ్రహింపబడియుండవచ్చును. తరువాత "నూటయిరువది వరిగింజలెత్తు నిష్కము" "అవియు" ఆనిష్కములను "నెనిమిదైన" "అదియు" ఆపలమును "అలరున్" ఒప్పుచుండును.

—⁓ మరియొకమతము. ⁓—

మ॥ త్రసరేణుల్ గలయంగ నైదు పదు లొందున్ గాకిణీసంజ్ఞ
మున్ । వెసనా గాకిణులుం జతుష్టయముచే వ్రీహిప్రథం

జెందునా। ప్రసన్త్రీహుల్ పణ మిర్వదై దశపణంబా నిష్క-
ముఁ నిష్కముల్ । రస బన్నెం డయినఁ బలం బదియు
జాలఁ గుంజలుఁ యేబదై॥ ౨౨॥

తా॥ ఏబది త్రసరేణువులుగూడిన నొకకాకిణియగు నాలుగుకాకిణు లొకవ్రీహియగు. ఇరువది వ్రీహు లొకపణమగు. పదిపణము లొకనిష్కము. పండ్రెండునిష్కము లొకపలము. ఈపలము యేబదిగురిగింజల యెత్తుండును.

ఇచ్చట మూలమున విశేషము కలదు. ఎట్లన్న? "పణానిదశనిష్కం స్యాత్తై ర్ద్వాదశదశాష్టభిః । కేచిత్పలం త్రిధాప్రాహుః శ్రేష్ఠమధ్యాధమ క్రమాత్॥ ప్రబలే మధ్యమేపుంసి దుర్బలేచ ప్రయుజ్యతే" దీనివలన పది పణము లొకనిష్కమనియు అట్టినిష్కములు పండ్రెండుగాని పదిగాని యెనిమిదిగాని చేరి యొకపలమై శ్రేష్ఠము మధ్యమము అధమమునని పలము మూడు విధముల నుండుననియు ఈమూడువిధములుగు పలములను క్రమముగ ప్రబలులును మధ్యబలులును దుర్బలులునుగు మనుజుల కుపయోగింప నర్హములనియు దెలియదగియున్నది.

—( ఇంకొకమతము. )—

సీ॥ ఇదియొక్కమతము దెల్పెద నింకనొక మత
గతి కాకిణీ రాజికంబు లొకటి ।
కాకిణుల్ నాలుగు గలసిన-దో వ్రీహి
వ్రీహులు నాలుగు వెలయు గుంజ ।
నాల్గు గుంజలగు పణంబు గుంజలు రెండు
దగి పణద్వితయంబు ధానకంబు ॥
ధానకంబులు మూడు దగు శాణమన శాణ
ములు రెండు నిష్కంబు పలములైదు ।

తా॥ మతియొక మతము ననుసరించి కాకిణియు రాజకంబు నొక్కటియ. అట్టికాకిణులు నాల్గైన నొకవ్రీహియగు. నాలుగువ్రీహు లొకగుంజ,

నాలుగుగుంజ లొకపణంబు. రెండుపణంబులును రెండుగుంజలును (రెండు న్నర 2½ పణములు) ఒకధానకము. మూడుధానకము లొకశాణము. రెండు శాణము లొకనిష్కము. అయిదునిష్కము లొకపలముగనుండును.

"ధానకానాంత్రయం శాణం నిష్కం స్యాత్తచ్చతుష్టయమ్" అనుటచే మూలమున మూడుధానకములు శాణమనియు నాల్గుశాణములు నిష్కమనియుజెప్పి ముగించియుండగా నిచ్చట "ధానకంబులు మూడు దగుశాణమనశాణ। ములు రెండునిష్కంబు పలముబైదు" అని రెండుశాణములు మాత్రమే నిష్కమనియు అట్టి నిష్కము లైదైన నొక పలమనియు విశేష ముగ పడుచున్నయది.

—॥ జౌరభ్రిమతము. ॥—

మఱియొక మతంబు నిరుగుంజ మాష మాష
లిరువదైనను నిష్కంబు నరయ నిష్క ।
ములు బదైనను పలము యాపలములు బది
తుల మనుచు గొన్ని శాస్త్రరీతులు వచించు॥   ౨౩॥

తా॥ ఇంకనొక మతముననుసరించినచో రెండుగుంజ లొకమాషము. ఇరువదిమాషము లొకనిష్కము. పదినిష్కము లొకపలము. పదిపలము లొక తులమని మానమేర్పడును.

"దశనిష్కం పలంప్రోక్తం పలానాంతుశతం తులా" అని నూరుపలములు తులమని మూలమున నుండ నిచ్చట "యాపలములు పది తులమనుచు గొన్ని శాస్త్రరీతులు వచించు"నని పదిపలములు తులముగ జెప్పబడియున్నది.

—॥ దైర్ఘ్యమానము. ॥—

క॥ భవ్యప్రకారముగనీ
ద్రవ్యంబున కగుప్రమాణ తతిదెల్పితిబో ।
ద్రవ్యంబిక వచియింతుఁ
గవ్యూతి ప్రముఖమాన గతులఁ వరుసఁ॥   ౨౪॥

తా॥ ఇంతవరకు ద్రవ్యమానము నెఱింగించితి నిక తెలియదగిన గవ్యూతి మొదలగు దైర్ఘ్యమానమును దెలిపెదను.

సీ॥ అష్టవాలాగ్రంబులగు యూక తద్యూక
    ములు గజసంఖ్య రాజులు యవంబు।
యవము లెనిమిది గూడనంగుళియగు నంగు
    ళము లారుగూడ నరత్ని యగును।
అవిజోడుగూడ నెయ్యన వితస్తి దినేశ
    సంఖ్యాంగుళంబులు సంఘటించు।
నవిజతుష్టయము బెంపవు గిష్కులవి రెండు
    ధనువని వర్ణింప దగుచు నవియు।
వేయిగూర్చిన క్రోశంబు వెలయు నదియు
రెట్టిజేసిన గవ్యూతి మట్టు నవియు।
నాలుగైనను దగు యోజనం బనంగ
నెనిమిది ధనుస్సహస్రంబు లెసగుపాడవు॥ ౨౫॥

తా॥ ఎనిమిది వాలాగ్రంబు లొకయూకమగును. ఎనిమిది యూకము లొకయవము. ఎనిమిదియవము లొకయంగుళి. ఆఱంగుళు లొకయరత్ని. రెండరత్ను లొకవితస్తి. దీని కంగుళులు పండ్రెండు. నాలుగువితస్తు లొక కిష్కువు. రెండుకిష్కువు లొకధనువు. వేయిధనువు లొకక్రోశము. రెండు క్రోశము లొకగవ్యూతి. నాలుగుగవ్యూతు లొకయోజనంబు. ఇది యెనిమిది వేల ధనువుల పొడవుండును. (పరమాణువు మొదలు వాలాగ్రపర్యంతంబగు మానము ద్రవ్యమానమున చెప్పబడియున్నది. దానినే యిచ్చటగూడ చేర్చు కొనవచ్చును.) ఇచ్చట సంస్కృతమున పరమాణువు మొదలుగ మానమును జె ప్పుచు "తులాగ్రంస్యా ద్భవేల్లిక్షాతదష్టకమ్" అని వాలాగ్రశబ్దముయొక్క స్థానమున లిక్షాశబ్దమును ప్రయోగించి లిక్షకును వాలాగ్రమునకు నేకార్థత జూపబడినది.

మరియు "అంగుళిస్స్యాద్యవాశ్చాష్టౌ పాదారత్నిష్షడంగుళః । ద్వావితస్తీత్వరత్నిస్స్యాద్వితస్తిర్ద్వాదశాంగుళః । చతుర్వితస్తిః కిష్కుస్స్యాత్" అను గ్రంథముచే నెనిమిదియవము లొకయంగుళియనియు ఆరంగుళములు పాదారత్నియనియు పండ్రెండంగుళములు వితస్తియనియు రెండువితస్తులొక యరత్నియనియు నాలుగువితస్తులు కిష్కువనియు నీమొదలగు మానమేర్పడుచుండగా నిచ్చట "యవము లెనిమిదిగూడ నంగుళియగు నంగుళములారుగూడ నరత్నియగును। అవిజోడుగూడ నొయ్యనవితస్తిదినేశసంఖ్యాంగుళంబులు సంఘటించు" నను గ్రంథముచే ఆరంగుళము లరత్నియనియు రెండరత్నులు వితస్తియనియు మాననిర్ణయము జేయుటకు తగిన మూలము వ్యగ్యముగనున్నయది. ఈమాన మితరగ్రంథముల పద్ధతికిని సరిపడలేదు. అంగుళమానము విషయమున మూలమునందు మతాంతరమునకు చేరిన కొన్నివిశేషములు కనుబడుచున్నవి. అవి ఇచ్చట వివరింపబడును. "తిర్యగ్యవోదరాణ్యష్టౌ ఊర్ధ్వావా వ్రీహయ స్త్రయః । ప్రమాణమంగుళం ప్రోక్తం" అడ్డముగానుంచబడిన యవధాన్యముల యెనిమిది మధ్యభాగముల పరిమితిగాని నిడుపుగానుంచబడిన మూడుయవధాన్యముల పరిమితిగాని అంగళమగును.

మరియు "నరస్యమంధ్యమంపర్వ మధ్యమాంగుళిసంభవమ్ । మానాంగుళమితిఖ్యాతం ద్వియవస్సర్వమధ్యమమ్" మనుజుని నడిమివ్రేలుయొక్క నడిమికణుపు మానాంగుళపరిమితమగును. అయ్యది రెండుయవముల పరిమాణముకలిగియుండును.

ప్రకృతము మనము వ్యవహారమున జూచుచుండు అంగుళమానమునకు పైగ్రంథమున నుదాహృతమగు అంగుళమానమునకును నెట్టిభేదము గానంబడదు. గాన నీయంగుళమానము ననుసరించి తక్కిన గవ్యూతి మొదలగు మానములకును శబ్దభేదములే గాని పరిమితిభేదము లుండవని దెలిసెడిని.

మరియు "మానంతుపరమాణ్వాది యోజనాంతంయదీరితమ్ । తద్దేశప్రవిభాగాదౌ వస్తినేత్రాదికేతథా" యని పరమాణువు మొదలు యోజనమువరకు జెప్పబడిన యీదైర్ఘ్యమానమంతయు వాలుకాది యంత్రములకు కాల

లయు భూవిభాగములయొక్కయు వస్తియంత్రముయొక్క నేత్రము మొదలగువానియొక్కయు కొలతల కీశాస్త్రమున నుపయోగింపబడునని మానప్రయోజనము చూపబడినది.

వ॥ తిలద్వయంబు కాకిణియగు కాకిణీచతుష్టయంబు వ్రీహియగు వ్రీహిద్వయంబు విదళంబు విదళద్వయంబు గుంజ గుంజాద్వయంబు మంజిష్ఠ మంజిష్ఠాపంచకంబు పాదంబు పాదచతుష్టయంబు శాణంబు శాణంబున నిష్కంబునకు సమానార్థకంబు శాణద్వయంబు కోలంబు కోలద్వయంబు సువర్ణంబు సువర్ణద్వయంబు శుక్తి శుక్తిద్వయంబు పలంబు పలద్వయంబు ప్రసృతంబు ప్రసృతద్వయంబు కుడవంబు కుడవ చతుష్టయంబు ఆఢకంబు ఆఢకద్వయంబు శివంబు శివద్వయంబు ద్రోణంబు ద్రోణద్వయంబు కలశంబు కలశద్వయంబు వహం బనంబడు. పలశతంబు తులంబగు. తులావింశతి భారం బగునని జెప్పిన॥ ౨౬॥

తా॥ రెండుతిలలొక కాకిణి నాలుగుకాకిణు లొక వ్రీహి రెండువ్రీహు లొకవిదళము రెండువిదళము లొకగుంజ రెండుగుంజము లొకమంజిష్ఠ అయిదు మంజిష్ఠము లొకపాదంబు నాలుగుపాదము లొకశాణము. శాణమును నిష్కమును సమానములు, రెండుశాణము లొకకోలము, రెండుకోలములు సువర్ణము, రెండుసువర్ణము లొకశుక్తి, రెండుశుక్తు లొకపలము, రెండుపలము లొకప్రసృతంబు, రెండుప్రసృతము లొకకుడవంబు, నాలుగుకుడవము లొకయాఢకము, రెండాఢకము లొకశివము, రెండుశివము లొకద్రోణము, రెండుద్రోణములు కలశము, రెండుకలశములు వహము, నూరుపలములు తులము,యిరువది తులము లొకభారమని యిట్లు ఈశ్వరుడు చెప్పగా;

ఈవచనములోని మానవిభాగమునకు మూల మగుపడదు. ఇది వెనుక చూపబడిన మానము లన్నిటికి తరచి వ్యవహారమున కుపయోగించునట్లు గ్రంథకర్తచే నేర్పరుపబడిన విభాగముగ గన్పట్టుచున్నది.

క॥ విని సర్వమహిమ పర్వత
తనయారత్నంబు చంద్రధరునిఁ నుతు లొ ।
య్యన గావింపుచు కౌతుక
మున నవ్వలి తత్ప్రకారముల నడుగుటయుఁ॥ ౨౭॥

—॥ ఆశ్వాసాంతము. ॥—

మ॥ జలదశ్యామలగాత్ర చంద్రరవిచంచన్నేత్ర హస్తోద్ధృతో
జ్జ్వలగోత్ర స్ఫురమాణభూరికరుణాసారైకపాత్ర ప్రభా ।
కలనానిర్జితవీతిహోత్ర విపులక్షాత్ర ప్రసాదైకగో ।
త్ర లసచ్ఛంకరమిత్ర కల్మషలవిత్రా వేంకటాధీశ్వరా॥ ౨౮॥

మ॥ నిర్జరాధిపమౌళిభోగమణిప్రభావిలసత్పదా ।
నిర్జితామరలోకశాత్రవసీరదాసితవిగ్రహా ।
భర్జితాఖిలపాపజాలక పాలితామరవల్లభా ।
గర్జితాఽవిరామపూరితకామ వేంకటనాయకా॥ ౨౯॥

—॥ ప్రమితాక్షరగర్భిత చతుర్విధ కందము. ॥—

క॥ రమణీయచంద్రవదనా
రమణావరణీయరూపరససంభరితా ।
కమనీయకాంతిపద స
త్కమలాసరసాంతరంగ కరుణావరణా॥ ౩౦॥

మాలిని॥ పదయుతకృతగంగా భాస్వదంభోముగంగా ।
సదహిరిపుతురంగా సప్రమోదాంతరంగా ।

మదదితిసుతభంగా మాపిలాసాభిషంగా ।
సదనశిఖరిశృంగా సజ్జనాంభోజభృంగా॥ ౩౦॥

గద్య॥ ఇది శ్రీవేంకటేశ్వరవరప్రసాదలబ్ధోభయవిధకవితారసామోదశుక బహుపాదకులకలశజలధిశీతపాద శరణ్యా పాదనందన వేంకటాచార్యవిరచితంబగు భేషజకల్పంబను వైద్యశాస్త్రమునందు పరిమాణనిర్ణయం బన్నది ద్వితీయాశ్వాసము పరిసమాప్తము.

తా॥ సర్వమహిమలుగల పార్వతీదేవి ఈశ్వరుని పొగడుచు ఉత్సాహముతో నావలిపద్ధతుల నడుగగా.

---

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్న సింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీశ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాండ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ ఆగరం. పుట్టస్వామిశాస్త్రి చరణారవిన్దసంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యాన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషజ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"ప్రకాశిక" యను భేషజకల్పాంధ్ర
తాత్పర్యమున ద్వితీయాశ్వాసము
స మా ప్త ము.

---

## తృతీయాశ్వాసము.

ద్వితీయాశ్వాసమున మానముల విభాగములం జెప్పి యీయాశ్వాసమున నామానములను కషాయ స్నేహ లేహాదులయందు వినియోగించునప్పు డుపయోగించబడు విభేదముల జూపుచున్నాడు.

క॥ శ్రీకామినీమనోహర
రాకాకోకారిబింబరాజితవదనా।
శ్రీకస్తూరీతిలకా
వ్యాకీర్ణవిలాస వేంకటాచలవాసా॥ ౧॥

గీ॥ అవధరింపుము శీతమహాచలేంద్ర
నందనికి నిట్లుబల్కె బాలేందుమౌళి।
ఆర్ద్ర శుష్క ద్రవాది మర్యాదలన్ని
దేవి వినుపింతు సర్వంబు దెలియవినుము॥ ౨॥

తా॥ ఓదేవీ! ద్రవ్యములలోఁగల ఆర్ద్రములు, శుష్కములు, ద్రవములు నను వానికి సంబంధించు భేదములనన్నిటిని జెప్పెద వినుమని ఈశ్వరుండిట్లనియెను.

—॥ పూర్వోక్తమానవినియోగము. ॥—

క॥ భువిపై శుష్కం బార్ద్రము
ద్రవమనగా మూడుపేళ్ళ ద్రవ్యం బొప్పున్।
అగు మునుపటి మానంబులు
నవిరళగతి శుష్కయోగ మలరెడి చోటన్॥ 3॥

తా॥ ద్రవ్యంబులన్నియు శుష్కములు (ఎండినవి) ఆర్ద్రములు (పచ్చివి) ద్రవములు (నీళ్ళవలెనుండునవి) నని మూడువిధముల నుండును.

వంశ్యాది ఖారాంతంబులగు నీవెనుక జెప్పబడిన మానంబులు శుష్కద్రవ్యముల యోగంబులు కలుగుచోట నుపయోగించబడును.

—॥ ఆర్ద్రద్రవంబులకు పరిమాణద్వైగుణ్యము. ॥—

క॥ ద్విగుణంబు గూర్ప నార్ద్రము
దగు కుడవము మొదలుకొనియు ద్రవమువ్విధమే।
ద్విగుణంబు ద్రవము లివి దె
ల్పగదగు పాలున్న నెయ్యితజలాదుల నెల్లన్॥ ౪॥

తా॥ ఆర్ద్రద్రవద్రవ్యంబుల వినియోగించునపుడు కుడవము మొదలుకొని యుండువాని పరిమాణంబు రెట్టింపుచేయవలయును. వస్తువులన్నిటియందును పాలు, నూనె, నేయి, జలము మొదలగు నివి ద్రవములని తెలియదగినవి.

—॥ కుడవాది మానంబులకు ద్వైగుణ్యాసామ్యవచనములు. ॥—

సీ॥ కుడవాది రెట్టించుకొనవచ్చు నార్ద్రద్ర
వ ద్రవ్యములకు శుష్కద్రవముల।
కదిసమానము బెట్ట నర్హంబు తులజెప్పు
చో రెట్టిజెల్లదు శుష్కములకు।
ఆర్ద్రంబు రెట్టియోగ్యముగాదు శతపలం
బులు ములుగోరింట వెలయుతూము।
తైలంబు సహచర తైలమందున జెప్పె
నదిగాన నప్పస్రుతాంజలులకు।
ద్విగుణవృత్తి గూర్పదగదు గూర్పగవచ్చు
నౌషధద్రవముల కరయ ద్రవము।
నరయ రెట్టి గూర్ప సప్తసువర్ణాఖ్య
ఫలము మంచి దంచు బలుకవచ్చు॥ ౫॥

తా॥ ఆర్ద్రద్రవద్రవ్యముల యుపయోగమున కుడవము మొదలుగగల పరిమాణములు రెట్టించుకొనవలయును. శుష్కద్రవముల యుపయోగమున నాకుడవము సమానముగ బెట్టవలయును. శుష్కముల యుపయోగమున తులాపరిమాణమున రెట్టింపుతగదు. సహచరతైల ప్రక్రియం జెప్పునపుడు చరకాచార్యులు నూరుపలముల గోరింటరసమున ఆఢకపరిమితంబగు తైలము జేర్చవలయునని చెప్పియున్నారు. రసమునకు నూరుపలములకంటె నధికపరిమాణము జెప్పుట ప్రశస్తముగాదు. కావున నార్ద్రద్రవ్యములకును తులాపరిమాణమున రెట్టిజెప్పదగదు. ప్రసృతాంజలులకు ద్వైగుణ్యము కలుగదు. ద్రవౌషధముల వినియోగమున వానికి రెట్టిజెప్పవచ్చును. అట్టిచో నష్టసువర్ణపరిమితంబగు పలంబును గ్రహించుట మంచిది.

క॥ ద్రవముల యందున కుడవము
వివరింపగ రెట్టి పలము ద్విగుణము విధిగా।
వివరణము గాగ చరక
ప్రవరులచే దెలుపబడియె పలగుణగతులన్॥ ౬॥

తా॥ ద్రవౌషధ వినియోగమున కుడవమునకును పలమునకును ద్వైగుణ్యము (రెట్టింపు) చెప్పవలయును. ఈవిషయము పలపరిమితితో కూడిన యోగములను జెప్పునపుడు చరకాచార్యులు వివరముగాసూచించిరి. అదియెట్టులన.

గీ॥ ఇదియు కుష్ఠచికిత్సయం దుదితమయ్యె।
నాఢకోదక మష్టభాగా వశేష।
ముగను గాచి ఘృతంబు నాలుగు పలంబు
లుంచి యటుగాచు మనుచు వచించుకతన॥ ౭॥

తా॥ ఆఢక పరిమితమగు జలమును ఎనిమిదవభాగము మిగులునట్లు కాచి అందు నాలుగుపలముల నేయి జేర్చి గాచవలయునని కుష్ఠచికిత్సను జెప్పునపుడు వక్కాణించబడినది.

## — పలమునకు ద్వైగుణ్యనిషేధము. —

క॥ పలమునకు ద్విగుణ మొకతరి
బలికినను కషాయ మష్టభాగము శేషం।
బలరించి గాచు మనినన్
పలమునకున్ దగదు ద్విగుణభావం బెచటన్॥ ౮॥

తా॥ ఒక్కొకసమయమున పలమునకు రెట్టింపు జెప్పినను అష్టభాగావశేషముగ కషాయము గాచుమనునపుడు పలమునకు రెట్టి జెప్పదగదు.

క॥ మునుపటి పలములు నాలుగు
దనరగ రెట్టింప నెనిమిదై దగు

తా॥ మునుపటి కుష్ఠచికిత్సాయోగంబునందు ఘృతమునకు చెప్పబడిన నాలుగుపలముల పరిమాణమును రెట్టించిన నెనిమిది పలములగును. ఇట్టిచోటుల రెట్టింపు బాధించును. గాన పలమును రెట్టించుకొనుట తగదు.

“కుడవాద్యాసు సంజ్ఞాసు ద్రవాణాం ద్విగుణోవిధిః। విద్యతేజ్ఞాపకం చాత్ర చరకాచార్యదర్శితమ్ । సలిలాఢకేఽష్టభాగే శేషేపూతో రసోగ్రాహ్యః ! తచ్చ కషాయాష్టపలం చతుష్పలం సర్పిషశ్చపక్తవ్యమ్ । యావత్సాన్యదష్టపలం శేషం పేయంతతఃకోష్ణమ్” ఇది యిచ్చటి విషయమునకు సంస్కృతభాగము. దీనివలన “ద్రవద్రవ్యములకు కుడవము మొదలుగాగల పరిమాణముల యందు ద్వైగుణ్యము విధించబడినది. (దాని క్రిందిపరిమాణములకు లేదనుట). ఈవిషయమున చరకాచార్యులచే సూచింపబడిన దొకవిషయముగూడ కలదు. ఎద్దియన; ఆఢక (అరువదినాలుగుపలముల) పరిమితంబగు జలంబును విధించబడిన ద్రవ్యములుచేర్చి కషాయముకాచి యెనిమిదవభాగము మిగిల్చి యామిగిలిన యెనిమిదిపలముల కషాయంబునను నాలుగుపలముల నేయిచేర్చి ఎనిమిది పలము లగునంతవరకు కాచి కొంచెము వెచ్చగనుండు నాయౌషధమును త్రాగవలయును.

"అష్టభాగావశేషంతు పలానామష్టకద్వయమ్ । పలస్యద్విగుణేమానే క్రియమాణేనయుజ్యతే । చతుష్పలంచదాతవ్యం యథోక్తంహావిషాసహ । పలస్యద్విగుణేమానే తదప్యష్టపలంభవేత్" ఇచ్చట అష్టకమున నెనిమిదవ భాగము మిగులుటయనగా పలమునకు ద్విగుణత జెప్పినచో పదునారుపలము లగును. అది యిచ్చట సరికాదు. "తచ్చకషాయాష్టపలం" అని చెప్పిన దానికి సరికాదనుట. మరియు వెనుక చెప్పబడినట్లు నాలుగుపలములు చేర్చ వలసిన నేయి పరిమితియు పలమునకు ద్వైగుణ్యము జెప్పినచో నెనిమిదిపలము లగును. ఇదియు విరుద్ధమైనదే కావున కుడవపరిమితికి క్రిందిదగు పలపరిమితికి ద్రవముల వినియోగమున ద్వైగుణ్యము తగదనుట ఈ యుదాహరణముచే నేర్పడినది." అను సందర్భమేర్పడుచున్నది. ఈసందర్భమునకును తెనుగుసందర్భమునకు కొంతభేదము కనుబడుచున్నది. అద్దానిని కుశలులు పరికింతురుగాక.

—{ పలంబునకు చతురష్ట సువర్ణనిర్ణయము. }—

......................................శుష్కం ।
బునకుఁ జతు స్సువర్ణ ములు
లనయము పల మార్ద్రమున తదష్టక మమరుఁ॥ ౯॥

తా॥ శుష్కద్రవ్యవినియోగమున నాలుగు సువర్ణముల పరిమితిగల పలమును ఆర్ద్రద్రవ్యవినియోగమున అష్టసువర్ణపరిమితపలమును గ్రహింప దగును.

—{ ప్రసృతమునకు ద్వైగుణ్యనిషేధము. }—

చ॥ దగును కషాయమానమున ద్వాదశమై ప్రసృతంబు రెట్టిజే।
యగనుకషాయశాస్త్రమున నప్రసృతద్విగుణంబు లేదుగూ।
ర్పగ ద్విగుణంబు నష్టకముపైగల నాల్గుబదుల్ బలంబురా।
దగవది శాస్త్రవైఖరులుదప్పును నప్రసృతంబు రెట్టియై॥౧౦॥

తా॥ వస్తియం దుపయోగింపదగిన కషాయము పండ్రెండు ప్రస్సృత ముల పరిమాణము గలదిగనుండును. అట్టి ప్రస్సృతంబుల నుపయోగించునపుడు ద్రవంబులయందు ద్విగుణము చేయకూడదు. అట్లు చేసినచో నలుబదియెనిమిది పలముల పరిమాణముగల ద్రవద్రవ్యముల నుపయోగింపవలసి యుండును. ఇయ్యది ప్రశస్తముగు పద్ధతికాదు. కావున ద్రవద్రవ్యోపయోగమున ప్రస్సృతంబును రెట్టించుకొనరాదు.

దీనికి సంస్కృతము "నిరూహమాన నిర్దేశ ఏవం సతి చ బాధ్యతే। ప్రసృతార్ధం సమారభ్య ద్వాదశ ప్రసృతాత్పరమ్ । ఏషా మాత్రా ద్విగుణితా ద్విగుణే ప్రసృతే భవేత్ । నిరూహమాత్రికా ప్రోక్తా ద్వాదశప్రసృతా స్తదా । చత్వారింశత్పలానిస్యు రష్టాభిరధికానిచ" అని యగుపడుచున్నది. దీనినను సరించి పైతాత్పర్యము వ్రాయబడినది.

## —॥ అంజలికి ద్వైగుణ్యము లేదు. ॥—

క॥ ద్విగుణము లే దంజలికిన్
దగగాచు కషాయమునకు ద్రావెడు చోటన్ ।

తా॥ వ్యాధియొక్క ఆదిమదశయందు మధ్యవయస్కులగు పురుషుల కుపయోగింపదగిన క్వాథకషాయము విషయమై సుశ్రుతాచార్యులచే జెప్పబడిన అంజలిపరిమితికి ద్విగుణము చెప్పిన బాధించును. గాన అంజలికిని ద్వైగుణ్యము లేదు.

## —॥ ఖరనాదమతము. ॥—

ఒగిత ద్వాదశఫలములు గూ
ర్పగ స్వరసకషాయములకు భాసిలుచుండున్॥ ౧౧॥

క॥ ఖరనాదు డారుపలములు
స్వరసకషాయంబులకును ద్వాదశపలముల్ ।

విరచింప దగదటంచును
పరికించెన్ గొన్ని శాస్త్రపద్ధతు లందుఁ॥  ౧౨॥

తా॥ ఖరనాదుడు స్వరసకషాయంబుల నారుపలముల పరిమితియే యొప్పునుగాని ద్వాదశపల పరిమితి దగదని కొన్ని శాస్త్రములయందు విచారించెను. అద్దానికి విరుద్ధముగ పండ్రెండుపలముల స్వరసకషాయంబుల నుపయోగింపవలసియుండును. కానపలమునకు ద్వైగుణ్యముకూడదు. "క్వాథ్యాదిషుతు మధ్యేషు క్వాథస్యాంజలి రిష్యతే। అత్ర సుశ్రుతనిర్దిష్టః క్వాథో౽యం ద్విగుణో భవేత్" "స్వరసాత్క్వథితాచ్ఛీతా త్కషాయష్షట్పలంభవేత్ యదుక్తంఖరనాదేన తద్ద్వాదశపలంభవేత్" అనునివి పైరెండుపద్యములకును సంస్కృతములు.

—( పైవిషయముల కుదాహరణములు. )—

సీ॥ పైత్యగుల్మము నాల్గుపలముల నెయ్యిద్రావ
 శమమొందు ననెడుభాషణము కతన।
ద్విగుణభావములేదు దగసువర్ణము పాలు
 గలిపి ద్రావంగ నంజలి ప్రమాణ।
మగును తద్ద్విగుణంబు దగదు యిర్వంకల
 నెనిమిది పలములు హెచ్చుకతన।
మసి పైత్యగుల్మంబు మాన్పంగ త్రాయమా
 ణఘృతంబు గావించినను ఘృతంబు।
ఉసిరికాయరసంబు నొనరంగ బాలు ప్ర
 త్యేక పలాష్టకం బీయ గుణము।
ద్విగుణమైన గుణము తేజరిల్లదు పది
యారుసంఖ్య పలములగుట కతన।

ద్రవములందు నొప్పు ద్వైగుణ్యముఁ గుడ
వాది మీఁది మాన మలరుచోట॥ ౧౩॥

తా॥ నాలుగుపలముల పరిమితిగల స్నేహమును పానముజేసిన పైత్యగుల్మమణఁగునని చెప్పబడియున్నది. ఇందు రెట్టించిన నష్టపలంబయి యనిష్టమగును. గాన ద్వైగుణ్యము కూడదు. మరియు స్వర్ణక్షీరాదియోగమున అంజలిపరిమితముగ విధింపబడియుండు ద్రవ్యమును రెట్టించిన నెనిమిదిపలము లగును. గాన నిచ్చటను గూడదు. పైత్యగుల్మముల మాన్పు త్రాయమాణఘృతంబున ప్రత్యేకముగ నెనిమిదిపలముల యుశీరికరసమును నేయియు పాలును జేర్చవలయును. వానిని రెట్టింప పదునారు పలములై చెడును. గాన ద్రవములను గుడవంబునకు మీఁద రెట్టింపవచ్చు. క్రింద రెట్టింపరాదు.

“పైత్తికేపత్యతేగుల్మే సర్పిషశ్చచతుష్పలమ్। పిబేత్సంమూర్ఛితస్తేన గుల్మశ్శామ్యతిపైత్తికః। స్వర్ణక్షీరాదికేయోగే మాత్రస్యాంజలిరిష్యతే। అంజలేర్ద్విగుణత్వేతు మాత్రాసాష్టపలంభవేత్। గౌల్మికేత్రాయమాణాద్యేఘృతేచపరిపత్యతే। రసస్యామలకానాంచ క్షీరస్యచఘృతస్యచ। పలానిపృథగష్టాష్టౌ కృత్వాసమ్యగ్విపాచయేత్। అష్టౌప్రత్యేకమేతానిస్యు షోడశపలానితు। తస్మాదేవంప్రకారేణ నిర్దిష్టేషువిరుధ్యతే। ద్రవాణాంద్విగుణంమానం తతఃకార్యంకుడవాదిషు” అని సంస్కృతమున నీభాగముకలదు.

—( శుష్కార్ద్రౌషధుల ప్రయోగము. )—

సీ॥ ఆర్ద్రంబు ద్విగుణింప నర్హంబు శుష్కము
లేకున్న నార్ద్రము లేనిచోట।
సమమాన మొదవు శుష్కము రెట్టిదగదు గూ
ర్పగ దశమూల కురంటకములు।
ఆర్ద్రంబులే గుణం బను రెడుగాని యొం
డినచో సమంబు బెట్టిన గుణంబె।

వెలయు వాశాఘృత వృషఘృత సహచర
తైలంబులందు నార్ద్రములు దెలుప ।
బడినగాని సమంబు గూర్పవచ్చు
శుష్కములు పచ్చివని రెట్టి జూపదగదు ।
నాలుగు తులంబులను దెల్పి నందువలన
రెట్టిగాన జెల్లదు శతావరీ ఘృతమున॥ ౧౪॥

తా॥ శుష్కమగు నొక యోషధి దొరకనిచో నార్ద్రమగు నాపదార్థమును రెట్టిగ నుపయోగింపవలయును. ఆర్ద్రమగు నౌషధమునకు బదులుగ శుష్కము నుపయోగించునపుడు సమముగనే యుపయోగింపవలయును, రెట్టి యవసరములేదు.* దశమూలములును గోరింటయు నార్ద్రములే యుపయోగించవలసినను దొరకనపుడు శుష్కమైనను సమముగ నుపయోగింపవచ్చును. అది యెట్లులనిన వాశాఘృతము, వృషఘృతము, సహచరతైలము వీనియందాయౌషధములు పచ్చివి యుపయోగింపవలయునని చెప్పినను పచ్చివి లేనపుడు శుష్కములు సమముగనే యుపయోగింపవచ్చును.

పైజెప్పినట్లు శుష్కమునకు బదులుగ నుపయోగింపబడు నార్ద్రమునకు ద్విగుణము యుక్తముగాని పచ్చివైనంతనే రెట్టిగ నుపయోగింపరాదు, సమముగనే యుపయోగింపవలయును. ఎట్లులన శతావరీఘృతమున యోషధి నాలుగుతులములని జెప్పియున్నంతమాత్రమున రెట్టిజేయగూడదు.

ఈయాశ్వాసమున మొదటినుండి పదమూడవ పద్యము వరకు ఆర్ద్రద్రవ శుష్కములను ద్రవ్యముల భేదమునను సరించి ద్వితీయాశ్వాసమున జెప్పబడిన మానంబులను వినియోగించుకొనునప్పుడు తెలియదగిన విశేషములు కొన్ని నిర్దేశింపబడినవి, అందు సర్వవిధములగు ద్రవ్యమానములును శుష్కద్రవ్యముల యుపయోగమున యథోక్తములుగనే గ్రహింపవలయుననియు ఆర్ద్రద్రవద్రవ్యముల యుపయోగమున కుడవము మొదలుగాగల పరిమితిని రెట్టిజేసికొనవలయుననియు అందు తులాపరిమితికి మాత్రము రెట్టింపు తగదనియు నిర్ణయము

* మూడవగుచ్ఛమగు మా ఆయుర్వేదపరిభాషలోని 98 వ పేజి జూచునది.

జేయుట గ్రంథకర్తయొక్క ముఖ్యోద్దేశముగ గన్పట్టుచున్నది. అట్టి నిర్ణయమున మూడవపద్యము మొదలారవపద్యమువరకు విషయోద్ఘాటనముజేసి తరువాత పంద్రెండవపద్యమువరకు పలము ప్రసృతము అంజలియను పరిమితులయందు ద్రవములకు ద్వైగుణ్యము లేదనుట కాయాయాచార్యుల ప్రక్రియావిభాగములయందు గమకములంజూపి పదమూడవపద్యమున నావిషయమునకే యుదాహరణముల జూపియున్నాడు. కావున మూడు పద్యములయందు శుష్కార్ద్రద్రవములయందు మానవినియోగవిషయమున స్వోద్దేశమును చూపి యెన్మిదిపద్యములయందు పలప్రసృతాంజలులకు ద్రవద్రవ్యోపయోగమున ద్వైగుణ్యము లేదని చెప్పినట్లేర్పడుచున్నది. ఇట్లు చేయబడిన యీవినిర్ణయ మసమీచీనముగ నగుపడుటయేగాక యిందు పూర్వోత్తరసందర్భమును పరస్పరవిరుద్ధముగనున్నయది. ఎట్లన్న; మూడునాలుగు పద్యములయందు చెప్పబడిన విషయమునే అయిదవపద్యమున వివరించుచు "కుడవాది రెట్టించుకొనవచ్చునార్ద్రద్రవద్రవ్యముల" కనిజెప్పి "శుష్కద్రవముల కది సమానము బెట్టనగ్నాంబు" అని తరువాత చెప్పబడినది. ఇచ్చట "అది" యనగా నేది? పైజెప్పబడిన "కుడవాది" యగు పరిమితియా? అట్లయినచో పైజెప్పిన "రెట్టించుకొనవచ్చు నార్ద్రద్రవద్రవ్యముల" కను మాటకు బాధకమగును. గాన "అది" యన కుడవముమాత్రమని చెప్పవలయును. అట్లయిన కుడవము మొదలుగాగల పరిమితి ఆర్ద్రద్రవద్రవ్యముల యుపయోగమున రెట్టించుకొనవచ్చునని సాధారణముగ పైనజెప్పి యిచ్చట కుడవమితి మాత్రము ద్రవద్రవ్యోపయోగమున రెట్టిగాదు అను విషయవిభాగ మేర్పడుటచే పూర్వోత్తర సమన్వయముకలుగును. కాని "ద్రవములయందున కుడవము వివరింపగరెట్టి" యను యారవపద్యభాగము బాధించును. కావున నిచ్చట నీవిషయ మసందర్భముగ నగుపడుచున్నయది. తరువాత "తులజెప్పుచో రెట్టి జెల్లదు శుష్కముల" కని ఏపరిమితియందును శుష్కమునకు ప్రాప్తిలేని ద్వైగుణ్యమును తులాపరిమితియందు నిషేధించుటయనావశ్యకము. పిదప తులాపరిమితియందే "ఆర్ద్రంబు రెట్టియోగ్యముగాద" ను విషయమున కుదాహరణముగ చరక

సంహితయందలి "శతపలంబులు ములుగోరింట........................
సహచరతైలమందున జెప్పెనదిగాన" యని యొకయోగము చూపబడినది. కాని దీనివలన తులాపరిమితమగు సహచర తైలమును రెండుతులలుగ జేసికొనినచో కలుగుబాధ యగుపడదు సరిగదా! ఇందు చెప్పబడిన పరిమితిని రెట్టించుకొనగా నేర్పడిన రెండాఢకము (128 పలము) ల తైలమునకు నూరు పలముల రసమును చేర్చుటయు యుక్తముగనగుపడుటలేదు. కావున నావిషయమున కీయుదాహరణమతుకలేదు. వెనుక "నప్రిసృతాంజలులకు ద్విగుణవృత్తిగూర్పదగదు" అని చెప్పబడినది. ఈనిషేధము దేనికి? శుష్కమునకా? ఆర్ద్రిమునకా? ద్రవమునకా? ప్రసృతపరిమితి విషయమున వీనిలో దేనికిని ద్వైగుణ్యప్రాప్తిలేనేలేదు. అట్టిచో నిషేధమెందులకు? ఇకనంజలివిషయము. అంజలియనకుడవమే. "కుడవంబు దగు కుండి కుండము। లంజలియని దానికాహ్వాయములు" అని చెప్పబడియున్నది. (2 ఆ 15 వ పద్యము చూ.) కావున నంజలివిషయమున శుష్కద్రవ్యములకు రెట్టింపునకు ప్రాప్తియేలేదు. ఆర్ద్రిద్రవద్రవ్యములకు నిషేధించినచో వైగ్రంథమునకు విరుద్ధమగును. కావున నీ నిషేధము ఆర్ద్రిద్రవశుష్కరూపమగు నేద్రవ్యమునకును సంబంధించినది కాదు. కావున నసంగతముగనున్నయది. అనంతరమున "గూర్పగవచ్చు నౌషధద్రవములకరయ" యని యొకసమ్మతి చూపబడినది. ద్రవములకు చూపబడిన యీద్వైగుణ్యసమ్మతి యేపరిమితులయందు? ప్రసృతాంజలుల కనవలయును. ప్రసృతము విషయమున కుడవమునకు క్రిందటిపరిమితి యగుటచే మొదట నిషేధమును ఇచ్చట సమ్మతియు గమకోదాహరణముల చూపునపుడు (3 ఆ 10, 13 పద్యములు చూ.) తిరిగి నిషేధము నను నిది యసంగతము. ఇకనంజలి. అంజలియు కుడవము నొకటియేగదా! అటులైన నీ పద్యమున రెండుచోటుల సమ్మతియు గమకోదాహరణ ప్రదర్శనమున (3 ఆ 11, 13 పద్యములు చూ.) నిషేధమును కనుబడుచున్నది.

మరియు నారవపద్యమున ద్రవద్రవ్యముల వినియోగమున కుడవ పలపరిమితులకు ద్వైగుణ్యమును చెప్పుచు చరకోక్తమగు కుష్ఠచికిత్సాయోగ మెం

డింద్రుల కుదాహరణముగ నీయబడినది. కాని యీయుదాహరణము కుడువ మితి రెట్టించుకొనుటకా? పలమితి రెట్టించుకొనుటకా? ఎట్లు? అట్లు రెట్టించు కొననిచో నిచ్చుట కలుగు నష్టమేమి? అను సందేహములు చరకమును చూచి నను నివర్తియగుచుండలేదు. మరియు నీయుదాహరణమున కుడువప్రశంస యేమియు లేకుండుటచేతను ముందు (8-వ పద్యమున) “కషాయమష్టభాగము శేషం । బలరించికామమనినక్ । పలమునకుందగను ద్విగుణభావం బెచటక్” అని చెప్పబడిన దాని ననుసరించి యీయుదాహరణమున చెప్పబడినది యష్ట భాగకషాయమగుటచే పలమున కిచ్చుట ద్వైగుణ్యము లేకపోవుటచేతను పైవిష యమున కీయుదాహరణము సమన్వయించుటయే లేదు. మరియు నష్టభాగావ శిష్టతం జెప్పిన కషాయములయం దుదాహరింపబడిన పలమితికి ద్వైగుణ్యము తగదని యెనిమిదవపద్యమున జెప్పి యందుకు సూచకముగ “మునుపటిపలములు నాలుగు । దనరగ రెట్టింప నెనిమిదై దగు” (9-వ పద్యము) నని బాధకము చూపబడినది. ఘృతమునకు ద్వైగుణ్యము చెప్పిననేమి? అష్టభాగావశిష్ట కషాయమునకు చెప్పబడిన ఘృతపలములకుమాత్రము ద్వైగుణ్య మెట్లు కలుగును? అను మొదలగు విషయముల కిచ్చుట నిర్ధారణము కాలేదు. ఇదిగాక తరువాత పలప్రసృతాంజలులకు ద్వైగుణ్యములేదని చూపుటకు వ్రాయబడిన గమకములును ఉదాహరణములును వెనుక జెప్పబడిన వానికి విరుద్ధములుగ నున్నయవి. ఎట్లన్న? పలమునకు ద్వైగుణ్యము ద్రవోపయోగమున నొకచో సమ్మతింపబడినది. మరియొకచో నిషేధింపబడినది. ప్రసృతపరిమితికి మూడు విధములగు ద్రవ్యములయందును ద్వైగుణ్యమునకు ప్రాప్తియే లేదు. అంజలియు కుడవము నొకటియేయై యుండుటచే కుడవమున ద్రవములకు చెప్పబడిన ద్వైగుణ్యవచనములు బాధించును. కావున నిట్టి మానవినియోగభాగమంతయు పరస్పరవిరుద్ధముగ నగుపడుచున్నయది. ఇది యిట్లుండ విషయ నిర్ణయపద్ధతిం జూతము. చరకాచార్యు డాదిగ పలువురు పలువిధముగ నీవిషయమున జెప్పియున్నారు. ఎట్లన?

"శుష్కద్రవ్యేష్విదం మానమేవమాదిప్రకీర్తితమ్ । ద్విగుణంతద్ద్రవేష్విష్టం సద్యస్కే చౌద్ధృతేషుచ । యత్రమానంతులాప్రోక్తా పలంవా తత్ప్రయోజయేత్"

చరకసంహిత. కల్ప. 12 అధ్యాయము.

ఈ చెప్పబడిన మానమంతయు శుష్కద్రవ్యముల కుపయోగింపవలయును. ఈమానమునే ద్రవార్ద్రములకు ద్విగుణముగ నుపయోగించునది. తులను గాని పలమును గాని యుపయోగించునపుడు ఆద్వైగుణ్యమే యుపయోగించునది. తత్ =ఆయద్వైగుణ్యము ప్రయోజయేత్ =యుపయోగించునది యని కొందరి మతము.

"శుష్కాణామిదంమానం మార్ద్రాణాంచద్విగుణమ్"

సుశ్రుతసంహిత. చికిత్స. 31 అధ్యాయము.

ఈ పైజెప్పబడిన మానమంతయు శుష్కద్రవ్యముల యుపయోగమున నుపయుక్తము. ఆర్ద్రముల కీమానమును రెట్టించుకొనవలయును.

"ద్విగుణంయోజయేదార్ద్రం కుడవాదితథాద్రవమ్"

ఈమానములయందు కుడవము మొదలుగాగల పరిమితులను ఆర్ద్రద్రవములకు ద్విగుణముగ నుపయోగించవలయును.

వాగ్భటము. కల్ప. 6 అధ్యాయము.

"శుష్కద్రవ్యేషుయన్మాన మార్ద్రస్యద్విగుణంహితత్ । శుష్కస్య గురుతీక్ష్ణత్వం తస్మాదర్ధంప్రయోజయేత్" శుష్కద్రవ్యముల కుపయోగింపబడు మానములన్నియు నార్ద్రములకు రెట్టిగ జేసికొనవలయును. ఆర్ద్రములకన్న శుష్కములు గురువులు తీక్ష్ణములు నగుటచే వానివిషయమున సగభాగముగ నుండవలయును. అనియొకరును.

"రక్తికాదిషుమానేషు యావన్నోకుడవోభవేత్ । శుష్కద్రవార్ద్రయోశ్చాపి తుల్యంమానంప్రకీర్తితమ్ । ద్విగుణంకుడవాదూర్ధ్వం శుష్కాస్నానంద్రవార్ద్రయోః । లఘుత్వాదల్పవీర్యత్వాజ్జ్ఞేయమన్యత్రతత్సమమ్" కుడ

వమువరకు గల రక్తి మొదలగు మానములయందు శుష్కద్రవద్రవ్యములకు పరిమితి సమానము. ద్రవార్ద్రద్రవ్యములు లఘువులును అల్పవీర్యములును నగుటచే కుడవము మొదలుగాగల మానములయందు వీనికి శుష్కముకంటె రెట్టిగ పరిమితి జెప్పవలయునని మరియొకరును.

“ప్రస్థాదిమానమారభ్య ద్విగుణంస్యాద్ద్రవార్ద్రయోః । కుడవేషుక్వచి ద్విత్వం యథాదంతీఘృతేఘృతమ్” ప్రస్థము మొదలుగానుండు మానముల యందు ద్రవార్ద్రములకు రెట్టింపు చెప్పతగినది. దంతీఘృతమున ఘృతమునకు చెప్పినట్లు కుడవమానమునమాత్ర మొకప్పుడు ద్రవార్ద్రములకు ద్విత్వము కలుగుచుండును. అని ఇంకనొకరును.

“మానికాకుడవశ్చైవ యావాసంఖ్యాపలైఃకృతా । ఆర్ద్రద్రవ్యేద్రవ ద్రవ్యే నద్వైగుణ్యంతులాగతే” మానిక, కుడవము, పలము, తుల, అను నీపరిమితులయందు దక్కతక్కిన పరిమితులయం దంతటను ఆర్ద్రద్రవద్రవ్యములకు ద్వైగుణ్యము చెప్పవలయును. అని మఱియొకరును.

ఇట్లనేక తెరగుల చెప్పియున్నారు. ఇందుఆర్ద్రద్రవద్రవ్యములకుద్వైగుణ్యము చెప్పుటకు గతమేమని విచారించగ శుష్కములు గురువులును తీక్ష్ణములు నగుటచేతను ఆర్ద్రద్రవములు లఘువులును అల్పవీర్యములు నగుటచేతను శుష్కములకంటె నార్ద్రములు ద్విగుణములుగ ప్రయోగింపవలయునని కొందరియభిప్రాయము కనుబడుచున్నది, అట్లయినచో నది యుక్తముకాదు. ఆర్ద్రద్రవములు కుడవాదిమానములకు క్రింది పరిమితులయందేల యల్పవీర్యములును లఘువులును గావు? శుష్కములేల కుడవాదులకు పైన నార్ద్రములకంటె గురువులు తీక్ష్ణములునగును? అనునీప్రశ్నముల కుత్తరము రాజాలదు. పైయుక్తి చేతనే ద్విగుణయోగ్యములని చెప్పినచో చరకసుశ్రుతాదులవలె సర్వమానముల యందును ఆర్ద్రద్రవములకు ద్వైగుణ్యము చెప్పవలయును. కాని కొన్నిటి యందు చెప్పి కొన్నిటియందు మానుట యుక్తముకాదు. చరకసుశ్రుతాదులు అన్నిపరిమితులయందును ఆర్ద్రద్రవములకు ద్వైగుణ్యము చెప్పియుండ తరు

వ్రాతి వ్రాయ కొందరు వానిలో కొన్నిటిని తగ్గించుటకు తృప్తికరమగు సమాధాన మగుపడదు. కావున కుశలులగు పాఠకు లీవిషయమంతయు విమర్శింతురుగాకయని కోరుచు నిక విరమించుచున్నాను.

తరువాత పదునాలుగవ పద్యమున కుష్ఠార్ద్రములకు చెప్పబడిన ద్వైగుణ్యసామ్య విధినిషేధములు యుక్తములుగను గ్రాహ్యములుగను నున్నయవి.

—॥ సామనిరామద్రవములు. ॥—

గీ॥ సామము నిరామమని భేదసరణి రెండు
విధములగును ద్రవంబు సౌవీరకాంబు।
మూత్రములు సామములు తైలములు కషాయ
రసమధుముఖంబు లగునిరామములనంగ॥ ౧౫॥

తా॥ ద్రవములు సామములనియు నిరామములనియు రెండుభేదములం గలిగియుండును. అందు సౌవీరకము, జలము, మూత్రము మొదలగునవి సామములు (అపక్వములు). తైలములు, కషాయములు, రసములు, మధువులు మొదలగునవి నిరామములు (పక్వములు).

"ఆశుధాన్యంక్షోదితంచ బాలమూలంతుఖండశః। కృతం ప్రస్థమితంపాత్రే జలంత్రాఢకంక్షిపేత్। తావత్సంధాయసంరక్షేత్ యావదమ్లత్వమాగతమ్। కాంజికంతత్తువిజ్ఞేయ మేతత్సర్వత్రపూజితమ్। సౌవీరంచయవైరామైః పక్వైర్వా నిస్తుషైఃకృతమ్॥" అను వచనము ననుసరించి పిదపవరిధాన్యమును దంపి అందు లేతముల్లంగిదుంపలు ముక్కలుచేసివైచి ప్రస్థపరిమితముగ గ్రహించి పాత్రమునందుంచి ఆఢకపరిమితమగు జలములనందుబోసి పులియునంతవరకు జాగ్రతగ నుంచవలయును. పులిసిన యనంతర మానీటికి కాంజికమనిపేరు. వరిధాన్యమునకు బదులుగ యవధాన్యములను వండిగాని పచ్చివిగ గాని యుపయోగించి యీకాంజికమువలెనే సిద్ధము చేయబడిన జలములు సౌవీరము లగునని తెలియవలయును.

—॥ సామనిరామద్రవముల పరిమాణములు. ॥—

క॥ సామద్రవము ప్రయోగము
సేమంబగు ద్విగుణవృత్తి జేసిన సమమే ।
సేమంబై గుణమొసగు ని
రామద్రవముల్ భిషగ్గయక్రమ మొదవున్॥ ౧౬॥

తా॥ సామ ద్రవముల రెట్టించియు నిరామ ద్రవముల సమముగను ప్రయోగించు క్రమము క్షేమకరమై గుణమునిచ్చును.

—॥ మతాంతరమున పరిమాణము. ॥—

గీ॥ ద్రవ్యరసకషాయ తతులందు షోడశ
పలసమేత మగుచు ప్రస్థమమరు ।
నాజ్యతైల మూలికాదుల వింశతి
యగును సామములకు దగును రెట్టి॥ ౧౭॥

తా॥ ద్రవ్య, రస, కషాయముల సమూహములయందు పదునారు పలముల పరిమాణముగల ప్రస్థముపయుక్తమైనది. నేయి, తైలములు, మూలికలు మొదలగువానియందు నిరువదిపలముల పరిమాణముగల ప్రస్థముపయుక్తమైనది. వీనిలో సామద్రవముల పరిమాణము రెట్టించుకొనవలయును.

—॥ ప్రస్థమాన భేదము. ॥—

మ॥ ప్రథితంబై తగు రెండుభేదములచే ప్రస్థంబు వాటించుమా ।
గథలౌక్యంబు లనంగ షోడశపలఖ్యాతిన్ విజృంభించుమా। గథముం ద్వాదశమై ద్వితీయమగు నిష్కద్వాద
శంబౌపల। ప్రథ యాద్యంబు ద్వితీయ మొప్పెసగు దె
ల్పన్నష్టనిష్కంబులై॥ ౧౮॥

తా॥ మాగధమనియు లౌక్యంబనియు ప్రస్థము రెండువిధములనుండును. అందు మాగధప్రస్థంబునకు పలములు పదునారు. లౌక్యప్రస్థమునకు పలములు పండ్రెండు. మాగధమానంబున పండ్రెండునిష్కములు పరిమాణముగల పలమును లౌక్యమానంబున ఎనిమిది నిష్కముల పరిమితిగల పలంబును నుపయోగింపబడును.

—॥ మాగధప్రస్థ ప్రమాణము. ॥—

క॥ ఆరంగుళముల వెడలుపు
నారయ నిడుపంగుళంబు లగుపదిరెండుం ।
గూరిచిన మాగధం బను
పేరన్ మానంబులందు పేర్కొనవలయున్॥ ౧౯॥

తా॥ ఆరంగుళముల వెడలుపును పండ్రెండంగుళముల పొడవునుగల కుంచము (ప్రస్థము) మాగధమని ప్రసిద్ధమైనది.

—॥ దాక్షిణాత్యమతము ననుసరించిన లౌకికప్రస్థమానము. ॥—

క॥ మునుపుం జెప్పిన పలములు
నెనరుగ నారైన రెండు నిష్కంబులు గూ ।
ర్చినచో లౌక్యప్రస్థం
బనుపేరం జెల్లు దక్షిణాది మతములన్॥ ౨౦॥

తా॥ వెనుక జెప్పబడిన యెనిమిదినిష్కముల పరిమాణము కలిగియుండు పలము లారుగూర్చి పైన రెండునిష్కములుచేర్చిన (ఏబదినిష్కములైనచో) లౌక్య ప్రస్థంబని చెప్పబడును. ఇయ్యది దాక్షిణాత్యదేశంబుల వ్యవహరింపబడు లౌక్యప్రస్థము.

సీ॥ ఆపలంబులు శతంబగు ద్రోణమానము
నిష్కాష్టకాఖ్య జెందిన పలములు ।

పండ్రెండు లౌకికప్రస్థంబు లయ్యవి
సగమైన మాగధసంజ్ఞ నందు।
నాల్గునిష్కములు న్యూనత నొందుచు గనీయ
లౌక్యంబు సంసృష్టిలక్షణమున।
నిండింపదగునాల్గు నిష్కంబు లివి దాక్షి
ణాత్యసమ్మతపు మానంబు లమరు।

తా॥ పైజెప్పబడిన యెనిమిది నిష్కములపలములు నూరైన ద్రోణమగును. ఎనిమిదినిష్కముల పరిమాణముగల యీ పలములు పండ్రెండుచేరిన నొక లౌకికప్రస్థము. అద్ది (లౌకికప్రస్థము) అర్ధమాగధప్రస్థపరిమితమై యుండును. అదియే నాలుగునిష్కములు తక్కువగకనీయ (దాక్షిణాత్య) లౌక్యప్రస్థము యొక్క సంసృష్టిస్వరూపము (రెట్టింపగుస్వరూపము) నందును. అట్టిభేదమును సవరించుటకు సామాన్యలౌక్యప్రస్థంబున నాలుగు నిష్కముల చేర్చవలయును. అప్పుడు నూరునిష్కముల పరిమితిగలదిగ లౌక్యప్రస్థమేర్పడును. ఇట్లు సామాన్య కనీయలౌక్యప్రస్థములకు పరస్పర సంబంధమేర్పడును. ఇవి దాక్షిణాత్యసమ్మతములయినవి.

“ లౌకికో ద్వాదశపలస్సోర్ధప్రస్థస్తుమాగధః। ద్విప్రస్థస్స్యాచ్చతుర్నిష్కన్యూనత్వేనకనీయసః । తచ్చసంసృష్టమానేన చతుర్నిష్కేణపూరయేత్ ”
ఇది యిచ్చటి పద్యమునకు సంబంధించిన సంస్కృతభాగము. దీనితాత్పర్యమిట్లేర్పడును. లౌక్యప్రస్థమునకు సంబంధించిన పండ్రెండుపలములు అనగా ఎనిమిదినిష్కముల పరిమాణముగల పలములు పండ్రెండు (ఒక లౌక్యప్రస్థము) మాగధప్రస్థమున నర్ధభాగమగును. అయ్యదియే (లౌకికప్రస్థము) రెండుకనీయ లౌక్య ప్రస్థములకు నాలుగునిష్కములు తగ్గియుండును. ఎట్లన రెండుదాక్షిణాత్య (కనీయ) లౌక్యప్రస్థములు నూరునిష్కములగును, సామాన్యలౌక్యప్రస్థమునకు తొంబదియారు నిష్కములు. కావున రెండు. కనీయలౌక్యప్రస్థములు

నాలుగునిష్కములధికముగ నొకసామాన్య లౌక్యప్రస్థమగును. అందుచే వీనిని సంస్పృష్టినందించి సరియైన మానమేర్పరచుటకు లౌక్యప్రస్థమునకు నాలుగు నిష్కముల చేర్చవలయును. అనగా మాగధప్రస్థమునకు సగముభాగము సామాన్యలౌక్యప్రస్థమును అందుకొంచెమెక్కువగ సగముభాగము కనీయలౌక్యప్రస్థమును అయియున్నవి. ఇట్లు కలిగిన స్వల్పభేదమును సవరించి వీనికి సంస్పృష్టిని కలుగజేయుటకు సామాన్యలౌక్య ప్రస్థమునకు నాలుగునిష్కముల జేర్చవలయును. ఇట్లు మూలానుసారియగు యర్థము కలుగునట్లు వైపద్యమునకు తాత్పర్యముగ నెఱుంగునది.

—॥ గజతురగాది చికిత్సకమానము తన్నిషేధము. ॥—

పరగలౌక్యంబు పదియారు పలములగును
అవియురెట్టింప మాగధం బనుచు తురగ ।
గజచికిత్సకమతమిది గణనజేయ
రెపుడు నరవైద్యు లామాన మెక్కుడగుట॥　　౨౦॥

తా॥ పదునారు పలములుచేరిన నొక లౌక్యప్రస్థమగును. ముప్పదిరెండు పలములైన నొకమాగధ ప్రస్థంబగునను నీమానము ఏనుగులు గుఱ్ఱములు మొదలగువాని చికిత్సల కుపయోగింపబడును. మనుజుల కీమానము పరిమితియందధికముగాన మనుష్యచికిత్సల కంగీకరింపరు.

—॥ ద్రవ్యభేదమునుబట్టి భోజనమతమున ప్రస్థమానములు. ॥—

సీ॥ పరగ ముప్పదిరెండు పలముల కుంచంబు
　　నీరకాంజిక మూత్ర నారికేళ ।
జల మస్తు లాజమితుల మూలఫలపుష్ప
　　దళచర్మదారుల దగు పదారు ।
లోష్ట మృత్పాషాణ లోహ గోమయ లవ
　　ణంబుల కాప్రకారంబె దనరు ।

ఘృతతైల మాక్షిక మితి కిరుబది పాల
కెసగు ముప్పది దధి కిరుబదైదు।
గుడమునకు సప్తదశకంబు గూడు నిష్క-
దశకమానంబు పలమగు శశి సితామృ।
గమద కుంకుమపూలకు జెముడుబాల
కొప్పు పలములు సార్ధ త్రయోదశములు॥ ౧౨॥

తా॥ నీరు, కాంజికము, మూత్రము, టెంకాయనీరు, మస్తువు (పెరుగునకు రెండుభాగముల యుదకముచేర్చి సిద్ధము చేయబడిన మజ్జిగ లేక పెరుగు మీాద తేట), పేలాలు వీనికొలతకు ముప్పదిరెండు పలముల పరిమాణముగల ప్రస్థము నుపయోగింపవలయును. దుంపలు, పండ్లు, పూవులు, ఆకులు, పట్టలు, కట్టెలు, మన్ను, రాయి, లోహములు, గోమయము, ఉప్పు, వీని మితియందు పదునారు పలముల మితిగల కుంచంబును; నేయి, నూనె, తేనెల మితికిరువది పలముల కుంచంబును; పాలకు ముప్పదిపలముల కుంచంబును; పెరుగున కిరువదియైదు పలములకుంచంబును; బెల్లమునకు పదునేడు పలముల కుంచంబును నుపయోగింపవలయును. బెల్లమును తూచునపుడు పదినిష్కముల పరిమితిగల పలము నుపయోగింప వలయునని ఆత్రేయాభిమతము; కర్పూరము, చక్కెర, కస్తూరి, కుంకుమపూవు, జెముడుపాలు వీనికొలతకు పదమూడున్నర పలముల పరిమాణముగల కుంచంబు నుపయోగింపవలయును. ఇదియంతయు భోజమతముగ దెలియుచున్నది.

—౹ కషాయ పంచకము. ౹—

క॥ క్షితి రసము లైదు పటువ
ర్జితమైన కషాయహేతు చిహ్నితములు స।
మ్మతమగా రసంబు కల్కము
శృతముగ్ శీతంబు ఫాంట మీానామములన్॥ ౧౩॥

తా॥ మధురము, అమ్లము, లవణము, కటువు, తిక్తము, కషాయము నను నీయారురసములలో లవణరసము దక్క తక్కిన యైదురసములుగల ద్రవ్యములు కషాయముల నుత్పత్తికారణములై యుండును. అట్టి కషాయము రస (స్వరస)ము, కల్కము, శృతము, శీతము, ఫాంటము, అని కల్పనాభేదముచే నైదువిధములుగ నుండును.

—॥ పంచవిధ కషాయంబుల గుణతారతమ్యము. ॥—

గీ॥ ఒకటికన్న నొకటి ప్రకటమైన గుణంబు
పూర్వ పూర్వవృద్ధి బొల్పవచ్చు।
సావధాన మానసాంబుజవై విను
దేవి తత్క్రమంబు దేటపరతు॥ ౨౮॥

తా॥ ఈ యైదువిధములగు కషాయములలో పూర్వపూర్వ ముత్తరోత్తరముకంటె నధికగుణయుక్తమై యుండును. వాని గుణభేదంబును వివరించెద. సావధానమనస్కవై వినుము. (అనగా ఫాంటమునకన్న శీతకషాయంబును. దానికంటె శృతకషాయంబును, దానికన్న కల్కకషాయంబును, అంతకన్న స్వరసకషాయంబును బలవత్తరములని భావము.)

—॥ కషాయంబుల పరస్పర గుణభేదవివరణము. ॥—

స్వరసకషాయ గుణము.

క॥ వాతమున నాతపంబున
ఖ్యాతిజెడక శక్తిగల్గి బలపూర్ణంబై।
ఖ్యాతిఁ ధృవసారంబుల
చేత రసకషాయ మమరు సేమంబగుచున్॥ ౨౯॥

తా॥ స్వరసమున నుపయోగింపబడు నౌషధములు గాలిచేగాని, యెండచేగాని స్థితిమారక మంచిశక్తియు బలమునుగల్గి స్థిరతయు సారమునుగలిగి

యుండుటచే రస (స్వరస) కషాయ మన్నిటికంటె నుత్తమగుణమై వెలయు చుండును.

—( కల్కకషాయ గుణము. )—

క॥ పవనా తపముల నింకిన
ద్రవము గలిగి శక్తిలేక దగు పేషణలా ।
ఘవమున స్వరసముకన్నన్
నవగుణహీనంబు కల్కనామం బలరున్॥ ౨౬॥

తా॥ ఇందుపయోగింపబడు ద్రవ్యము ఎండగాడ్పుల తాకుడువలన ద్రవ మింకిపోయి నూరుటచే లఘువై శక్తిలేక యుండుటచే కల్కము నూతనతా (క్రొత్తదగుట) గుణములేక స్వరసముకన్న అల్పగుణమై యుండును.

—( శృతకషాయ గుణము. )—

క॥ అసల సమర్థత నణగుట
నని లాతపములను సార మణగుటచే ప్రా ।
క్తన మగుటన్ సర్వాంగవి
హీనత శృతమగును కల్కహీనంబగుచున్॥ ౨౭॥

తా॥ ఓషధులుఅగ్ని సామర్థ్యముచే తపింపబడుటచేతను ఎండకును గాలికిని సారము హరించుటచేతను పాతవియగుటచేతను సర్వాంగోపయోగము లేకుండుటచేతను శృతము కల్కముకంటె నల్పగుణయుక్తమై యుండును.

—( శీతకషాయ గుణము. )—

ఉ॥ చల్లనినీళ్లతో మిగుల సంగతినొందుచు నల్పసారమై ।
దెల్లమిగా మరుత్తపనదీప్తినిపీడనహీనసత్వమై ।
బెల్లుగ గాచుటన్ రసము బెంచుటచే సకలాంగముల్ ప్రసం।
ధిల్లుటచేత శీతమగు దేజములేక శృతోనవీర్యమై॥ ౨౮॥

తా॥ శీతలజల సంపర్కమువలన సారరహితమై వాతాతపతాపపీడ వలన సత్వమునశించి నదిగ గనుబడుచుండుటచేతను రస (జల) మధికమగుట చేతను అవయవములన్నియు శిథిలము లగుటచేతను శీతము శృతముకంటె నల్పమగు శక్తిగలదై యుండును.

—॥ ఫాంటకషాయగుణము. ॥—

క॥ శీతము కన్నం దక్కువ
వాతాతపములను శక్తివదలుట సలిలో ।
పేత మగుట కాలము ని
ర్యాత మగుట జెల్లు ఫాంటరస మల్పంబై॥ ౫౯॥

తా॥ గాలి, ఎండ వీనివలన శక్తితగ్గుటచేతను జలము చేరుటచేతను జలములయందు కొంచెముకాలము మాత్రముండుటచేతను ఫాంటము శీతము కన్న నల్పబలంబై యుండును.

—॥ స్వరస - కల్కపరికల్పనములు. ॥—

సీ॥ అపుడు దెచ్చిన యౌషధాళి నూరుచు గోక
బిడిచిన స్వరసంబు పేరజెల్లు ।
రసము లేకున్న చూర్ణము జేసి నాల్గు వం
తులు నీరమునుబోసి గలగగాచి ।
పకభాగ మున్నచో స్వరసంబు వలెనుండు
సమభాగ జలములు సంఘటించి ।
ఒక రేయి బవలు బాయకయుంచి వడపోయ
స్వరస మానని మతాంతర హితంబు ।
స్వరసమునకు నాల్గుపలములు మధ్యమ
మాన మలరు కర్షమాన మగుచు ।

నోటనమల బడిన నూరినగాని క
ల్కంబు ద్రవంబగు బలత్రయంబు॥ ౩౦॥

తా॥ అప్పుడే త్రవ్వి తీసికొనివచ్చిన యోషధులనునూరి వస్త్రమున వడబోసిన నదియ స్వరస మనంబడును. ఆయోషధులు రసము లేనివైనచో చూర్ణము జేసి నాలుగుభాగముల నీళ్ళయందువేసి ఒకభాగమగునట్లు కాచిన నదియు స్వరసమగును. సమభాగమగు నీటియందాయోషధుల నొకరాత్రియు బగలును నుంచి వడపోసిన స్వరసమగునని యొకమతము. ఈ స్వరసములను మధ్యమబలులు నాల్గుపలముల ప్రమాణముగ గ్రహింపవలయును. ద్రవములను నోటయందువేసి నమలినను నీరుబోసి నూరినను కల్కమగును. మధ్యబలుల కుపయోగింపబడు దాని పరిమాణ మొక కర్షము. ఇందు చేర్చదగు ద్రవపదార్థములు మూడుపలములుగ నుండవలయును.

—॥ చూర్ణపరికల్పనము. ॥—

క॥ ఎండించిన యౌషధములు
ఖండింపుచు నూరి వస్త్రగాలితము సము।
ద్దండత గావించినచో
నుండునదియు చూర్ణనామ ముల్లసిలంగన్॥ ౩౧॥

తా॥ బాగుగ నెండిన యోషధులను ముక్కముక్కలుగ జేసి నూరి లేక దంచి వస్త్రగాలితముగ జేసిన నది చూర్ణమనబడును.

—॥ త్రిఫలానిర్ణయము. ॥—

క॥ మూడగు భాగంబులు సమ
కూడు హరీతకికి యూరుగుణములు జెల్లున్।
దాడికి ద్వాదశ భాగలు
గూడు న్నుశిరికకు క్రమముగున్ త్రిఫలలకున్॥ ౩౨॥

తా॥ మూడు కరక్కాయలును ఆరు తానికాయలును పండ్రెండు ఉశిరికకాయలును చేరిన కూటమి త్రిఫలము లనబడును. త్రిఫలాచూర్ణము మొదలైన యోగములయందు పైన చెప్పబడిన భాగములవరుసను చేర్చుకొన వలయునని కొందరి మతము.

—॥ చూర్ణకల్కములకు గుణభేదము కలుగమి. ॥—

క॥ సకలద్రవ్యము లందుఀ
ప్రకటితముగ గలియుచునికి బట్టుచుశుద్ధో ।
దకమున ద్రావుటచే నిం
చుక భేదము లేదు కల్కచూర్ణంబులకుఀ॥ 33॥

తా॥ కల్కముచేయుట కుపయోగింపబడు ద్రవ్యభాగమంతయు నీటియందు కలియుచుండుటచేతను ఇట్లే చూర్ణితమైన ద్రవ్యమంతయు నీటియందు కలిపి త్రాగబడుచుండుటచేతను చూర్ణమునకును కల్కమునకు భేదము లేదు.

—॥ శృతశీతఫాంట కషాయపరికల్పనము. ॥—

సీ॥ తగ కషాయంబు జేయగ పలద్రవ్యంబు
సలిలంబు గూర్చి ప్రస్థార్ధకంబు ।
పాదావశేషంబు బరగించి కాచిన
క్వాథ కషాయ పాక్య శృతములు।
దనర నిర్యూహ మొప్పను గషాయము బేర్లు
లలి యౌషధము ద్రొక్కి పలము బెట్టి ।
షట్పల జలములు సంధించి యొకరేయి
బోనిచ్చి ప్రొద్దున బుచ్చుకొనిన ।

నదియు శీతకషాయంబు నౌషధంబు
పలము జలము చతుష్పలంబులు దనర్చి।
యొప్పఁగను రెండుగడియలం దూరనిచ్చి
పుచ్చుకొనినను ఫాంటాఖ్య బొందునదియె॥ 3౮॥

తా॥ పలపరిమాణంబగు ద్రవ్యంబును అష్టప్రస్థము జలంబులను జేర్చి పాదపరిమాణము మిగులునట్లు కాచిన నది కషాయంబగును. క్వాథము, పాక్యము, శృతము, నిర్యూహము అనునవి కషాయనామములు. పలపరిమాణము ద్రవ్యమును మెత్తగద్రొక్కి ఆరుపలముల జలముల జేర్చి ఒకరాత్రి యుండ నిచ్చి వడబోసి ప్రొద్దున బుచ్చుకొనిన నది శీతకషాయమనబరగును. ఒకపల మౌషధమును నాలుగుపలముల జలములను జేర్చి రెండుగడియలూరనిచ్చిన నది ఫాంటమనబడును.

—॥ పానకషాయము. ॥—

గీ॥ ఔషధము నాలుగు పలంబు లందుకు సరి
జలము పానకషాయంబు జఠరదేశ।
కాలబలరోగవయసుల గాంచి మాత్ర
వరుసనిడదగు మాత్రవ్యవస్థలేదు॥ 3౯॥

తా॥ నాలుగు పలముల యౌషధమును దానికి సమానమగు జలంబును జేర్చిన నది పానకషాయంబగు నద్దానిని జీర్ణశక్తి, దేశము, కాలము, బలము, రోగము, వయసు వీనిని జూచి వైద్యుడు పరిమాణమును నిర్ణయింపవలయును. కాని నిశ్చితపరిమాణములేదు.

—॥ కషాయము జేయుపద్ధతి. ॥—

సీ॥ బలుకషాయ ద్రవ్యములు మెత్తగాద్రొక్కి
జెలువంపు తునకలు జేసిగాని।

మలయ ద్వాదశనిష్క మానంబుగా నీళ్ళ
　　గడగి గూనకు లోహకంకణంబు।
మెడగట్టి ద్విప్రస్థ మిడిజల మొకబట్ట
　　వాసెన గట్టుచు వహ్నినైన।
నాతపప్రభనైన నదిబెట్టి సాయంత్ర
　　మునబొగలేని నిప్పులను గొద్ది।
మంట నష్టావశిష్ట ప్రమాణముగను
గాచివడపోసి గిందిన క్వాథరసము।
భిషగనుజ్ఞను సేవింప బేర్మిసర్వ
రోగములమాన్పి యారోగ్య రూఢినిచ్చు॥　　3౬॥

తా॥ కషాయమునకు వలయు ద్రవ్యముల నన్నిటిని నలియగొట్టిగాని లేక చిన్నచిన్నముక్కలుగ జేసిగాని పండ్రెండు నిష్కముల పరిమాణముగల యాద్రవ్యములను పరిశుద్ధజలమున బాగుగగడిగి కషాయభాండమునకు మెడకు లోహకంకణమొకటి దగిల్చి యాభాండమున రెండు కనీయలొక్కప్రస్థముల జలముబోసి వస్త్రమునొకదానిని వాసెనగట్టి సూక్ష్మమగు నగ్నియందుగాని ఎండయందుగాని సాయంకాలముదనుక నుంచి సాయంకాలమున పొగలేని నిప్పులపై కొద్దిమంటియందు అష్టమభాగము మిగులునట్లుగాచి వడపోసి వైద్యుననుమతినిబొంది బుచ్చుకొనిన సర్వరోగములనుమాన్పి యారోగ్యమును రూఢిగనిచ్చును.

—॥ మతాంతరము. ॥—

ఉ॥ మెత్తగద్రొక్కి ద్రవ్యముల మెంపుగకుండను బెట్టి మూడు
　　జా। ల్లొత్తము శుద్ధనీరముల నూరగనిచ్చి క్రమక్రమా
　　గ్నియు। హత్తగ గాచి భాగమగునట్టి కషాయము

ద్రావనట్టిచో । బొత్తిగ రోగజాలములు బోవదనర్చు
నిరోగభావమున్॥ ౩౭॥

తా॥ కషాయద్రవ్యములను మెత్తగనలియగొట్టి భాండమునవైచి యథాపరిమితిగ శుద్ధజలముజేర్చి మూడుజాములూరనిచ్చి అగ్ని క్రమక్రమమున (దీపాగ్ని కమలాగ్ని మున్నగాగల వరుసను) సోకునట్లుగాచి కషాయమునకు పరిమితమగు భాగమేర్పడిన వెనుక నద్దానిని సేవించిన సమస్తరోగములును పూర్ణముగనశించి యారోగ్యముకలుగును.

— కషాయ పానవిధి. —

సీ॥ ప్రాఙ్ముఖంబొప్ప సంభ్రమమున గూర్చుండి
తన యిష్టదేవతోత్తముల దలచి ।
వైద్యాజ్ఞ నిక్వాథవరము సేవించి వా
మమున దత్పాత్ర వక్రముగ వైచి ।
సవ్యాశ్నైన భోజన మొనర్చిన వాని
బలె కొంత తడవు నిర్మలత నుండి ।
లాజ క్రముక నాగలతిక లవంగ క
ర్పూ రాబ్జకేసరములు భుజించి ।
యుమియ రుచిగల్గు గుడ మాక్షికములు ముద్గ
పృథుక శర్కరలను దినం బేర్మి సలిల ।
మోదక క్షీరతాంబూలములు రసాఢ్య
ఖాదనములైన సేవింప గల్గు రుచియు॥ ౩౮॥

తా॥ తూరుపుముఖంబున గూరుచుండి స్వేష్టదేవతలందలంచి వైద్యుల యాజ్ఞగాని కషాయశ్రేష్ఠమును సేవించి ఎడమవైపునగాని కుడిదిక్కునగాని

కషాయపాత్రమును బోరగిలవైచి భోజనమొనర్చిన వాడుండునట్లు కొంతసేపు (త్రాగబడిన కషాయము ఇముడునంతవరకు) నిశ్చింతమై గూర్చుండి యేలాలు గాని, పోకచెక్కగాని, తములపాకులుగాని, లవంగములుగాని, పచ్చకర్పూరముగాని, పద్మకింజల్కములుగాని నమలి యుమియుచుండిన రుచిగల్గును. మఱియు బెల్లము, తేనె, పెసలు, పృథుకములు (అటుకులు), పంచదార, జలము, మోదకములు (లడ్డులు), పాలు, తాంబూలము, పులుపువస్తువులు వీనిలో దేనినైన భక్షించిన రుచిగల్గును.

ఇచ్చట « అతల్పస్థశ్శుచిస్త్యక్త నిద్రాఘ్రాణేక్షణః పిబేత్ » అనుటచే పడకనుండి దిగి (పాదప్రక్షాలనాదులచే) పరిశుద్ధుడై నిద్దురమాని ఔషధమును మూర్కొనక కంటితో చూడక త్రాగవలయునను విశేషము సంస్కృతమున నగుపడుచున్నది. మరియు « పానీయమోదనంక్షీరం తాంబూలంచామ్లకోరసః । పృథుకంముద్గసూపంచ శర్కరాగుడమాక్షికమ్ । ఖాదనంపానకంనేష్టం క్వాథేపీతేన్నృణాంపరమ్ । తృషిగండూషయేత్తోయం పానక్వాథేష్వయంక్రమః » కషాయము త్రాగిన వెనుక నీటిని, అన్నమును, పాలను, తాంబూలమును, పులుపగు వస్తువులను, అటుకులను, పెసరపప్పును, పంచదారను, బెల్లమును, తేనెను, భక్ష్యములను (లడ్డు మొదలగునవి), పానకములను (ద్రవరూపముగ త్రాగుట కుపయోగించునట్లు సిద్ధపరుపబడిన పదార్థములు) భుజింపరాదు. దప్పికలిగినచో నీటిని పుక్కిలించి యుమియవలయునని యిట్లు నిషేధము సంస్కృతమున కనుబడుచున్నది. ఇచ్చట "గుడమాక్షికములుముద్గ । పృథుకశర్కరలనుదినంబేర్మిసలిల। మోదకక్షీర తాంబూలములురసామ్లు। ఖాదనములైన సేవింపగల్గురుచియు॥" అని వ్యతిరేకముగ వ్రాయబడియున్నది, ౧ సంస్కృతమునందు విభాగమే గ్రాహ్యముగ గన్పట్టును.

---

౧ ఈవిషయమున మాచే సంపాదింపబడిన 9 ప్రతులలో (క-ఖ) ప్రతులయందు "లాజాక్రముకఖండంవా యద్వానాగలతాదళమ్ । రుచ్యర్థం చర్వయేత్పీతే స్నాన్యత్సేవేతకించన" అని మాత్రముచెప్పి భక్షణానర్హములు

—॥ వాతాది గతులయం దుపయోగింపబడు కషాయపుస్థితి. ॥—

గీ॥ వాతమున వేడి ద్రావంగవలయు జల్ల
నదియు పిత్తమునను యించుకంత వేడి ।
శ్లేష్మమున పాళముగ ద్వంద్వ చిన్నెలందు
తరుచు వేడియె సన్నిపాతముల నొప్పు॥ ౩౯॥

తా॥ వాతరోగములయందు వేడిగను పిత్తరోగములయందు చల్లగను శ్లేష్మరోగములయందు కొంచెముష్ణముగను ద్వంద్వరోగములయందు దాని దాని ననుసరించియు కషాయపానము జేయవలయును. సంధిరోగమున నుష్ణ కషాయమునే సేవింపవలయును.

---

చూపబడలేదు. (గ-ఘ) ప్రతులయందు త్రైవిధముననే భక్షణార్హములజెప్పి యనంతరము "పానీయమోదనంక్షీరం తాంబూలంచామ్లకోరసః । ఖాదనం పానకంస్నేహం క్వాథేపీతేన్నృణాంపరమ్ । తృషిగండూషయేత్తోయం పానక్వా థేప్వయంక్రమః" అని కొన్ని పదార్థములు నిషేధింపబడినవి. (జ) ప్రతి యందు "లాజాశ్చక్రముకఖండంవా యద్వానాగలతాదళమ్ । వరాళందీప్య కర్పూరం లవంగంపద్మకేసరమ్ । రుచ్యర్థంచర్వయేత్పీతే న్నాన్యత్సేవేత కించన,........పానీయంకోదకంక్షీరం తాబూలంచామ్లకోరసః । పృథు కంముద్గసూపంచ శర్కరాగుడమాక్షికమ్ భావనం..................అని విశేషములుచేర్చి (గ-ఘ) ప్రతులయందలివలెనే కనుబడుచున్నది. (చ) ప్రతి యందు "పృథుకంముద్గసూపంచ" అను మొదలగు నిషేధములు లేవు. త క్కిన భాగమంతయు (జ) ప్రతియందువలెనే కలదు. (ఛ) ప్రతియందు "వరాళదీప్యకర్పూరం" అనుమొదలగు పాదము మతాంతరముగ గనుపరు పబడినవి. "పృథుకంముద్గసూపంచ" అను నిషేధమునందలి భాగములేదు. తక్కినదంతయు (జ) ప్రతియందు వలెనే కనుపరచబడినది (జ-ఝ) ప్రతుల యందీభాగము ఖిలమైనది.

—॥ ప్రాతస్సంధ్యల బుచ్చుకొనదగు కషాయ పరిమితి. ॥—

క॥ కొంచెము దోషము లందుల
నంచితము ప్రభాతమందు నర్ధప్రస్మృతం ।
బెంచగ నిశి ప్రస్మృతంబే
కొంచక దగు ద్రావ దోషకూటముకతనఀ॥ ౪౦॥

తా॥ ఉదయకాలమున దోషములు కొంచెముగ నుండును కావున నపు డర్ధప్రస్మృతము పరిమాణముగల కషాయము బుచ్చుకొనవలయును. రాత్రి యందు దోషము కూటముగ జేరియుండును గావున నప్పుడు ప్రస్మృతపరిమిత మగు నౌషధమును బుచ్చుకొనవలయును.

—॥ శమనశోధనౌషధముల సేవించుటకు కాలము. ॥—

క॥ శమన ద్రవ్యము లెల్లఀ
కొమరారును రేయియొసగ గొనబమరు ప్రభా
తమునఀ శోధనమున సా
రముబోసి ద్రవ్యమొసగ రాణింపు నెరిఀ॥ ౪౧॥

తా॥ రాత్రులయందు శమనము జేయు నౌషధముల నిచ్చిన గుణకర మగును. ఉదయకాలమున బలమైన శోధనౌషధము నుపయోగించిన కార్య కరమై ప్రకాశించును.

—॥ రాత్రుల కషాయముల బుచ్చుకొనుటకు తగుసమయము. ॥—

క॥ ఎనిమిది గడియల యెడనో
పును గుణము కషాయమొసగ బోంచేసిన వె।
న్కను మూడుగడియలకు నై
ననుగాని విభావరిఀ గుణక్రమ మలరుఀ॥ ౪౨॥

తా॥ రాత్రికాలమున నెనిమిదిగడియల వేళయందైనను భుజించిన వెనుక మూడుగడియలైనతరువాతనైనను కషాయము నిచ్చినచో గుణము కలుగును. ఇచ్చట "బోంచేసిన" యనుచోట "భుజియించిన" యని యుండుట యుక్తము.

చ॥ పొలుపుగ వాతరోగముల భుక్తికిముందర ద్రావపైత్యమం।
దలిదగు భోజనాంతరము నందు క్రమంబున భోజనాంతమం।
దలరగ భోజనంబునకు నాదినిగానియు జీర్ణమైనవే।
ళలనయినం గుణంబొదవు ద్రావిన నిక్కషాయశ్రవంబులన్॥

తా॥ కషాయంబుల వాతరోగములయందు భోజనమునకు పూర్వమందును పైత్యరోగములయందు భోజన మధ్యంబునను (ఒకసారిభుజించి వెనుక తిరిగి భుజించవలయు కాలంబునకు నడుమననుట) కఫరోగములయందు భోజనాంతమందును సేవింపవలయును. కషాయమెప్పుడు పుచ్చుకొనినను భోజనాదినిగాని భుజించిన యాహారము జీర్ణమైనవెనుకగాని పుచ్చుకొనిన గుణము నిచ్చును.

—దోషభేదమున ప్రతివాపపరిమాణ భేదము.—

ఉ॥ ప్రొద్దునదిన్న యౌషధము బుచ్చుకొనందగు రాత్రివేళలన్।
వద్దికవాతమందు ప్రతివాపము శాణము పైత్యమందునన్।
ముద్దగు నిష్కమెత్తు కఫమున్ గలచోటను రెండుశాణముల్।
దిద్దినచోట రోగముల ద్రుంపసమర్థత తేజరిల్లెడిన్॥ ౭౭॥

తా॥ ప్రాతఃకాలమున సేవించిన యౌషధములను రాత్రియందు తిరిగి పుచ్చుకొనవలయును. వాతరోగమందు ప్రతివాపము (కషాయంబులయందు చేర్చదగు చూర్ణాదులు) శాణప్రమాణమును పైత్యరోగమందు నిష్కప్రమాణమును కఫరోగమునందు రెండుశాణముల పరిమాణమును ప్రయోగించిన రోగముల హరింప సమర్థమైయుండును.

—॥ శాకాదుల పాకము. ॥—

గీ॥ శాకసర్పి స్తైలోత్థ కషాయ జలము
లివియు మొదలైన ద్రవ్యంబు లెనయపాక ।
మొందు వెనుకను మరలియు నుడుకబెట్ట
విషముతోడ సమానమై విశదపడును॥ ౭౫॥

తా॥ కూరలు, ఘృతములు (సారస్వతాదులు), తైలములు, కషాయములు, జలము, ఇవి యొకసారి పాకముజేసి తిరిగియు పాకముజేసిన విషముతో సమానములగును.

—॥ కషాయము ద్రాగుటకు పాత్రములు. ॥—

గీ॥ పవనమున కంచుపాత్ర కఫంబునకును
తామ్రమగు హేమపాత్ర పైత్యంబునకును ।
అమరు ద్వంద్వంబునకు నాయసము దలిర్ప
సన్నిపాతంబులకు వెండిగిన్నె గూర్ప॥ ౭౬॥

తా॥ వాతరోగంబున కంచుగిన్నెయు శ్లేష్మరోగంబున రాగిగిన్నెయు పైత్యరోగమున బంగరుగిన్నెయు ద్వంద్వజాతుల లోహపాత్రయు సన్నిపాతరోగముల వెండిగిన్నెయు కషాయపానమున కుపయోగింపదగినవి.

—॥ పానకక్వాథాదులయందు ప్రతివాపచూర్ణాదులకు ప్రమాణభేదము. ॥—

సీ॥ ప్రతివాప చూర్ణంబు పరగు పానకషా
యమున షోడశాంశంబు బెనుపవచ్చు ।
శాణంబు దగు వాతసంకటమున కర
శాణంబు పైత్యంబు సంఘటించు ।
శాణద్వయంబు శ్లేష్మంబున చతురంశ

జ్వరమున గుల్మకోదరములందు ।
స్నేహాదు లష్టాంశ జెల్లు వాతమునకు
పదియార వంశంబు పైత్యమునకు ।
సష్టమాంశంబు కఫమున కగు చతుర్థ
భాగమగు తేనె నిష్కంబు పవనమునకు ।
పైత్యమున శాణమెత్తు పిప్పళ్లపొడుము
సైంధవం బర్ధమొప్పు శ్లేష్మంబునకును॥ ౪౭॥

తా॥ పానకషాయంబుల ప్రతివాపము చేయదగిన చూర్ణంబులు కషాయంబున పదియారవభాగముగ నుండవలయును. వాతప్రకోపంబున నాచూర్ణంబు శాణపరిమితంబును పైత్యాధిక్యమున నిష్కపరిమితంబును కఫవిస్తరమున శాణద్వయపరిమాణంబును జేర్చదగును. జ్వరములయందు కషాయమున చేర్చబడు స్నేహచూర్ణాదులు కషాయమునకు నాలుగవభాగముగను గుల్మోదరములయందు కషాయమున నెనిమిదవభాగముగను నుండవలయును. మరియు వాతప్రకోపమున నుపయోగింపబడు కషాయములయందు కషాయమున పదునారవభాగముగను పిత్తప్రకోపమున కషాయమున నెనిమిదవభాగముగను కఫప్రకోపమున కషాయమున నాలవభాగముగను స్నేహచూర్ణాదు లుండవలయును. వాతప్రకోపమున నుపయోగింపబడు కషాయంబులయందు చేర్చు తేనె నిష్కపరిమితంబుగను పిత్తాధిక్యమున కషాయమునం దుపయోగింపబడు పిప్పలిచూర్ణము శాణపరిమితముగను కఫోద్రేకమున కషాయములయం దుపయోగింపబడు లవణము అర్ధశాణపరిమితముగను నుండవలయును.

—౹ కషాయమున గలుపదగు తేనెపరిమితి. ౹—

క॥ మారుత పైత్యకఫంబుల
కారయ మాక్షికముషోడ శాష్టచతుర్థాం ।

శాహూఢిదగు కషాయము
నారంభము సలిపి ద్రావు నవసరమందున్॥ ౮౮॥

తా॥ కషాయంబును జేసి పుచ్చుకొను సమయమున నందు జేర్పవలసిన తేనె వాతంబున పదునారవభాగముగను పిత్తంబున నెనిమిదవ భాగంబుగను కఫంబున నాలవభాగంబుగను నుండవలయును.

—॥ శర్కరపరిమితి. ॥—

క॥ చతురష్ట షోడశాంశా
యతమగుశర్కర కషాయమందునిచినమా।
రుతపైత్య శ్లేష్మముల నా
హాతిజేసి ఘటించు నెప్పుడారోగ్యములన్॥ ౮౯॥

తా॥ శర్కరను కషాయంబుల జేర్చునపుడు నాలవభాగమును జేర్చిన వాతంబును యెనిమిదవభాగంబును జేర్చిన పిత్తంబును పదునారవభాగంబును జేర్చిన శ్లేష్మంబును హరించి యారోగ్యము నొసంగును.

—॥ కషాయపానమునకు కాలనియమము. ॥—

క॥ పగలైన రాత్రియైనం
దగును కషాయంబు ద్రావ దనరును గుణముల్।
దుగయామం బునకైనన్
దుగదుగయామంబుకైన దోషము లేకన్॥ ౯౦॥

తా॥ రాత్రియైనను పగలైనను కషాయభేదమును బట్టి రెండుయామములకుగాని నాలుగుయామములకుగాని యొకసారి పుచ్చుకొనిన గుణకరమగును. ఇది భాలుకి మతము.

—॥ భోజమతమున కషాయభేదములు. ॥—

సీ॥ పదునాల్గు భేదముల్ పాన గండూష పా
నీయ సేకా శ్చ్యోత నాయత్రవ।

ణాననప్రక్షాళ నాభ్యుష్ణజల వస్తి
వాంతి రేక స్నానవారి పేయ।
స్నేహంబులన... ... ... ...

తా॥ కషాయంబులు పానము, గండూషము, పానీయము, సేకము, ఆశ్చ్యోతనము, వ్రణప్రక్షాళనము, ఆననక్షాళనము, అభ్యుష్ణజలము, వస్తి, వాంతి, విరేకము, స్నానవారి, పేయము, స్నేహమునని పదునాలుగు విధముల నుండును.

—( పానకషాయవిధి. )—

... ... ...నందుజెల్లు పానము చతు
ర్వింశతి పలములు వెలయు జలము।
పలము ద్రవ్యంబష్టభాగావశేషంబు
గాచిన నదియె త్వక్పత్రమూల।
సారమష్టావశిష్టంబు సలిపి యొక్క-
దినముగాచిన పాకంబు నెనయు......

తా॥ వానిలో పానకషాయంబునకు నిరువది నాలుగుపలముల యుదకమున నొకపలము ద్రవ్యములవైచి యెనిమిదవభాగము మిగులునట్లు కాచవలయును. అట్లు కాచబడిన పట్టలు, ఆకులు, దుంపలు మొదలగువాని సారమును ఒకదినమంతయు గాచిన పాకము జెందును. ఔషధముగ త్రాగుట కుపయోగింపబడు కషాయము పానకషాయమని దెలియందగు.

—( గండూష కషాయవిధి. )—

... ... ... ... ...నాల్గు।
గుణములుగ ద్రవ్యమున నీళ్లు గూర్చి పంచ
మాంశ శేషింప గండూష మనగ నొప్పు॥ ౫౧॥

తా॥ కషాయద్రవ్య పరిమాణంబునకు నాలుగురెట్లు జలములబోసి యైదవభాగము మిగులునట్లుకాచినసది గండూషకషాయమగును. తాలురోగాదులయందు పుక్కిలించుట కుపయోగింపబడు కషాయము గండూషకషాయమని యాయుర్వేదమున ప్రసిద్ధము.

—॥ పానీయకషాయవిధి. ॥—

క॥ పానీయ మనఁగ జెల్లున్
బూనిక ద్రవ్యంబు కర్షమున్ బ్రస్థంబున్ ।
పానీయములను గూరిచి
మానుగ గాచంగ నర్ధభాగము మిగులన్॥ ౫౨॥

తా॥ ప్రస్థపరిమితజలంబున కర్షపరిమితంబగు కషాయద్రవ్యములవైచి సగముభాగము మిగులునట్లుగాచిన పానీయకషాయమగును. దప్పిని తగ్గించుటకు జలములకు బదులుగ నుపయోగింపబడు కషాయము పానీయకషాయమని యభిమతము.

—॥ సేకకషాయవిధి. ॥—

క॥ మేలగు ద్రవ్యంబునకును
నాలుగు భాగములు జీవనము గూర్చుచునుఁ ।
నాలవభాగము మిగులగ
నోలింగాచంగ సేక మొప్పగునదియే॥ ౫౩॥

తా॥ కషాయద్రవ్యంబునకు నాలుగుగుణముల జలంబుజేర్చి నాల్గవభాగము మిగులునట్లుగాచిన నదియు సేకకషాయమనబడును. అంగవేదనాదుల శమింపజేయుటకగు సేచనమున నుపయోగింపబడు కషాయము సేకకషాయముగ పరిగణితము. యీ కషాయంబున వేదనాదులను శమింపంజేయునట్టి ద్రవ్యముల గూర్పదగును.

—॥ ఆశ్చ్యోతన కషాయవిధి. ॥—

క॥ ఎనిమిది గుణములు జలములు
దనరగ నొకపలము మంచిద్రవ్యము షడ్భా।
గిని శేష మొదవగను గా
చిన నాశ్చ్యోతన కషాయచిహ్నిత మలరుఙ్॥ ౧౪॥

తా॥ ఒకపలము పరిమాణముగల యౌషధద్రవ్యముల నెనిమిదిరెట్లు జలమునవైచి ఆరవభాగము మిగులునట్లు గాచిన నది యాశ్చ్యోతన కషాయమగును. (నేత్రవేదనోపశమనార్థమగు కషాయము ఆశ్చ్యోతనకషాయ మనబడును.)

—॥ వ్రణక్షాళన కషాయము. ॥—

గీ॥ మొనసి ద్రవ్యమునకు మూడుభాగలు నీళ్లు
గలయ ద్వాదశాంశకంబు మిగుల।
చిక్క గాచుచోట చెలగు వ్రణక్షాళ
నం బనంగ సద్గుణంబు జెందు॥ ౧౫॥

తా॥ ద్రవ్యపరిమితికి మూడురెట్లుదకముబోసి పండ్రెండవభాగము మిగులునట్లు గాచిన నయ్యది వ్రణక్షాళన కషాయమగును. వ్రణాదులను కడుగుట కుపయోగింపబడు కషాయము వ్రణక్షాలన కషాయమనబడును.

—॥ ఆననక్షాలన కషాయము. ॥—

క॥ ఇమ్ముగ నెనిమిది భాగలు
సమ్మతముగ ద్రవ్యమునకు సల్పుచు నలరం।
దొమ్మిదవ భాగ మిగులగ
నెమ్ము ముఖక్షాళనాఖ్య నొందుచు గుణమై॥ ౧౬॥

తా॥ కషాయద్రవ్యముల కెనిమిదిరెట్లు యుదకమును జేర్చి అందు తొమ్మిదవభాగము మిగులునట్లు గాచిన నదియ ముఖక్షాళన కషాయ మనబడును.

వాపు మొదలగు వ్యాధులయందు ముఖమును కడుగుట కుపయోగింపబడు కషాయము ముఖక్షాలన కషాయమని యెరుంగునది.

—॥ అభ్యుష్ణజలకషాయము. ॥—

క॥ విమలమగు ద్రవ్యములకున్
అమరగ సమమానజలము లలరించి త్రిభా।
గము శేషింపగ గాచిన
నమలత నుష్ణాధికాఖ్య నందగ జెల్లున్॥　　౫౮॥

తా॥ స్వచ్ఛములగు కషాయద్రవ్యములకు సమముగ నుదకముల జేర్చి మూడవభాగము మిగులునట్లు గాచిన నదియ అభ్యుష్ణజలకషాయమగును. స్వేదనాదులకై యుపయోగింపబడు కషాయము అభ్యుష్ణజలకషాయ మనబడును.

—॥ వస్తికషాయవిధి. ॥—

క॥ వస్తికషాయమునకు ప్ర
శస్తంబగు నష్టభాగజలములు దగ వి।
న్యస్తము జేయుచు నేడవ
వ్యస్తపుభాగంబు మిగిలి వరలగ గాచన్॥　　౫౯॥

తా॥ కషాయద్రవ్యమున కెనిమిదిభాగముల యుదకముబోసి అందేడవ భాగము మిగులునటులగాచిన నది వస్తికషాయమనం బడును. ఆస్థాపనాది వస్తికర్మముల కుపయోగింపబడు కషాయము వస్తికషాయముగ శాస్త్రవేత్తల యభిమతము.

—॥ వమనకషాయవిధి. ॥—

క॥ త్రిగుణంబుగాగ సలిలము
దగగూర్చుచు చిక్కగాచి తద్దయు సగమున్।
మిగిలిన చోటను ఖ్యాతం
బగు వమనకషాయసంజ్ఞ నలరారు భువిన్॥　　౬౦॥

తా॥ కషాయద్రవ్యములకు మూడురెట్లుదకముబోసి సగముభాగము మిగులునటుల గాచిన నయ్యది వమనకషాయమనంబడు. వమనమున కుప యోగింపబడు కషాయము వమనకషాయము.

—॥ రేకకషాయవిధి. ॥—

క॥ ఎనిమిది భాగలు సలిలం
బెనయగ రచియించి గాచి యింపుగ నష్టాం ।
శను డింప నమోఘ విరే
చన వారికషాయ సంజ్ఞసంగతి దనరున్॥ ౬౦॥

తా॥ ద్రవ్యంబుల కెనిమిదిరెట్లుదకముబోసి యెనిమిదవభాగము మిగులునట్లు గాచిన నయ్యది రేకకషాయ మనబడును. ఇది విరేచనమున కుపయోగింపబడును.

—॥ స్నానకషాయవిధి. ॥—

క॥ అరువది నాలుగు గుణములు
నిరవుగ సలిలంబుగూర్చి హెచ్చుగ గాచన్ ।
బరువడి సగంబు మిగిలిన
నెరి స్నానకషాయ చిహ్ననిర్ణయ మెసగున్॥ ౬౧॥

తా॥ ద్రవ్యంబుల కరువదినాలుగురెట్ల యుదకముబోసి సగము మిగులునట్లు బాగుగకాచిన నయ్యది స్నానకషాయ మనంబడును. స్నానంబున కిది యుపయోగింపబడును.

—॥ పేయకషాయవిధి. ॥—

గీ॥ గుణము లరుబదినాలుగు గూర్చిజలము
చిక్క నష్టావశిష్టంబు చిక్కగాచ ।
పేయ మనుపేర ప్రఖ్యాతి పేర్మిజెందు
నవియు పదునాల్గు భోజనసమీరితములు॥ ౬౨॥

తా॥ యవాగూద్రవ్యంబుల కరుబదినాలుగురెట్లు జలములఁజేర్చి యెని మిదవభాగము మిగులునట్లు కాచిన నయ్యది పేయకషాయంబగు. పేయా దులయందు జేర్పదగిన కషాయము పేయకషాయ మనంబడు.

—( స్నేహకషాయవిధి. )—

గీ॥ సేకసమకృత్యయుక్తమై స్నేహ మొప్పు
కతన పాకంబు తోడుత గల్పుకున్న ।
రహిదగు చతుర్దశ ప్రకారంబు లెల్ల
దేజరిలు శాస్త్రపద్ధత్యుదీరితములు॥ ౬౩॥

తా॥ స్నేహకషాయవిధియు సేకకషాయవిధి ననుసరించియుండును. ఇదియును కషాయపాకంబులం దొకటిగ జేర్చిన కషాయములు పదునాలుగు విధములనుండును. స్నేహపాకముల కుపయోగింపబడు కషాయము స్నేహ కషాయముగ నెన్నుదురు.

—( చరకమతమున కషాయభేదములు తద్విధులు. )—

సీ॥ దగు సేకమునకు నర్ధప్రమాణము గాచ
స్నేహంబునకు పాదశేష మమరు ।
నలరు పానకషాయమందున నష్టాంశ
ముల వ్రణమున షోడశాంశకంబు ।
ఐదవభాగ మాస్యప్రక్షాళనమునకు
షష్ఠాంశ గండూషసారమునకు ।
వస్తికషాయము వరలు ద్వాదశభాగ
మరయ సప్తవిధంబులనుచు చరక ।
వర్యసమ్మతమిదియగు వరుస దేశ
కాలశక్తిప్రయోగ తత్క్రియము లెరిగి ।

సకలభేషజశాస్త్ర విజ్ఞాననిధులు
బుధులు యోజింపవలయు సీక్వథితరసము॥ ౬౪॥

తా॥ సగముభాగము గాచ సేకకషాయంబును నాలుగవభాగముగ గాచ స్నేహకషాయంబును ఎనిమిదవభాగముగ గాచ పానకషాయముగను పదునారవభాగముగ గాచ వ్రణక్షాలనకషాయంబుగను అయిదవభాగముగ గాచ ఆననక్షాలనకషాయముగను ఆరవభాగముగ గాచ గండూషకషాయము గను పంద్రెండవభాగముగ గాచ వస్తికషాయంబుగను నగును. ఇట్లు కషాయంబు లేడువిధంబులనుండు ననిచరకాచార్యుల మతము. ఈవిధానంబు లన్నియు దేశము, కాలము, శక్తి, ప్రయోగము, తత్క్రియను వీనినన్నిటి నెరింగి వైద్యశాస్త్రజ్ఞులు నిశ్చయించుకొనవలయును.

సంస్కృతమున నైదవభాగము శేషమాశ్చ్యోతనకషాయమునకు జెప్ప బడియుండ నిచ్చట నాస్యక్షాలన కషాయమునకది చెప్పబడినది. వస్తికషాయమున కచ్చట ముప్పదిరెండవభాగము మిగులు చెప్పబడియుండ నిచ్చట పంద్రెండవభాగము మిగులు చెప్పబడినది. ఇట్లీవిషయములలో ఇచ్చట భేదము కనుబడుచున్నది.

## కషాయపాకము.

సీ॥ కొమ్మలు త్రోళ్లు మూకులు వేళ్లుమొదలైన
సకలాంగములు శుష్కములుజేసి।
ఖండించి వెసనీళ్ల గడుగుచు తామ్రకుం
భమునైన నాయస పాత్రనైన।
మృద్భాండమునగాని మెడలోహవలయంబు
గట్టి మృద్గోమయకముల నడుగు।
తగ మెత్తి యెక్కువ తప్తము గాకుండ
కుండనిండ జలంబు కొమరగూర్చి।

కఠినమధ్యమమృదుద్రవ్యగరిమలెరిగి
తద్దయును జేర్చి మానంబు దప్పకుండ।
మందమధ్యమగాఢాగ్ని మహిమవలన।
గాచిన కషాయ రసము పాకము దనర్చు॥          ౬౫॥

తా॥ కొమ్మలు, పట్టలు, చెట్లు, వేళ్లు మొదలైన ఓషధుల యవయవ ములన్నిటిని బాగుగ నెండబెట్టి ముక్కలుగ జేసి శుభ్రోదకముల గడిగి రాగి సంబంధమైనదిగాని యినుము సంబంధమైనదిగాని మృత్సంబంధమైనదిగాని యగు పాత్రమునకు మెడకు లోహకంకణంబుదగిల్చి అధికముగ తాపము కలుగ కుండ ఆపాత్రమున కడుగున మంటితోగాని పేడతోగాని మెత్తి భాండము నిండుగజలముల జేర్చి మృదుమధ్యకఠినవిభాగము ననుసరించి యథామానముగ కషాయద్రవ్యముల నందు జేర్చి మందము మధ్యము గాఢమునను విభాగమునను సరించి అగ్నియందు గాచిన కషాయము పాకమునందును.

—॥ కషాయపరిమితి జెప్పనప్పటి పద్ధతి. ॥—

కృష్ణాత్రేయమతము.

సీ॥ మానములు దెల్పనట్టిచో మహితముగను
షోడశగుణోదకంబు చేకూర్చిపాద।
శేషముగ చిక్కగాగాచి సేవజేయ
రోగములద్రుంచి మంచి యారోగ్యమొదవు॥          ౬౬॥

తా॥ కషాయ ద్రవ్యములయొక్కగాని ద్రవముయొక్కగాని పరి మాణమును శాస్త్రకారుడు చెప్పనపు డిష్టపరిమాణయుక్తముగ ద్రవ్యం బునకు పదునారుభాగములు జలములు జేర్చి నాలుగవభాగము మిగులునట్లు బాగుగకాచి సేవించిన రోగంబుల హరించును.

—॥ జలభిన్నములగు కషాయద్రవముల యుపయోగము. ॥—

సీ॥ మస్తు మూత్ర పయ స్సురా మండ తక్ర
కాంజి కామ్లరసంబులు క్వాథమందు।

షోడశగుణంబు గాగ చేకూడి పాద
శేషముగ గాచ సద్గుణ స్థితిదనర్చు॥ ౬౭॥

తా॥ జలముకంటె భిన్నములగుమస్తువు, మూత్రము. పాలు, సుర, మండము, (పదునాలుగురెట్లు జలమున నొకపలము బియ్యము మొదలగునవి బోసి కాచినజావ), తక్రము (పెరుగున నాలుగవపాలు జలముచేర్చి సిద్ధముచేయబడిన మజ్జిగ), కాంజికామ్లము, మాంసరసము, ఇవి కషాయంబుల నుపయోగింపవలసె నేని వీనినిగూడ జలమువలెనే ద్రవ్యమునకు పదునారుభాగములుచేర్చి నాల్గవభాగము మిగుల్చుకొనిన మంచి గుణమునిచ్చును.

"క్షీరమస్త్వారనాళానాం పాకోనాస్తి వినాంభసా। తస్మాద్వీర్యం వియుంజేత తోయందద్యాచ్చతుర్గుణమ్॥" అనగా పాలు మస్తువు (పెరుగు మీద తేటనీరు) ఆరనాళములు వీనితో జలముచేర్చనిచో పాకము కలుగదు. కావున వీనిని కషాయములయందు చేర్చునపుడు ద్రవ్యమునకు నాలుగురెట్లుదకము జేర్చి వానియందు క్షీరాదులను యథాపరిమితములుగ జేర్చిన వీర్యము కలుగును. అని సంస్కృతమున వైద్యము విషయమున విశేషముకలదు.

—( తైలాదుల కుపయోగింపబడు కషాయము. )—

క॥ పాయక తైలాదులకు క
షాయము గూర్పంగ ద్రవ్య సంతతి సమముం।
జేయుచు షోడశగుణపా
నీయము సంఘటనజేయ నియతగుణంబే॥ ౬౮॥

తా॥ తైలములు మొదలగువానియందు జేర్చ నుద్దేశింపబడిన కషాయమును గాచునపుడు తైలమున నీకషాయముమాత్రమే చేర్చబడు నేని తైలమునకు సమ పరిమాణముగు ద్రవ్యసమూహమునకు పదునారు భాగము లుదకముబోసి పైచెప్పబడిన విధముననే కషాయము దింపవలయును.

సీ॥ అదిగాక తైలము లన్యద్రవంబులు
గూర్చుచో మార్దవ క్రూరతతుల।
నెరిగి ప్రయోగింప నెసగు క్వాథద్రవ్య
తతి స్నేహమునకు తుల్యత బరపక।
ద్విగుణంబుగాని పొందిక చతుర్గుణమైన
గూర్చి చక్కగగాచ గుణముగల్గు।

తా॥ తైలములయందు కషాయములేగాక యితరములగు క్షీరాదిద్రవములుగూడ చేర్చబడునేని కషాయద్రవ్యములను స్నేహమునకు సమముగ నుపయోగింపగూడదు. ఆద్రవ్యములయొక్క మృదుత్వకఠినత్వములను తెలిసికొని దానికి తగునట్లు రెట్టింపుగాని నాలుగురెట్లుగాని చేర్చవలయును.

—॥ సుశ్రుతాచార్యమతమున స్నేహక్వాథము ॥—

మరి సుశ్రుతాచార్యమతము క్వాథద్రవ్య
మున కష్టగుణజలంబులు ఘటించి।
చెలగు ద్రవ్యము ద్విగుణంబు స్నేహమునకు
నాలుగవభాగ శేషింప నయముగాచ।

తా॥ స్నేహంబుల జేర్చుకషాయంబులను స్నేహపరిమాణమునకు ద్విగుణమగు కషాయద్రవ్యమునకు నెనిమిదిరెట్లు యుదకముబోసి నాలుగవభాగము మిగులునటుల గాచవలయునని సుశ్రుతాచార్యుల యభిప్రాయము.

—॥ రవిగుప్తమతమున స్నేహక్వాథకల్పనము. ॥—

ద్రవ్యమునకు చతుర్గుణోదకము పాద
శేషముగ గాచ నిదియొక్క సిద్ధమతము॥ ౬౯॥

తా॥ క్వాథద్రవ్యపరిమితికి నాలుగుభాగముల నీటిని జేర్చి నాల్గవభాగము మిగులునట్లు గాచ దగునను నిది యొకసిద్ధుని మతము.

—॥ ఆర్ద్రప్రయోగము. ॥—

గీ॥ శుష్కములు దెల్పలేకున్నచోట నార్ద్ర
కంబు లినుమడి యోజింప గల్గుగుణము।

తా॥ స్నేహకషాయంబులయందు శుష్కద్రవ్యముల నుపయోగింప విధింపబడినపుడా శుష్కములు దొరకకుండు నేని యార్ద్రములగు నాద్రవ్యముల ద్విగుణముగ జేర్చ గుణము గల్గును.

—॥ త్రివిధతైలములు. ॥—

షోడశాష్ట చతుర్గుణాంశక్రమముల
త్రివిధమగు తైలములు తుద దేటపరతు॥ ౭౦॥

తా॥ షోడశగుణము అష్టగుణము చతుర్గుణమునని తైలంబులు త్రివిధంబులై యుండును. వాని వివరమునంతయు నీతుద వివరింతును.

గీ॥ దోషములులేక శుభము చతుర్గుణంబు
మహితమగు నష్టగుణరీతి మధ్యమంబు।
దవిలి యధమక్రమంబు షోడశగుణంబు
మలయు నుత్తమ మధ్యమాధమంబు లనగ॥ ౭౧॥

తా॥ అందు చతుర్గుణతైలము దోషమేమియులేక శుభగుణములు గలిగి యుండుట నుత్తమము, అష్టగుణముల పరిమితిని తీయబడినది మధ్యమము, పదునారవభాగముగ దీయబడినది యధమంబగు, నిట్లు వీనియందు నుత్తమ మధ్యమాధమపద్ధతి యేర్పడియుండును.

—॥ మతభేదమున నుపయోగింపబడు ద్రవ్యముల పరిమాణము. ॥—

సీ॥ అలచతుర్గుణ పక్షమందు తైలమునకు
కొమరు ద్రవ్యము చతుర్గుణము లగును।

తగ ద్రవ్యమునకు నాలుగు గుణంబులు నీళ్లు
శాస్త్ర సమ్మతమిది శతసహస్ర ।
పాకంబులకునైన బహువీర్యము ఘటించు
స్నేహంబు యోగింప శ్రేష్ఠమగును ।
పలము ద్రవ్యము నాల్గుపలములు నీరంబు
శ్రేష్ఠమా నష్టావశిష్టమైన ।
కఠినమ్ముల షోడశగుణోదకంబు మధ్య
మమున కష్టగుణోదకం బమరు మృదుల ।
మునకు చతురంశ నీరంబు లోనరగూర్చి
గాచ సద్గుణసంఘ సంఘటన జేయు॥　　౭౨॥

తా॥ నాల్గవభాగము దీయ వలయుపద్ధతియందు తైలంబునకు నాలుగురెట్లు పరిమాణముగల ద్రవ్యంబున నాద్రవ్యపరిమాణంబునకు నాలుగురెట్లు జలముల బోయవలయును. ఇట్లు దీసిపోసిన కషాయ మాతైల మనేక వేలపాకంబులు చేసినను వీర్యము తగ్గకయుండును. ఇదియొకమతము. స్నేహంబులకైనచో పలము ద్రవ్యమున నాలుగుపలముల యుదకముబోసి యెనిమిదవభాగము మిగులునట్లు కాచవలయును. ఇదియు నొకమతము. మరియు కఠినద్రవ్యములకు పదునారురెట్లు జలములను మధ్యమద్రవ్యముల కెనిమిదిభాగముల నీరమును మృదులద్రవ్యములకు నాలుగురెట్లు జలములను జేర్చికాచిన కషాయములు చాలసుగుణముల నిచ్చును. ఇది కొందరిమతము.

—( ఔషధభేదముచే పాకకాలభేదము. )—

సీ॥ పన్నెండు దినము లొప్పగు చేవచెక్కలు
సప్తవారములు గాచంగ వేళ్లు ।
తీగలు తగ మూడు దినములు శాక జా
తులు పుష్పదళకందములు ఫలములు

లశునముస్తానాగరములు ముద్గకుళుత్థ
మాషకయవలాజమాంసములును ।
ఒకనాడు గాచంగ నొప్పు పత్రము లేక
యామంబు దుంపలు యామయుగము ।
పూలు యామత్రయంబు నాల్జాలు తోళ్ళు
పంచయామంబు ఫలములు పాలుకలియు ।
వస్తువులు నీళ్ళుగలుపక మసలబెట్ట
దగదు నలుమడినీళ్ళు గూర్చంగవలయు॥ ౨౩॥

తా॥ స్నేహముకొరకగు కషాయంబులు గాచునెడ చేవచెక్కల వేసి గాచవలసియుండెనేని పండ్రెండుదినములు కాచవలయును. వేళ్లు ఏడు దినములును తీగలుమూడుదినములును గాచవలయును. కూరదినుసులును పూవులు ఆకులు దుంపలు పండ్లును ఉల్లి, తుంగముస్తలు, శొంఠి, పెసలు, ఉలవలు, మినుములు, యవలు, పేలాలు, మాంసములును ఒకదినమున గాచవలయును. అందు ఆకులొక్కజామును దుంపలు రెండుజాములును పూవులు మూడుజాములును పండ్లైదుజాములును గాచిన చాలును. కషాయద్రవ్యంబుల పాలు జేరియున్నను నీళ్లు నాలుగు భాగములు చేర్చి కాచవలయును. (పాలకు నాలుగురెట్లు నీరమును జేర్చక కషాయము గాచబడినచో పాలయందుగల స్నిగ్ధాదిగుణము లతిశీఘ్రముగ తపింపంబడి మాడిపోవును. మరియు పాలయందలి స్నిగ్ధాది గుణముల శక్తియు తైలాదులకు జేరకయుండును. గాన తైలాదిపాకంబుల జేర్చు కషాయాదులతో సామాన్యముగ క్షీరములను జేర్చవలయునని బోధించు పరిభాష ననుసరించి నాలుగురెట్లుదకమును చేర్చవలెననియె పారిభాషకుల యభిప్రాయము.)

—( అనుక్తమాంస పరిమితి. )—

గీ॥ బూను సమము మాంసమానంబు దెల్పని
యెడల స్నేహమునకు నుదకమితియు।
నుడువనట్టియెడల బడయు షోడశగుణ
మానసలిలమొదవు మాంసమునకు॥ ౭౪॥

గీ॥ మాంసమునకు నుదక మానంబుదెల్పని
తరి చతుర్గుణంబు దాల్పవచ్చు।
స్నేహపాకమునకు జెలగు మాంసకషాయ
మటులె చమురు ద్విగుణ మైదనర్చు॥ ౭౫॥

క॥ ఇతర కషాయంబుల సం
గతి స్నేహముతోడ సమముగా మాంసము ని।
శ్చితమైన గుణము గాచుట
చతురవశేషంబు రెండు స్థలములయందున్॥ ౭౬॥

తా॥ స్నేహపాకవిధియందు మాంసంబునకు ప్రమాణమును జెప్పక సెద్దియేని ప్రయోగము జెప్పబడియెనేని ఆర్ద్రద్రవ్యమగుటచే ద్విగుణముగ జేర్పక స్నేహమునకు సమముగ జేర్పవలయును. మాంసప్రమాణమును జెప్పి జలప్రమాణమును జెప్పనిచో మాంసమునకు పదునారురెట్లు పరిమితిగల జలముల జేర్చవలయును. మాంసమానంబును దెల్పక యుదకమానముగూడ దెల్పని యోగముల యందు స్నేహమితి ననుసరించి యేర్పడియుండు మాంసమునకు నాలుగురెట్లు జలముల జేర్చవలయును. స్నేహపాకవిధియం దితరకషాయముల జెప్పక కేవల మాంసకషాయమును మాత్రము జెప్పినపుడు పైజెప్పబడినటులనే స్నేహమునకు నాలుగుభాగములు మాంసకషాయము జేర్చవలయును. అది యెటులగునన్నను తైలమునకు ద్విగుణంబగు మాంసంబున అష్టభాగజలంబుల జేర్చి చతుర్భాగా

వశేషితంబగు కషాయంబు జేర్పవలయును. ఇతరద్రవ్యముల కషాయముతో గూడ మాంసకషాయము జేర్పవలయునెడల అట్టి కషాయంబునకు స్నేహ సమానంబగు మాంసంబును జేర్చుట గుణకరము. ఇచ్చటను చతుర్భాగావశేషంబుగనే కషాయంబును కాచవలయును.

—( మతాంతరమున ఓషధిపాక ప్రకారము. )—

క॥ అడుగున దృఢమూలాదులు
నడుమను మధ్యమవు చర్మనాళాదులపై ।
కడుమృదువులైన దళముల
నడరింపుచు గాచ గుణమహాత్వము జెందున్ ॥ 22॥

సీ॥ శాస్త్రోక్తరీతి వంచనజేసి యౌషధం
బులుజేయ సుగుణమండలము జెడును ।
పానకషాయంబు పరిపాటి కిదిగాదు
గాన..............................

తా॥ మొదట నడుగుభాగమున దృఢములగు మూలములు మొదలగునవియు తరువాత కొంతయుడికిన పిమ్మట నడుమ పట్టలు కాడలు మొదలగు మృదుద్రవ్యములను మూడుభాగములు కాగినపిదప పైన ఆకులు మొదలగు మిగుల మృదువులగు ద్రవ్యములును వేయుచు గాచిన సుగుణముకలుగును. శాస్త్రపద్ధతికి భిన్నముగ యౌషధములజేసిన ఔషధగుణము చెడును. గాన పానకషాయంబుల పద్ధతికిది తగదని యెరుంగవలయును.

—( కషాయమింకిపోయినప్పటి కృత్యము. )—

.........కషాయంబు గాఢవహ్ని ।
నింకిన మున్ను బోయించిన జలముల
సగముంచి చిక్క గాచంగ గుణము ।
వెనుకనింకిన మరి విసము తోడసమంబు

తా॥ గాఢముగ నగ్నియందుండునపుడు పొరబాటున కషాయమిగిరి పోయె నేని ప్రథమమునబోసిన జలముయొక్క పరిమాణంబున సగము పరిమాణముగల జలంబులబోసి బాగుగ కాచిన గుణకరముగనుండును. తిరిగి రెండవసారి కూడ యిగిరె నేని విషముతో సమానమై కషాయ మనుపయుక్తమగును.

—{ పరిమాణములు చెప్పబడనపుడు చేయవలసినరీతులు. }—

పాక్యమానము స్నేహ పాకమందు।
పల్కకుండిన నలుమడి కల్కమునకు
చమురొందవు దానికంత కషాయమెసగు।

తా॥ స్నేహపాకవిధియందు పాకముచేయదగిన పదార్థముల పరిమాణమును జెప్పకపోయినచో కల్కమునకు నాలుగుభాగములు స్నేహమును దానికి నాలుగురెట్లు కషాయమును జేర్చనగును. ఇది శౌనకమతము.

స్నేహమున కల్కమానంబు జెప్పనితరి
నాలుగవభాగ స్నేహంబునకు ఘటించు॥        ౭౮॥

సీ॥ దనరునారవభాగ తైలమ్మున కషాయ
మష్టమ భాగకం బమరుచుండు।
స్వరసకషాయకం బరయంగ కలియని
తైలంబునందున తైలమునకు।
నష్టమాంశము కల్కము...........

తా॥ కషాయాదులు చేర్పబడు స్నేహమునకు చెప్పబడు విధియందు వానివాని పరిమాణము చెప్పబడదేని స్నేహమునకు నాలుగవభాగము కల్కమును ఆరవభాగము కషాయమును యెనిమిదవభాగము స్వరసమును చేర్చవలయును. కషాయాదులు చేరని స్నేహముయొక్క విధియందు కల్కమానము చెప్పబడనియెడల తైలమున కెనిమిదవభాగము చేర్చుకొనవలయును. ఇది

యిచ్చటి పద్యమువలన నేర్పడు తాత్పర్యము. ఈ విషయము సంస్కృత మున మరియొకవిధముగ నగుపడుచున్న యది. ఎట్లన? “స్నేహసిధ్యతి శుద్ధాంబు నిష్క్వాథస్వరసైః క్రమాత్ । కల్కస్యయోజయేదంశం చతుర్థం షష్ఠమష్టమమ్ । స్నేహ సిధ్యతిశుద్ధాంబు నిష్క్వాథస్వరసైర్వినా । దుగ్ధేత క్రేచధాన్యామ్లే కల్కస్స్వరసవద్భవేత్॥” శుద్ధజలములుగాని కషాయముగాని స్వరసముగాని చేర్చి తైలము సిద్ధముచేయబడునపు డట్టితైలమున చేర్పబడు కల్కపరిమితి చెప్పబడనియెడల ఆతైలము శుద్ధజలములు చేర్చబడునేని తైల మున నాలవభాగముగను; కషాయము చేర్చబడునేని తైలమున నారవభాగము గను; స్వరసము చేర్చబడునేని తైలమున నెనిమిదవభాగముగను కల్కమును చేర్పవలయును. అట్లుగాక తైలమున శుద్ధజలముగాని కషాయముగాని స్వరస ముగాని చేర్పబడక యితరములగు పాలు తక్రము ధాన్యామ్లము మొదలగునవి చేర్చి సిద్ధముచేయబడునేని అట్టి తైలమున కల్కపరిమాణము చెప్పకుండిన స్వరసకషాయయోగము నందువలెనే తైలమున నెనిమిదవభాగముగ చేర్చుకొన వలయును. ఇట్టి సంస్కృతశైలికి భిన్నమగు నాంధ్రిపద్ధతికి మూలమును ఈ వైద్యశిఖామణి యేగ్రంథాధారమున నేర్పరచెనో దెలియకయున్నది. లేక శోధకప్రమాదమున నిటుల గలిగియుండవచ్చును.

## — అనుక్త కల్క కల్పనము. —

......................అలకషాయద్రవ్య
ములజెప్పి కల్కంబు దెల్పకున్న
నాకషాయద్రవ్య మదికొంత గూర్పంగ
కల్కంబుదెల్పిన...............

తా॥ స్నేహపాకవిధియందు కషాయద్రవ్యముల జెప్పి కల్కద్రవ్య ముల జెప్పకుండిన నాకషాయద్రవ్యములనే కల్కంబునకును కల్కద్రవ్యముల దెల్పి కషాయద్రవ్యముల దెల్పకుండిన వానినే కషాయంబునకును గూర్ప వలయును.

..............................క్వాథమస్తు
వుల్ప్రయోగింప నలుమడి జలములుంచి
గాచి నాలవభాగ చిక్కగ కషాయ ।
మగు చతుర్భాగమొసగ స్నేహంబునకును
పాలు తైలసమంబుగా బడయవచ్చు॥ ౭౯॥

తా॥ కషాయముగాని మస్తువుగాని స్నేహమున ప్రయోగింపబడునపుడు కషాయద్రవ్యమునకు నాలుగుభాగముల జలములుబోసి నాలుగవభాగము మిగులునట్లు బాగుగకాచి యాకషాయమును తైలంబునకు నాలుగవభాగ ముపయోగింపనగును. పాలను జేర్చవలయునెడల తైలమునకు సమభాగముగ నుపయోగింపవలయును.

— మతాంతరము. —

క॥ నాలవభాగము కల్కము
తైలంబునకుఁ ఘటింప తద్దయు గుణముఁ ।
మేలుగ నలరింపుచు ని
ర్మూలము గావించు రోగము లసారముగఁ॥ ౮౦॥

తా॥ స్నేహపాకవిధియందు కల్కప్రమాణము చెప్పబడినపుడు తైలంబునకు నాలుగవభాగము కల్కము జేర్చి పాకము జేసిన రోగముల బలమును తగ్గించి గుణకరముగ నుండునని కొందరిమతము.

— మరియొకమతము. —

క॥ చమురున పాల్ రెట్టి కషా
యము ద్విగుణంబునకు నొదవు నాచమురున క ।
ల్కము జెల్లును నాలవభా
గము నొక్కమతాంతరప్రకారంబిదియుఁ॥ ౮౧॥

తా॥ ప్రమాణములు తెలుపబడని స్నేహవిధియందు తైలంబునకు ద్విగుణంబుగ పాలును, తైలంబున నర్ధభాగము కషాయంబును, స్నేహంబున నాలవ పాలు కల్కంబును చేర్చవలయునని మఱియొకమతము.

—॥ తైలంబుల జేర్చు పాలప్రమాణము. ॥—

గీ॥ తైలమునకు పాలు తగగూర్పగ గుణంబు
కతన తైలసమము గాగ బెట్టు।
వలయు రక్తపిత్త వాత దోషాదుల
ద్విగుణమాన మెసగ దేజరిల్లు॥ ౧౨॥

తా॥ తైలంబులయందు పాలను చేర్చుట మిగుల గుణకరముగనుండును. అట్లు పాలను జేర్చునపుడు తరుచుగ స్నేహంబునకు సమభాగముగ చేర్చవలయును. మరియు రక్తపిత్తము వాతరోగము మున్నగువ్యాధుల కుపయోగింపబడు తైలంబులయందు పాలను తైలంబునకు ద్విగుణంబుగ చేర్చవలయును.

—॥ స్నేహారోపణక్రమము. ॥—

మ॥ వరుసం గల్కము స్నేహముం ద్రవము ద్రవ్యంబుల్ భిష
క్స్వాత్రమై। ఖరి శుద్ధంబగు పాత్రలో నునిచి పాకాగార
మం దిష్టకా। భరితంబై వసులోహసంభరితమై బాటించు
నుర్వీస్థలిన్। ఇరవొందం గ్రమవహ్నిగాచ గుణముల్
హెచ్చున్ మహోదారమై॥ ౧౩॥

తా॥ స్నేహంబుల గాచునపుడు శాస్త్రిపద్ధతి ననుసరించి పరిశుద్ధంబై వెలయుచుండు పాత్రంబున క్రమముగ కల్కము స్నేహము ద్రవద్రవ్యములు ఇతరద్రవ్యములు వీనినన్నింటిని చేర్చి పాకస్థానమున ఇటుకలచేతను స్ఫటికాది మణులు లోహము మొదలగువానిచేతను నిర్మించబడియుండు భూభాగమున

నాపాత్రమునునిచి క్రమాగ్నిచే స్థితిచెడకుండునట్లు కాచిన సుగుణము లధిక ములై విలసిల్లును.

క॥ నయము లెఱింగి మహాహాత్మో
హాయుతుండై వైద్యుఁడగ్నయే స్వాహా య ।
గ్నయ ఇదమని దగబల్కుచు
జయమొదవగ హోమవిధులు సలుపగవలయుఁ ॥౮౪

తా॥ వైద్యుఁడు శాస్త్రనీతుల బాగుగ దెలిసికొని పూర్ణమగు నుత్సాహముతో కూడినవాఁడై స్వకృత్యంబుల జయము కలుగుటకై "అగ్నయే స్వాహా అగ్నయఇదంనమమ" అను మొదలగు మంత్రములచే హోమముల జేసి కార్యము నుపక్రమింపవలయును.

—॥ కట్టెల గుణదోషములు. ॥—

క॥ శిథిలములై క్రిమిసంఘ
వ్యథితములై చర్మవృతములై ధ్వనిధూమ ।
ప్రథితములౌ సమిధలు నౌ
షధముల గావింప దగవు సారము లేమిఁ॥ ౮౫॥

తా॥ వాతాతపవర్షంబుల జిక్కినవియగుటచే లోభాగమంతయు నూలి పోయి దృఢముగా నుండనివియు, పురుగులు ప్రవేశించి కొట్టివేయబడినవియు, పైన తోలుకలిగియుండునవియు, కాలునపుడు చిటపటయను ధ్వనికలుగ జేయు నవియు, పొగరాజునవియునగు కట్టెలు సారహీనము లగుటచే నౌషధముల జేయుట కుపయోగింపవు.

శా॥ జ్వాలాసంభరితంబులై పటువులై ఛాయాసమేతంబులై ।
శీలోదారములై నిరంతరములై స్నిగ్ధంబులై సద్గుణో ।

ద్వలయంబై రవధూమవర్జితములై దీపించు నిధ్మంబులన్ ।
శీలత్వంబున భేషజంబు సలుపం జెన్నారు తేజంబునన్ ॥౮౬॥

తా॥ జ్వాలనుకలుగ జేయు గుణము బాగుగకలిగియుండునవియు, ద్వేషములగునవియు, చేవరంగుకలవియు, స్వస్వభావ మధికముగనుండునవియు, పురుగులుకొట్టుట పూలిపోవుట మొదలగువానిచే కలుగు సందులులేనివియు, చమురుగలిగినవియు, సద్గుణముకలవియు, శబ్దమును పొగయులేక యుండునవియు నగు కట్టెలచే మంచి శీలముగల వైద్యు డౌషధంబుల వండిన నవి తేజస్సు కలిగియుండును.

క॥ తా నెరుక గలిగి వైద్యుడు
నానావిధ శాస్త్ర విధులు నడుపుచు మదిలో ।
నానంద మొదవ నౌషధ
మానియమము గాగ జేయ మాన్యతబడయున్ ॥ ౮౭॥

తా॥ యోగ్యుడగు వైద్యుడు మంచిజ్ఞానముకలిగి అనేకవిధములగు శాస్త్రములయొక్క పద్ధతులనడపుచు మనస్సునందుత్సాహము కలుగుచుండ నియమముతో నౌషధముల జేసినచో గౌరవపాత్రుడగును.

క॥ అని దెలిపిన మార్గంబుల
ననయము వినయము మనంబు నంకురిలంగన్ ।
విని పార్వతి భూతపతిన్
వినుతింపుచు మీదిక్రమము విననడుగుటయున్ ॥ ౮౮॥

—ఆశ్వాసాంతము.—

మ॥ కరుణానీరగభీర నీరధిసుతాకల్యాణవిస్తారభా ।
స్వర వేదాంతవిచారగోచర మరుద్వారావనాధార భా ।

సుర శృంగారరసైకధార జలదస్తోమాసితాకారభూ ।
సురమందార రమాప్తదార త్రిశిరక్షోణీ భృదింద్రాలయా॥

క॥ కరుణారసవరుణాలయ
ధరణీధరదేవ చక్రధర సకలజగ ।
చ్ఛరణా భవతరణా నలి
చరణా నిఖిలాఘహరణ సరసాభరణా॥　　౯౦॥

క॥ హరి నారాయణ దామో
దర కృష్ణ ముకుంద చక్రధర సౌవర్ణాం ।
బర పురుషోత్తమ కేశవ
గరుడధ్వజ పద్మనాభ కమలానాథా॥　　౯౧॥

మ-కో॥ దేవతారిపువర్గశిక్షణ దీనమానవరక్షణా ।
శ్రీవధూహృదయానురంజక సేవకాఘవిభంజకా।
భావజన్మసహస్రసుందర పాలితేశపురందరా ।
త్మావరోత్తమ సౌఖ్యదాయక సర్వలోక విధాయకా॥

గద్య॥ ఇది శ్రీ వేంకటేశ్వరవరప్రసాదలబ్ధోభయవిధకవితారసా
మోదశుక బహుపాదకులకలశజలధిశీతపాద శరణ్య
పాదనందన వేంకటాచార్యవిరచితంబగు భేషజకల్పం
బను వైద్యశాస్త్రంబునందు పూర్వోక్తప్రమాణవిని
యోగవర్ణనంబును ఆర్ద్రద్రవంబులకు ద్వైగుణ్యకథనం
బును కుడవాదిమానంబులకు ద్వైగుణ్యసామ్యవచనం
బులును పలంబునకు చతురష్టసువర్ణనిర్ణయంబును పల

ప్రసృతాంజలిప్రమాణంబులకు ద్వైగుణ్యనిషేధంబును చరకమతంబును అష్టభాగకషాయంబునకు ద్వైగుణ్యాత్యంతనిషేధంబును తదుదాహరణంబును ఖరనాదమతంబును ఆర్ద్రశుష్కములకు అలాభప్రతివిధానంబును వాశాఘృతాది సిద్ధాంతసంఖ్యానంబును ద్రవంబునకు సామనిరామభేదవివరణంబును తద్ద్వైగుణ్యసామ్యసంధానంబును సామనిరామంబులకు ప్రస్థభేదంబును ప్రస్థంబునకు లౌక్యమాగధకనీయసంసృష్టి దాక్షిణాత్యాది మతప్రకారంబును తత్ఫలనిర్ణయంబును మాగధలౌక్య ప్రస్థకరణప్రకారంబును గజతురగచికిత్సాదిమతనిషేధంబును జలకాంజికఫలమూలమృచ్ఛిలామధుఘృతాదులకు విశేషప్రస్థమాననిరూపణంబును పంచకషాయతారతమ్యంబును తల్లక్షణప్రతిపాదనంబును స్వరస చూర్ణాదివిశేషంబును మతాంతరంబున కషాయప్రకారంబును దేశకాలాదివిమర్శనంబును కషాయద్రవ్యపాత్ర ప్రవేశాదివర్ణనంబును తత్సేవాలక్షణంబును రుచ్యర్థ వస్త్వంతరభక్షణప్రకారంబును శీతోష్ణప్రకర్షంబును అహర్నిశాసేవావిధానంబుచు ప్రతివాపాది విధానక్రమంబును చతుర్దశకషాయభేదవర్ణనంబును తద్భాగవర్ణనంబును ద్రవకాఠిన్యాదిప్రతిపాదనంబును అనుక్తమాన కథనంబును ఆర్ద్రశుష్కప్రయోగంబును ఉత్తమమధ్య

మాదివర్ణనంబును తైలకషాయాదులకు భాగనిర్ణయం
బును ద్రవ్యాదిప్రయోగంబును క్షీరకషాయాదిభేదం
బును కషాయంబునకు మహానసవర్ణనంబును పాకా
ప్రకారంబును ఇంధనసామిూచీన్యవర్ణనంబును నన్నది
తృతీయాశ్వాసము సంపూర్ణము.

తా॥ ఈవిధముగ దెలుపబడిన వైద్యపద్ధతుల నన్నిటిని మనసున విన
యమంకురించుచుండగా విని పార్వతి పై వైద్యకపద్ధతుల నడుగుటయు
ఈశానుండిట్లనియె.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్న సింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాద బిరుదావళీ విరాజమాన

శ్రీశ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రి చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"ప్రకాశిక" యను భేషజకల్పాంధ్రి
తాత్పర్యమున తృతీయాశ్వాసము
సమాప్తము.

---

# చతుర్థాశ్వాసము.

--(౦)--

మొదటి మూడాశ్వాసములయందును క్రమముగ తైల లేహ్య ఆసవ అరిష్టముల పాకములకావశ్యకములగు ఓషధి మాన మానవినియోగవిశేషంబుల వివరించి యీయాశ్వాసమున తత్తత్పాకవిధానమును చెప్పుచున్నాడు.

క॥ శ్రీమన్నారాయణ సం
గ్రామమహీభీమ పూర్ణకామ పయోద ।
శ్యామ భువనాభిరమ్యా
మామహిమవిలాస వేంకటాచలవాసా॥ ౧॥

గీ॥ అవధరింపుము శీతమహాచలేంద్ర
నందనికి నిట్లుబల్కె బాలేందుమౌళి ।
తైలలేహ్యాదిపాకవిధానరీతు
లెల్ల వినుపింతు వినుము నగేంద్రకన్య॥ ౨॥

తా॥ ఓపార్వతీ! తైలములు లేహ్యములు మొదలగువాని పాకవిధానమున గలుగు పద్ధతులన్నియు తెలియజెప్పెద వినుమని యీశ్వరుడు గౌరి కిట్లులనియెను.

—॥ తైలద్రవ్యముల పరిమితి జెప్పనితరి చేయవలయు విధులు. ॥—

సీ॥ తైలంబునకు బహుద్రవములం దెల్పి మా
నము దెల్పకున్న స్నేహమున కవియు ।
నలుమడి గూర్ప రంజిలునని కొన్ని శా
స్త్రములు దెల్పు స్నేహసమముగానె ।
పంచద్రవంబుల ప్రత్యేకమని కొన్ని
గుణమిచ్చు నిబ్భంగి గూడుకొనిన ।

నుదకమానము దెల్పకున్న క్వాథ్యద్రవ్య
ములకు చతుర్గుణంబులు ఘటించి।
చిక్కఁగాచి చతుర్భాగ శేషమొప్ప
తత్ప్రమాణంబు దెల్పని తఱిని స్నేహ।
మునకు నాల్గుగుణంబులు నునుపవచ్చు
పైని ద్రవములు దెల్పిన భంగి దనరు॥ ౩॥

తా॥ తైలంబులయం దుపయోగింపవలయు ద్రవద్రవ్యంబుల ననేక ముల జెప్పి వానిపరిమాణము దెల్పనిచో ఆద్రవముల మొత్తము చమురునకు నాలుగురెట్లుగ చేర్చవలయునని కొన్నిశాస్త్రములయందు చెప్పబడియున్నది. అయిదుద్రవములు చేర్చవలయునని చెప్పబడినప్పుడొక్కొక్కటియు స్నేహ మునకు సమముగ చేర్పవలయునని కొన్నిశాస్త్రములు చెప్పుచున్నవి. (అనగా అయిదు ద్రవములవరకుమాత్ర మొక్కొక్కటి స్నేహసమముగాను అంత కెక్కువద్రవములైనచో ద్రవములన్నియుచేరి తైలమునకు నాలుగురెట్లును ఉండవలయుననుట.) ఈపద్ధతి గుణకరమైనది. కషాయంబుల కుదకపరిమాణము జెప్పబడకుండిన కషాయద్రవ్యములకు నాలుగురెట్లు నీళ్ళజేర్చి నాలుగవభా గము మిగులునట్లు కాచవలయును. తైలంబుల జేర్చు నాకషాయమునకు పరిమితి జెప్పబడక పోయినయెడల చమురునకు నాలుగురెట్లు చేర్చవచ్చును. ఇదియు పంచద్రవములవలెనె గుణకరము.

— మతాంతరములు. —

చ॥ చెలువుగ వైద్యబుద్ధి వికసింపగ నొక్క మతాంతరస్థితిన్।
దెలిపెదద్రవ్యమానములు దెల్పనివేళల స్నేహసంఖ్యకున్।
నలుమడి నీళ్లు షోడశగుణంబులు గూరిచి పాద శేషమున్।
కొలదిగ గాచి తైలమునకుం దగునట్టి చతుర్గుణంబిడన్॥ ౪॥

౭ తా॥ వైద్యులబుద్ధివికసించి వ్యాప్తమైయుండుటకు మరియొక మతమును దెల్పెదను. తైలపాకవిధియందు కషాయద్రవ్యముయొక్క పరిమాణము దెల్పనియెడల స్నేహద్రవ్యముయొక్క పరిమాణమునకు నాలుగురెట్లు కూర్చవలయును. అట్టి కషాయద్రవ్యమున స్నేహమునకు పదునారుభాగము లుదకముంజేర్చి నాలుగవభాగము మిగులునట్లుకాచి యాకషాయంబును స్నేహంబునకు నాలుగురెట్లు చేర్చవలయును.

---

౭ ఘృతతైలాదులయందు చేర్చబడు ద్రవములు ద్రవ్యములు మొదలగు వానికి తత్తద్యోగములయందు పరిమితులం జెప్పనపుడు చేయదగురీతులు తెలియుటకు చరకాదుల జ్ఞాపకముల నాధారపరచుకొని కొన్నిపరిభాష లేర్పరుపబడియున్నవి. అట్టి పరిభాషలు కొన్ని ఈ యాశ్వాసమున మూడవపద్యము మొదలు పదునొకండవ పద్యమువరకు వివరింపబడియున్నవి. అందు కొన్నిచోట్ల గ్రంథకర్తయొక్క పొరబాటువలననో (అట్లనుటకు వీలులేదు) వ్రాయసగాండ్లలోపముననో ముద్రాపకుల యజ్ఞతచేతనో మరియేకారణముననోగాని మూలమునకును జ్ఞాపకములకును భేదముగ కనుబడుచున్నది. అట్టివిషయములను చర్చించుట వ్యాఖ్యాతకు ధర్మమగుటచే నిచ్చట కొంచము వివరించెద. నాలుగు, ఐదు పద్యములయందు "ద్రవ్యమానమును చెప్పనిచోటుల స్నేహపరిమితికి నాలుగురెట్లుద్రవ్యములును పదునారుభాగములు జలములునుచేర్చి నాలుగవభాగముగ కషాయముకాచి అట్లు తైలమునకు నాలుగురెట్లుగ నేర్పడిన కషాయమును తైలంబుల చేర్చుకొనవలయును. పాలకును స్వరసమునకును ద్వైగుణ్యము యుక్తమైనది. ఇందులకు జ్ఞాపకము మహాకల్యాణఘృతము." అని యొకవిధము నిర్ణయింపబడినది. సంస్కృతమున "వైద్యబుద్ధివికాసార్థమిదమన్యత్ప్రకాశ్యతే । క్వాథ్యానామౌషధానాంహి ప్రమాణంయత్ర నోదితమ్ । చతుర్గుణంచనిర్దిష్టమన్యత్ క్షీరాదికంద్రవమ్ । కషాయోప్యౌషధానాంహి తత్రకార్యంచతుర్గుణమ్ । ఉదాహరణమత్రేష్టం మహాకల్యాణకంఘృతమ్॥" "ఏవమేవౌషధానాంహి ప్రమాణంయత్రనోదితమ్ । ద్విగుణంచవినిర్దిష్టమన్యత్ క్షీరాదికంద్రవమ్ । కషాయోప్యౌషధానాంహి ద్విగుణంమా

క॥ ఇటువలె నౌషధ మానము
ఘటియింపగ జెల్లుద్విగుణ గతిపాలకగుః ।
బటువైన స్వరసమునకుం
దిటముగ కల్యాణఘృతము దృష్టాంతమిటః॥ ౫॥

---

నమిష్యతే । వాశాదికంజ్వరేప్రోక్త మత్రోదాహరణంస్మృతమ్॥" "చరకోక్తమగు మహాకల్యాణ ఘృతోదాహరణ జ్ఞాపకముచే అనుక్తపరిమాణమగు క్వాథద్రవ్యమునకు స్నేహచాతుర్గుణ్యమును అట్టి ద్రవ్యములవలన సిద్ధముచేయబడిన కషాయమును ఇతరములగు క్షీరాదిద్రవములును స్నేహమున ప్రత్యేకముగ చతుర్గుణితములుగ నుండవలయుటయు నేర్పడుచున్నది. మరియు వాశాదిఘృత జ్ఞాపనచే అనుక్తపరిమాణములగు కషాయద్రవ్యములకు స్నేహద్వైగుణ్యమును వానికషాయమునకును ఇతరములగు క్షీరాది ద్రవములకును ప్రత్యేకముగ స్నేహద్వైగుణ్యమును యుక్తమని యేర్పడుచున్నది." అనునిర్ణయమగుపడుచున్నది. ఇట్టి సంస్కృతాంధ్రి విభాగముల రెంటిని పరిశీలించినచో సంస్కృతమున రెండువిధములగు చరకయోగములనుదాహరణముగ గ్రహించి చాతుర్గుణ్య ద్వైగుణ్యరూపముచే రెండువిధములగు అనుక్తపరిమాణ విధుల నిర్ణయించుటయు నాంధ్రిమున కల్యాణఘృతోదాహరణముచే కషాయౌషధములకు స్నేహచాతుర్గుణ్యమును స్వరసక్షీరములకు ద్వైగుణ్యమును నిర్ణయించబడియుండుటయు కానగును. వీనివినిశ్చయమునకై మహాకల్యాణఘృత యోగమునుచూచిన నందిట్లుగుపడుచున్నయది. "ఏభ్యఏవస్థిరాదీని జలేపక్త్వైకవింశతిమ్ । రసేతస్మిన్పచేత్సర్పిః ఘృష్టిక్షీరచతుర్గుణమ్॥" "కల్యాణఘృతమున చెప్పబడిన ద్రవ్యములనుండి ముయ్యాకుపొన్న మొదలగు నిరువదియొక్క ద్రవ్యములను గ్రహించి వానికషాయమున ఘృతమునకు నాలుగురెట్లు ఆవుపాలతోగూడ నేయింజేర్చి వండవలయును," ఇట్లే వాశాఘృతమున "వాసాం గుడూచీం..............................। పక్త్వాతేనకషాయేణ పయసాద్విగుణేనచ॥..............................

తా॥ ఈవిధముగనే స్నేహంబున జేర్చదగు పరిమాణము జెప్పబడ నపుడు పాలకును స్వరసకషాయంబునకు స్నేహపరిమితికి ద్విగుణంబుగ పరిమాణమును గల్పించుట యుక్తము. ఇట్టివిధికి చరకమున జెప్పబడిన మహా కల్యాణఘృతయోగము ఉదాహరణము.

గీ॥ పాలుద్రవము కషాయంబు బల్కకున్న
చెల్లు క్వాథసమానంబు స్నేహమునకు।
ద్రవ్యము చతుర్గుణంబు నుదాహరణము
దగునుకీర్తింప సహచరతైల మిచట॥ ౬॥

---

విపచేద్ఘృతంజీర్ణజ్వరాపహమ్॥" "వస, తిప్పతీగ మొదలగువాని కషాయమును పాలను ఘృతమునకు ద్విగుణముగ జేర్చి ఉక్తద్రవ్యకల్కమును వైచి కాచవలయును." ఈయోగములును సంస్కృతోక్తవిభాగమునే యనుసరించుచున్నవి. ఆంధ్రమునమాత్రము మహాకల్యాణఘృతజ్ఞాపితమగు క్షీరచాతుర్గుణ్యము చెప్పబడనేలేదు. మరియు పైఘృతముచే క్షీరస్వరసములకు ద్వైగుణ్యము సూచితమైనదని చెప్పబడియున్నది. పిదప నారవపద్యమున "అనుక్తమగు పాలు ద్రవము కషాయము వీనియొక్క పరిమాణము క్వాథమునకు సమానముగ నుండవలయుననియు క్వాథ్యద్రవ్యము స్నేహమున చతుర్గుణితముగ నుండవలయుననియు దీనికి సూచకము సహచరతైలోదాహరణమనియు చెప్పబడినది. దీనివలన క్వాథమును క్షీరాదిద్రవములును పరిమాణము చెప్పబడ నపుడు స్నేహమునకు నాలుగురెట్లుకలవిగ నుండవలయునని యేర్పడుచున్నది. ఇది మహాకల్యాణఘృతమువలన సూచితమైన విషయముగ సంస్కృతమున వెనుక చూపబడియున్నదిగదా? చరకమున చెప్పబడిన సహచరతైలయోగమున "సహాచరతులాయాశ్చరసే తైలాఢకంపచేత్। మూలకల్కాద్దశపలం దత్వా క్షీరంచతుర్గుణమ్" "తులాపరిమితమగు సహచర (ములుగోరింట) కషాయమున ఆఢకపరిమితమగు తైలమును వైచి అందు పదిపలముల కల్కములను నాలుగురెట్లు పాలనుచేర్చి కాచవలయును" అని చెప్పబడియున్నది. దీనికిని పైజెప్ప

తా॥ పాలుగాని యితరద్రవములుగాని స్వరసములుగాని పరిమాణము చెప్పబడనపుడు కషాయంబునకు సమముగ చేర్చుకొనతగినవి. కషాయద్రవ్యము యొక్క పరిమితి స్నేహంబునకు నాల్గురెట్లుండును. ఈ విధికి దృష్టాంతరముగ వాతచికిత్సయందు వివరింపబడిన సహచరతైల ముదాహరించదగినది.

క॥ మునుపుం దెల్పిన క్వాథము
దనరంగా ఘృతమునకును దగునినుమడిగా।
నొనరింప ద్రవము లీగతి
ఘనతరముగ గూర్పగుణము ఘటియించువెసన్॥ ౭॥

క॥ అమలత నిది వాశాదిఘృ
తమునం దెలుపంగ బడియె...........

---

బడియుండుదానికిని సూచ్యసూచక భావమేమియు నగుపడుటలేదు. దీనికి సంస్కృతభాగము "యత్రౌషధం కషాయోపి ద్రవంక్షీరాదికంత్రయమ్। ప్రమాణేనయదానోక్తం స్నేహస్యోక్తంతువాభవేత్। తుల్యక్వాథేన దాతవ్యం తత్రక్షీరాదికంద్రవమ్। కస్తవ్యంచతథా తచ్చయథాస్నేహచతుర్గుణమ్। గాల్మికోమిశ్రకస్స్నేహః ఉదాహరణమత్రహి॥" "స్నేహమునకు ప్రమాణము నుచెప్పి ఔషధ కషాయ క్షీరాదిద్రవములకు ప్రమాణము చెప్పబడనపుడు స్నేహమునకు చతుర్గుణముగ క్వాథమును దానికి సమముగ క్షీరాదిద్రవములను చేర్చుకొనవలయును. దీనికుదాహరణము మిశ్రకఘృతము" అని చెప్పబడియున్నది మిశ్రకఘృతయోగమునను "త్రివృతాం.......................... .........। జలేచతుర్గుణేపక్త్వా చతుర్భాగస్థితంరసమ్। సర్పిరేరండజంతైలం క్షీరంచైకత్రసాధయేత్" అని చెప్పబడియున్నది. ఇది కొంతవరకు వైపద్యమున కనుకూలముగు సూచకముగ నగుపడుచున్నది ఇట్లు "ఏవం వై ద్విగుణం స్నేహాత్త్రిగుణేన చ కీర్త్యతే। క్షీరాదికేద్రవేకార్యం కషాయగ్రహణం తథా॥" అను సంస్కృతభాగ మిచ్చటి యేడవపద్యమునకు సరియగుచున్నది.

తా॥ ఇట్లే ఘృతపాకవిధియందు పరిమాణము దెలుపబడని కషాయంబులను ఘృతమునకు ద్విగుణంబుగ జేర్చవలయును. ఇట్లు తైలంబులయందు ద్రవంబుల నధికముగ జేర్చిన నయ్యది యధికగుణకరమై వెలయును. ఈవిషయము జ్వరచికిత్సయం దుదాహరింపబడిన వాశాది ఘృతముయొక్క యోగమున ప్రకటింపబడినది.

—॥ సామాన్యముగ స్నేహపాకకాల పరిమితి. ॥—

.....................దగనౌషధముల్ ।
తమతమ సత్వము విడుచున్
గ్రమముగ నైదారు వాసరంబులు గాచన్॥ ౮॥

తా॥ సామాన్యముగ నౌషధములు అయిదారుదినములు కాచినచో బలమునువిడుచును. కావున కల్కకషాయాదులతో గూడియుండు స్నేహంబును అయిదారుదినములు కాచవలయును.

—॥ ద్రవభేదమునుబట్టి స్నేహపాకకాలభేదము. ॥—

సీ॥ కల్కంబు క్వాథంబు కలిసిన తైలంబు
వండంగదగు నేడు వాసరములు ।
క్షీరంబునకు రెండుజెల్లు దినత్రయి
కలి చల్ల మూత్రంబు క్వాథమస్తు।
నిజరసంబులు గూర్చ నెరికషాయము పాలు
కల్కంబు గలుప చొక్కముగనైదు ।

---

కాని యాంధ్రమున నిందులకు వాశాదిఘృత ముదాహరణముగ నీయబడినది. సంస్కృతమున నది యగుపడదు. ఇట్టి భేదములన్నియు వ్రాతప్రతులయందలి భేదముచేతనో ముద్రాపకుల పరిశీలనారాహిత్యమువలననో కలిగియుండవచ్చునని యు పాఠకు లిందలి యుక్తాయుక్తతలను చర్చింతురనియును తలచి గ్రంథవిస్తరభీతిచే నింతట విరమించుచున్నాడను.

జలముతోఁగూడి వాసరషట్కము ఘటించు
నులవలు ము_స్తలు నుసిరికాయ ।
పెసలు మినుములు వెల్లుల్లి పేలములును
శుంఠి క్వాథ మపుడెగాచ సొబగునందు ।
కల్కమున పాలు తైలంబు గలిపి రెండు
దివసములు వండ గుణములు తేజరిల్లు॥　　౯॥

తా॥ స్నేహంబులయందు కల్కములుగాని కషాయములుగాని కలిసిన నట్టి తైలముల నేడు దివసములు కాచవలయును. పాలుగలిసిన తైలంబులు రెండుదినములు వండవలయును. కలి, తక్రము, మూత్రము, క్వాథము, మస్తువు,స్వరసము, వీనితోఁజేరినపుడు మూడుదినంబులు పక్వము జేయవలయును. వడబోసిన కషాయము కల్కము పాలు వీనితోఁగూడిన నైదుదినములు కాచదగును. శుద్ధోదకముతోఁగూడిన నారుదినంబులు కాచవలయును. ఉలవలు తుంగము_స్తలు, ఉసిరికకాయలు, పెసలు, మినుములు, తెల్లగడ్డలు, పేలాలు, శుంఠి, వీనికషాయముచేరిన నపుడు కాచినంతన పక్వమగును. కల్కంబునందు పాలనుగాని తైలంబునుగాని చేర్చి కాచవలసియుండెనేని రెండుదినములు కాచినగుణకరమగును.

—॥ మతాంతరము. ॥—

సీ॥ పేలముల్ మినుములు పెసలు నుల్వలు శుంఠి
వెల్లుల్లి కొతిమల్లి విరులు యవలు ।
మాంస మప్పుడెకాచ మహితమా దగునందు
నునిచి తైలం బొకదినము వండ ।
కలిమస్తు రసతక్రములు గల్గు తైలంబు
దినయుగంబు ఫలంబు తెగదుంప ।
తోళ్ళుగాచగ మూడు వేళ్ళు స_ప్తకమగు
చేవచెక్కలు ద్వాదశావధికము ।

లప్పటి కషాయమున వండనొప్పు తైల
మొకదినము మూడుదినముల నొనరచాన।
తగుదినత్రయి సప్తక ద్వాదశములు
కాచుదానికి దినసప్తకంబు దనరు॥ ౧౦॥

తా॥ పేలాలు, మినుములు, పెసలు, ఉలవలు, శుంఠి, వెల్లుల్లి, దనియాలు, పూవులు, యవలు, మాంసము వీనికషాయంబును తైలంబుల జేర్చవలయు నేని యప్పుడేకాచి కషాయము దీయవలయును. అట్టికషాయంబు తైలంబున జేర్చి యొకదినము వండుటుచితము. మరియు కలి, మస్తువు, మాంసరసములు, తక్రము యివి జేర్చి సిద్ధముజేయు తైలంబులు రెండుదినములు వండవలయును. పండ్లు, తీగలు, దుంపలు, పట్టలు వీనికషాయములు తైలంబుల జేర్చవలయునెడల మూడుదినములుకాచి కషాయము దీయవలయును. వేళ్ళు యేడుదినములును చేవచెక్కలు పండ్రెండుదివసములును కాచి కషాయము దీయవలయును. అందు అప్పుడు దీయబడు లాజాది కషాయములు తైలమున జేర్చిన వెనుక నొకదినమును, మూడుదినములు కాచబడిన ఫలాదుల కషాయములు చేర్చిన తైలంబులు మూడుదినములును, ఏడుగాని పండ్రెండుగాని దినములవరకు కాచబడిన మూలములయొక్కయు సారములయొక్కయు కషాయములు చేర్చబడిన తైలములు ❀ యేడుదినములును కాచవలయును.

క॥ ఇదియు మతాంతర మీగతి
గదితంబై శాస్త్రభేదగతులు దనర్చున్।
మది నెరుక గలిగి వైద్యుడు
సదమలతక్ బ్రాకరచన సల్పగవలయున్॥ ౧౧॥

తా॥ ఈ పైజెప్పబడినది యొకమతము. ఈతీరుననే ఆయాతంత్రముల యందు వేరువేర జెప్పబడి శాస్త్రమార్గములు భిన్నములై యున్నయవి. వైద్య

❀ ఇచ్చట సంస్కృతమున పంచదివసములు చెప్పబడినవి.

డాయాతంత్రములయందలి పద్ధతుల బాగుగ నెరింగి యుక్తగతి పాకముల నెర వేర్చవలయును.

—( స్నేహావరోపణము. )—

క॥ స్నేహావరోపణక్రమ
మూహాగ కడు శాస్త్రసమ్మతోక్తుల వైద్య ।
వ్యూహాభ్యంతరసంభృత
మోహము బాయంగ సూక్ష్మముగ వివరింతున్ ॥౧౨॥

తా॥ శాస్త్రములయందు జెప్పబడియుండు పద్ధతులననుసరించి వైద్యులయందుండు సందేహములణంగునట్లు పూర్ణమగు నూహతో స్నేహంబుల సిద్ధము చేసి దింపుపద్ధతుల నెరింగింతును.

మ॥ తనకున్ సౌఖ్యమొసంగు నాసనమునన్ తద్వైద్యుడున్ ప్రాఙ్ముఖుం । బు నుదఙ్ముఖుండైన నూర్చుని ఘనాస్థా క్రియన్ సమావృత్తసా । ధనదర్వి న్నడుగంటకం జెడకయున్ దగ్ధస్థితింగాక జ । క్కనగాద్రిప్పుచు గాచగావలయు బాకంబొప్పు పర్యంతమున్ ॥ ౧౩॥

తా॥ ఆయా స్నేహంబులు పాకంబుననుండి దింపుసమయము తటస్థమగునపుడు వైద్యుడు తనకు మిగుల సౌఖ్యమునిచ్చు మంచియాసనమున తూర్పు మొగముగగాని యుత్తరముఖముగగాని గూరుచుండి పాముపడగవంటి యాకారంబుగలిగి గుండ్రనిచిప్పగల గరిటతో తైలము అడుగంటకయు మాడకయు చెడకయు నుండునట్లాగున జక్కగ కలియద్రిప్పుచు పాకమగునంతవరకు కాచవలయును.

—( స్నేహపాకలక్షణము. )—

క॥ నిప్పులపై బోసినచో
చప్పుడు లేకయె సుగంధసంగతి నెరయన్ ।

ఎప్పుడు వ్రేలికి నంటక
యొప్పునదియె పాకమనుచు నూహింపదగున్॥ ౧౪॥

తా॥ వండబడిన తైలంబున కొంతదీసి నిప్పులపై బోసినపుడు చిటపట యను ధ్వనిలేక మంచివాసనగలదై తైలంబునందలి కల్కము నెత్తినలిపిన వ్రేలి కంటుకొనక యుండెనేని తైలము పాకమున బడినదని యెఱుంగదగును.

"ఘృతస్య ఫేనోపరమః తైలస్యచతదుద్భవః ।
లేహాస్యతంతుమత్తా ప్సుమజ్జనంశరణంనచ"

"నేతికి నురుగులణగుటయు నూనెకు నురుగుకట్టుటయు లేహమునకు తీగలుసాగుచు నీళ్ళయందు వైచిన విడిపోక మునుగుటయు పాకములు" అని సంస్కృతమున విశేషముగలదు.

—( పాకభేదంబులును వాని లక్షణములును. )—

సీ॥ చక్కనై మృదుఖరచిక్కణంబు లనంగ
పాకత్రయంబాదు ప్రథమ మమరు ।
చెయ్యంట కల్కంబు చిక్కణంబగు మైన
ముంబలె కల్కంబు ముద్దగట్టు ।
ఖరపాక మినుకతో సరిసరిగా నున్న
మృదువు నస్యంబునకొదవు ఖరము ।
నభ్యంగనంబున కమరు చిక్కణమది
వస్తిగట్టంగ ద్రావంగ దగును।
సుశ్రుతంబున వస్తికిజూపె ఖరము
నామదోషంబు లగ్నిమాంద్యములు బుట్టు ।
పాకమతియైన పక్వంబుగాక యున్న
వ్యాధులు పరంపరారీతి నవతరించు॥ ౧౫॥

తా॥ స్నేహంబుల పాకంబులు మృదువు లనియు ఖరము లనియు చిక్కణంబు లనియు మూడువిధంబుల నుండును. అందు పాకము చేయ బడియుండు స్నేహమునందలి కల్కభాగము వ్రేలి కంటుకొను స్థితియం దుండిన నట్టిపాకము మృదుపాక మనంబడును. స్నేహంబునందలి కల్కము ముద్దగట్టి మైనమువలెనుండిన నయ్యది చిక్కణపాకము నాబడును. మరియు కల్కము చేతితో నలుపదగి యిసుకవలె గరగరలాడుచుండిన ఖరపాక మనం బడును. వీనిలో మృదుపాకయుక్తంబగు తైలంబు నస్యంబుల కుపయోగింప దగును. ఖరపాకముగలది అభ్యంగమునకును చిక్కణపాకవిశిష్టము వస్తియం దుపయోగించుటకును సేవించుటకును ఉపయోగింపవలయును. సుశ్రుతాచార్యులు ఖరపాకము వస్తికుపయుక్తమని నుడివెను. మరియు పాక మధికమైన అజీర్ణవ్యాధులను అగ్నిమాంద్యమును కలుగజేయును. పాక మల్పమైన పరంపరగ రోగములం గలుగ జేయును.

క॥ పాకము వచ్చుట దైవము
గాకం దెలియంగ దరముగాదిది కతనన్ ।
పాకము మహాప్రయత్నము
చేకొని వైద్యులకు నెరుగజెల్లును బుద్ధిన్॥ ౧౬॥

తా॥ తైలంబులకు గలుగు పాకములయొక్క స్థితిగతులు దైవంబు నకుందక్క నితరులకు దెలియ శక్యముగాకయుండును. గాన వైద్యుడు మంచి బుద్ధి నుపయోగించి పాకపద్ధతులను మహాప్రయత్నంబున తెలిసికొనుట యుక్తము.

—॥ స్నేహపీడనక్రమము. ॥—

సీ॥ పతివ్రతవతిచేత బాలికచేనైన
గోమయంబున భూమి కొంతయలికి ।
ముగ్గులనిడి విప్రముఖ్యుల బూజించి

లలి చతురశ్రమండలమొనర్చి।
అష్టదిక్పాలుర నర్చించి పూర్ణకుం
భము బెట్టి యెడమ వస్త్రమున జుట్టి।
విఘ్నేశ్వరుని నిల్పి వ్రీహ్యాదు లష్టది
క్కులనుంచి కూర్చిన శాలనడుమ।
నేత దీపముగావించి గీతవాద్య
నాదములు మ్రోవ నప్పాత్రమీద నునిచి।
క్రొత్తవస్త్రమునంబట్టి కొద్దికొద్ది
వడపుచును యుగ్మదండంబు బిడువదగును॥ ౧౭॥

తా॥ సువాసినియు పుత్రవతియునగు యువతిచేగాని కన్యకచేగాని సమపరిమితంబుగనుండు భూమిని గోమయముచే నలికించి ముగ్గులు మొదలగు వానిచే నలంకరించి బ్రాహ్మణులు మొదలగువారిం బూజించి నలుచదరముగ మండలముంగల్పించి అష్టదిక్కులయందు నష్టదిక్పాలుర నావాహనాదులచే పూజించి ఆమండలంబున నెడమభాగంబున కుంభము నొకదానినుంచి దానికి వస్త్రంబునుజుట్టి విఘ్నేశప్రతిష్ఠాపనమాచరించి తూర్పుమొదలుకొని ఎనిమిది దిక్కులందును క్రమముగ వడ్లు, కందులు, పెసలు, ఉలవలు, అనుములు, మినుములు, ఆలచందలు, నూవులు అను నీయష్టధాన్యంబుల నునిచి వాని నడుమ నుంచబడిన బియ్యముపై నేతితో దీపమునుంచి మంగళవాద్యములు మ్రోగుచుండ నాకుంభమునునిచి నూతనవస్త్రము నాకుండపైజుట్టి దానిలోనికి కాచబడియుండు తైలమును వడపి జంటకొయ్యతో మెల్లగ నా తైలంబును కుండలోనికి విడువవలయును.

## — తైలపాకదోషములు. —

ఉ॥ చిరుగులులేనియట్టి మడత జేయని దట్టపుక్రొత్తవస్త్రమున్।
బరువడిగూర్పగాదగును బాన ద్రవింపుచు నున్న కోకయున్।

జఱిగినమంచివాసనల జెందకయున్న దుగంటమాడుచో ।
నరయఁగరోగవంతునకు నాయువు లేమి నెఱుంగ జెల్లెడిన్ ॥౧౮॥

తా॥ స్నేహంబుల వడపోయునపుడు బొనకు చినుగులు లేనిదియు మాసికలు వేయబడనిదియు దట్టముగునదియునగు నొక నూతనవస్త్రమును గట్ట వలయును. తైలంబును పీడించుసమయమున వస్త్రము చినిగినను బొన చిల్లువడి కారినను సువాసన రాకుండినను తైల మడుగంటుటకాని మాడుటగాని సంభవించినను తైలము నుపయోగింప నుద్దేశింపబడిన రోగి యాయుర్దాయము దృఢముకానిదని యెఱుంగదగును.

—⁀ వడపోయదగని ఘృతములు. ⁀—

గీ॥ తిక్త షట్పల గుగ్గులుతిక్త వాశ
పంచగవ్యంబు సుకుమార మంచితముగ ।
దాధికంబును వడబోయ దగవు రూక్ష
కృశతి నష్టేంద్రియులుగాని కుశలులకును॥ ౧౯ ॥

తా॥ రూక్ష గుణముకలవారును మిగుల చిక్కినవారును నష్టేంద్రియులును కాక దృఢముగనుండువారి కుపయోగించునపుడు తిక్తకఘృతము, షట్పలఘృతము, గుగ్గులుతిక్తఘృతము, వాశాఘృతము, పంచగవ్యఘృతము, సుకుమారఘృతము, దాధికఘృతము వీనిని వడపోయకనే యుపయోగింపవలయును. పైకనుపరచబడిన వ్యాధులుకలవారికి వడపోసి యుపయోగింపవలయును.

—⁀ తైలరక్షణము. ⁀—

సీ॥ ఇబ్భంగి నొడపోయ నింపారు తైలమిం
చుక హుతాశన వినాయక దినేశ।
ముఖుల కాహుతి జేసి ముదువంబు బంగారు
వెండి మృణ్మయమేని వెలయుపాత్ర।

లోనుంచి గూనకు లోహకంకణ మణి
మాలికల్ మెడగట్టి మదగజేంద్ర।
కుంభమందున తైలకుండ గట్టిగనుంచి
బ్రాహ్మణాశీర్వాద భాషణములు।
ఛత్రచామర భేరికాశంఖమురజ
తతులుమ్రోయంగ భవనప్రదక్షిణంబు।
దిరిగి యుత్తరమున దూర్పు దిక్కునైన
దాచదగు నొక్క మంగళస్థలమునందు॥ ౨౦॥

తా॥ పైజెప్పంబడిన తెరంగున బాగుగ నొడబోసి సిద్ధముచేసి యుంచిన తైలంబున గొంతభాగమెత్తి అగ్నిహోత్రుడు, వినాయకుడు, సూర్యుడు మొదలగు దేవతలనుద్దేశించి హోమము జేసి తక్కిన తైలమునంతయు మట్టికుండయందైననో లేక వెండి బంగారు పాత్రంబులయందుననో బోసి లోహముచే చేయబడిన కడియము మణిమాలికలు మొదలగువాని నాపాత్రపు మెడకు తగిలించి యాతైలపాత్రంబును గజకుంభస్థలమున నునిచి ఛత్రచామరాదులు భేరి మొదలగు మంగళవాద్యములు మొదలగు వైభవంబులతో గృహప్రదక్షిణము చేయించి యారోగ్యశాలయం దుత్తరమునగాని తూర్పునగాని యాపాత్రమును భద్రపరచి యుంచవలయును.

క॥ ఎరుగక శాస్త్రోక్త క్రమ
మరమరగావింప వస్తు వర్థము పట్టన్।
నెరవిధులు తప్పుచోటన్
జెరుచున్ భూతములు క్రియల సిద్ధుల నెల్లన్॥ ౨౧॥

తా॥ అజ్ఞానంబున శాస్త్రపద్ధతుల మార్చినను ద్రవ్యధనముల విషయమగు విధులను లోభాదులవల్ల విడిచినను భూతంబులు క్రియవలన కావలసి

యుండు కార్యసిద్ధిని జెరిచివేయును. కాన విధుల నతిక్రమింపక ద్రవ్యమునకును ధనమునకును లోభమునందక నౌషధముల జేయవలయును.

## —౽ ధన్వంతరిపూజ. ౽—

మ॥ మదిధన్వంతరి పూజనంబొసగి సమ్యగ్జ్ఞాన సంపూర్ణసం ।
మదవైద్యుంగన కాంబరాభరణ శుంభద్ధాన్యరత్నాదులం।
దుదినర్చించినచో నిరంతరము సంతోషించి సర్వేశ్వరుం ।
డుదయంబిచ్చునిరోగభావమిడు పూర్ణోత్సాహసంపన్నుడై॥

తా॥ ఇట్లీ తైలపాకవిధియంతయు ముగిసినపిదప మనస్సున ధన్వంతరికి పూజలనాచరించి వైద్యశాస్త్రమున సంపూర్ణమగు జ్ఞానము కలిగియుండు వైద్యశ్రేష్ఠుని బంగారము వస్త్రములు ఆభరణములు ధాన్యము రత్నములు మొదలగుదానినిచ్చి బూజించినచో సర్వేశ్వరుడగు నాభగవంతుడు లో సంతసమంది అభివృద్ధిని ఆరోగ్యమును కలుగంజేయును.

## —౽ లేహ్యములు. ౽—

గీ॥ తైలపాకవిధులు తగ లేహ్యములయందు
కొన్నికొన్ని గీలు కొల్పజెల్లు ।
జేయదగిన మరివిశేషరీతులు శాస్త్ర
సమ్మతముగ దెల్పి సంగ్రహింతు॥ ౨౩॥

తా॥ తైలపాకంబులయందు చేయదగు ప్రక్రియలలో కొన్నిటిని లేహ్యములయందుగూడ నుపయోగింప జెల్లును. అట్లు సామాన్యవిధుల విడిచి విశేషముగ లేహ్యముల కేర్పడియుండు విధులను శాస్త్రపద్ధతి కనుగుణముగ నిచ్చుట కూర్చెద.

## —౽ లేహ్యవివరణము. ౽—

గీ॥ ఆసవము మాక్షికంబు లేహ్యంబు గుడము
జెప్పనొప్పు నరిష్టాఖ్యజెంది రెండు ।

భేదములనుండు నవి లేహ్యపేయము లన
నాద్యమగు సాంద్ర మంత్య మచ్ఛత్వమొందు॥ ౨౪॥

తా॥ ఆసవము, మాక్షికము, లేహ్యము, గుడము, అరిష్టము అను నీ నామంబు లేకార్థకములై యుండును. ఇట్టి నామసమూహముచే చెప్పబడు నది లేహ్యమనియు పేయమనియు రెండు తెరంగుల గలిగియుండును. అందు లేహ్యము ముద్దగను పేయము ద్రవముగను నుండును.

క॥ పాకమువలనన్ సుగుణో
ద్రేకము గావించు లేహ్య మిటువలె గుణముల్ ।
లేక ఫలమిడదు పేయము
పాకానుగుణత్వమొదవి ఫలమిడునదియున్॥ ౨౫॥

తా॥ లేహ్య మధికమగు పాకమునందును గాన సుగుణముల నధికముగ కలుగజేయును. పేయ మిద్దానివలె గుణము నీయజాలదు. అదియు బాగుగ పాకము నందె నేని పాకానుగుణంబుగ ఫలంబుల నిచ్చును.

గీ॥ వారిమితి దెల్పకున్న ద్రవ్యమున కదియు
పదిగుణంబులు గావింప బరిఢవిల్లు ।
అమలముగ లోహపాత్ర లేహ్యంబులందు
గూర్పదగు మృణ్మయమునైన గూర్పంగవచ్చు॥ ౨౬॥

తా॥ అరిష్టపాకంబుల నుపయోగింపవలయు కషాయంబునకు జలపరిమాణ మావిధియందు దెలుపబడనిచో కషాయద్రవ్యంబులకు పదిరెట్లు చేర్చుకొనవలయును. అరిష్టాదుల పచనంబున లోహపాత్రము నుపయోగించుట యుత్తమము. లేనిచో మృణ్మయపాత్రము నుపయోగింపవచ్చును.

—( మృద్భాండ దృఢీకరణము. )—

క॥ సీసపు రేకులు ముందుగ
భాసురసంగతుల నూరుపలములు నిగురన్ ।

నాసిగను గూర్చి గాచుట
చే సాంద్రతగూన బలము జెంది దృఢంబా॥　　౨౭॥

తా॥ లేహ్యాదుల వండుట కుపయోగింపబోవు భాండము దృఢముగ నుండుటకై ముందుగ నాకుండయందు నూరుపలముల సీసపుముక్కలుబోసి కుండనిండుగ నీరుంచి బాగుగ నిగురునట్టులగాచిన కుండయొక్క యవయవము లన్నియు నిబిడంబులై దృఢముగ బలము కలిగియుండును.

—( జలమానములు వాని యుపయోగము. )—

గీ॥ చెల్లు భాండభై షజ్య సంసృష్టులనగ
మూడువిధముల జలమానములును లేహ్య ।
తైలములు జేయువేళ క్వాథంబు జేయు
వేళ నీమానములు గూర్ప వెలయుబోవు॥　　౨౮॥

సీ॥ పాత్రశుష్కతచేత బరగిన ద్రవ్యశు
　　ష్కతచేత జలమింకుకతన భాండ ।
మానంబు పాబడ్డచోను పాదాంశంబె
　　పాదంబు భైషజ్యపాలు కెచ్చు ।
పలచతుష్కము దగు ప్రస్థంబునకు గూర్ప
　　సంసృష్టిమానంబు శాస్త్రరీతి ।
పరగ ముప్పదిరెండు పలముల కుంచంబు
　　సలిలంబు గూర్చంగ సంఘటించు ।
ప్రస్థమానంబు రెట్టించి పాదభాగ
పలములను గూర్పగా నెనుబది పలములు ।
నిట్టికుంచంబు గొందరు రెట్టిగొనక
ఫలము లిరుబది గూర్తురు పైనిమితుల॥　　౨౯॥

తా॥ భాండమానమనియు, భైషజ్యమానమనియు, సంస్పృష్టిమానమనియు ముత్తెరంగులగు జలమానములు కలవు. వీనిని తైలారిష్టంబుల కుపయోగింపబడు కషాయంబుల గాచునెడ నుపయోగించుట యావశ్యకము. ఆమానంబుల పద్ధతి యెట్టిదనిన? పాత్రంబులయందు ద్రవద్రవ్యంబులు చిరకాలముండిన నందు కొంతభాగమింకి తరిగిబోవును. అట్టి భాండసంబంధమగు తరుగుదును పూర్తిజేయుటకై నధికముగ నుపయోగింపబడు జలముయొక్క పరిమితికి భాండమానమని పేరు. ఇట్టి భాండమానముకొరకు తైలారిష్టముల కుపయోగింపబడు కషాయము గాచునపుడు భాండము లోహమయముగాని ప్రాతదిగానిదైనచో నియమితపరిమాణమగు జలంబులకు నాలుగవభాగము నధికముగ జేర్చవలయును. భాండము క్రొత్తదై మృణ్మయమైనచో నింక నధికముగనే చేర్చవలయును. ఇట్లే జలంబులయం దనేకద్రవ్యముల జేర్చునపు డాద్రవ్యంబులు కొంతనీటి నింకునట్లు జేయును. అట్టిదానిని పూర్తిజేయుటకు చేర్చబడుదానికి భైషజ్యమానమని పేరు. ఈభైషజ్యమానముకొరకును నియతములగు జలంబులలో నాల్గవభాగంబు నధికంబుగ జేర్చవలయును. మరియు అనేకప్రస్థముల పరిమాణముగల ద్రవంబుల జేర్చవలసియుండెనేని కొలుచునపుడు ప్రతిసారియు ప్రస్థంబున (కుంచమున) గొంత యంటుకొనిపోవును. అట్టి తరుగును పూర్తిచేయుటకు జేర్చబడునది సంస్పృష్టిమానమని చెప్పబడును. ఈమానముకొరకు ప్రతిప్రస్థమునకును నాలుగుపలము లధికముగ జేర్చవలయును. ఇట్లగునపుడు శాస్త్రపద్ధతి ననుసరించినచో జలంబుల కొలతకు ముప్పదిరెండు పలముల పరిమాణముగల ప్రస్థము నుపయోగింపవలయును. ఇట్టి ప్రస్థమును "ద్విగుణంయోజయేదార్ద్రం కుడవాదితథాద్రవమ్" అను శాస్త్రవిధి ననుసరించి రెట్టించి పాదభాగంబులగు జలమానంబుల నధికముగ జేర్చిన నేర్పడు నెనుబది పలములను ప్రస్థమునకు పరిమాణముగ నేర్పరచుకొని తైలారిష్టముల కషాయంబుల కుపయోగించుకొనవలయును. ఇట్టిపద్ధతి నవలంబించినచో జలమధికమగునుగాన ముప్పదిరెండుపలముల పరిమితిగల కుంచంబునకు జలమానమునకుగాను ఇరువదిపలము లధికముగ జేర్చి యేబదిరెండు పలముల పరిమాణము

గల ప్రస్థమును పైకషాయంబుల కుపయోగింపదగునని కొందరాచార్యులు నుడివెదరు.

—॥ అరిష్టకషాయ పాకక్రమము. ॥—

క॥ సారంబులు మూలంబులు
నారయకొమ్మలును త్రోళ్ళు నాకులు కాయల్ ।
గూరిచి నిరుబది దినములు
నారని మంటలనుగాచ నమలతరంబౌ॥ ౩౦॥

తా॥ పైజెప్పబడిన క్రమంబున పరిమాణము నేర్పరచి చేవలు దుంపలు కొమ్మలు పట్టలు ఆకులు కాయలు మొదలగు కషాయద్రవ్యముల నన్నిటిని మృదుకఠినాది భేదంబుల నెరిగి వెనుకచెప్పబడిన చొప్పున కాలనియమమును పాకనియమమును అనుసరించి చేర్చుచు నిరువదిదినములు విడువక కాచుచుండిన స్వచ్ఛమగు నరిష్టమున కుపయోగించు కషాయమేర్పడును.

—॥ మతాంతరము.॥—

క॥ ఇరుబదియైదు నరిష్టము
నిరుబది రెండైనదినము లింపగు గాచన్ ।
నెరిపదు నెనిమిది మధ్యమ
మరయగ పదునారు మృదులమగు వస్తువులన్॥ ౩౧॥

తా॥ ద్రవ్యంబులు కఠినములైనచో నిరువదియైదుగాని యిరువదిరెండుగాని దినంబులును ద్రవ్యము మధ్యమమైనచో పదునెనిమిది దినంబులును ద్రవ్యము మృదులమైనచో పదునారుదినంబులును కాచవలయును ఇటులైనచో నరిష్టకషాయము గుణకరమని కొందరిమతము.

—॥ ఆత్రేయమతము. ॥—

సీ॥ కరకము గలిసిన క్వాథంబు నెలగాచ
నమరు ... ... ... ...

తా॥ కరకకాయల సంబంధము గలుగునపుడు అరిష్టముల కుపయోగిం పబడు కషాయము సారమధికమగుటచే ఒకమాసము దినములు కాచవలయు నని యాత్రేయుని యభిప్రాయము.

—॥ అరిష్టకషాయావతరణము. ॥—

.........నష్టావశేషము జలంబు।
గాచిచల్లారు వెన్కను వడపోసిక
షాయంబు నల్తూము సంఘటించి।
పలశతంబు గుడంబుగలిపి పన్నెండుప
దేను నిర్వదియైదు దినములకును।
త్రెడ్డునగలయంగ ద్రిప్పుచు మెల్లన
వండంగ దగుచిరం బుండు గుడము।
రెట్టిగావించ .................

తా॥ కషాయ కల్పనకొరకుంచబడిన జలంబుల నెనిమిదవభాగము మిగులునట్లు కషాయంబునుగాచి చల్లారినతరువాత ద్రవ్యంబులపిడిచి వడపోసి నాలుగుతూముల (ఒకద్రోణము) పరిమాణముగల యీకషాయంబున నూరు పలంబుల బెల్లమునుచేర్చి గరిటతో మెల్లగ కలియునట్లు కలుపుచు పన్రెండు లేక పదునైదు మతాంతరంబున నిరువదియైదు దినములవరకు మెల్లగ కాచ దగును. చిరకాలమువరకు నిలువయుండవలయు నరిష్టంబుల బెల్లంబును వెనుక జెప్పబడినదానికి రెట్టి (రెండునూరులపలములు) గ చేర్చవలయును.

—॥ బెల్లమునకు శుద్ధి. ॥—

............గుడశుద్ధిరీతి ముందు
దెల్పబడిన కషాయంబు దేటపడగ।
గూడ త్రిఫల కషాయంబు గూర్చిశుద్ధి
సలుపదగు చిత్రమూల కషాయమునను॥ ౩౭॥

తా॥ ఆయా అరిష్టంబుల జేర్చబడు పాతబెల్లమును వాని వాని నుప యోగింపబడు కషాయంబులయందు జేర్చిన శుద్ధియగును. (అట్లు శుద్ధమైన బెల్లమును అరిష్టపాకంబులయందు చేర్చదగును). లేక త్రిఫలముల కషాయంబున గాని చిత్రమూలపు కషాయమునగాని చేర్చిన బెల్లము శుద్ధమగును.

—( క్రొత్తబెల్లమును శుద్ధిజేయుక్రమము. )—

గీ॥ క్రొత్తబెల్లమైన గూరిచి యినుమడి
చింతబూదినీళ్ళుచేర్చి కలిపి ।
నురుగు వచ్చుదాక బరువడి గాచిన
శుద్ధిబొందు గుడము సొంపుమీర॥　　33॥

తా॥ బెల్లము క్రొత్తదైనచో దానికి రెండురెట్లుగ చించాక్షారోదకము (చింతబెరడును కాల్చి భస్మముచేసి దానిని * క్షారకల్పమున జెప్పినటుల క్షారముజేసి దానిని యుక్తిగ నీటియందుకలిపి తేర్చిన జలము.) చేర్చి నురుగుకట్టువరకు బాగుగ గాచిన శుద్ధియగును.

“క్వాథాభావే గుడస్యేష్టం జీవంత్యంభసి శోధనమ్ । ఫాణితీకరణం తుల్యం చిత్రకాంబుద్రవేగుడమ్ ॥” “అరిష్టకషాయంబులగానిచో పాల కూరకషాయంబునగాని చిత్రమూలపు కషాయంబునగాని చేర్చి ఫాణితీకరణము (నురుగు వచ్చునంతవరకు బెల్లమును ద్రవములయందుచేర్చి కాచిన “ఫాణిత” మనబడును) చేయవలయును” అని గుడశోధనప్రకరణమున విశేషము గన బడుచున్నది.

—( తేనెకు శుద్ధి. )—

క॥ క్షీరము నీరంబైనను
తోరంబగు తేనె కెనిమిదోభాగము సొం ।

* చూడవలగుచ్చుము. “మా ఆయుర్వేదపరిభాష” ౧౦౬ పుటలోచూడునది.

పారఁగ గూరిచి చిక్కఁగ
నారయ గాచంగ తేనెకది శుద్ధియగుఁ॥ 3౮॥

తా॥ తేనెయొక్క పరిమాణంబునకు నెనిమిదవభాగము పాలనైనను నీటినైనను తేనెయందు గూర్చి నీరు ఇగిరి తేనెమాత్రము మిగులునంతదనుక గాచిన నదియు తేనెకుశుద్ధియగును.

శుద్ధిచేయబడునపుడు తేనెయొక్క పాకమునుగురించి “ మను శేషంభ వేద్యావత్తావత్పక్త్వావతారయేత్ । క్షిప్తంజలేనిమగ్నంస్యా దథ వాపిచ్ఛిలం భవేత్ । వస్త్రేథవాపిలేపిస్యా న్మధుపాకస్యలక్షణమ్॥ ” “ జలమునుగాని పాలనుగాని తేనెయందుచేర్చి తేనెభాగముమాత్రము మిగులునట్లు కాచవలయును. అట్లు కాచబడిన తేనెను నీటియందు వైచినప్పుడందు మునిగినను జిగురుకలిగినను గుడ్డకురాచినచో నంటుకొనినను దానికి పాకము కలిగినదని తెలియదగును. అట్టిపాకము కలుగునంతవరకును కాచవచ్చును ” అని సంస్కృతమున చెప్పబడియున్నది. ప్రాచీనగ్రంథముల తేనె వినియోగించు క్రమమును దెల్పుసమయమున “శీతెమనువిని క్షేపేత్ ” అనియు, “ఉష్ణముష్ణార్తముష్ణేచ ఉష్ణంచోష్ణైర్హంతితత్.” అనియు బోధించెడి యాయుర్వేదాచార్యుల శాసనవాక్యములజూడ విషగుణ స్వభావముగల భ్రమరాదులచే సంగ్రహించబడిన తేనెకు ఉష్ణస్పర్శమునైన నంగీకరించిన ట్లగపడదు. ఇట్టి విషయమున నీ గ్రంథకర్తచే జెప్పంబడిన మధుశోధనకు మూలమెద్దియో నాదెలిసినకొలది యాయుర్వేదగ్రంథముల గానరాకున్నది. అయినను ఈవైద్యపుంగవుండు యవన అగస్త్య సంప్రదాయములయందు కాచిన తేనె నుపయోగించుటయు లేక వేడిపదార్థముల జేర్చుటయు సహజముగనుండుటచే నద్దానిని స్వీకరించెనో లేక ఉష్ణముగు తేనె ప్రత్యక్షముగ విషదోషములు లేనిదగుటచే నిట్లు వక్కాణించెనో యూహించజాల.

## —॥ లేహ్యోపయోగిక గుడ పాకలక్షణము. ॥—

సీ॥ కాచిన *లేహ్యంబు కంచు బంగారంపు
పాత్రయందునగాని బట్టి రెండు।
వ్రేళ్లలోతున నీళ్ళు విశదంబుగా బోసి
లేహ్యపుబిందువు లీలనుంప।
నడుమను గోడుగత్తి నవ్యవర్ణముగల్గి
పరిమళింపుచు రాయి భంగి మునుగ।
మంచి చిహ్నములని మదిలో నెఱింగి గో
మయ మార్ద్రి సైకత మయినగాని।
ఆర్ద్రవస్త్రముపై దింప నర్హమగును
తెడ్డునంటిన బుగ్గలు తేటపడిన।
పాక మదిగాదు నీళ్లలోపలను మునుగ
పాకమగు నిప్పుపైపైన పరిమళింప॥ ౩౫॥

తా॥ లేహ్యమునకుపయోగించు బెల్లపుపాకము తెడ్డున కంటుకొనుచు ఘనమై తీగలు సాగుపాకమునకు వచ్చినవెనుక కంచు పాత్రయందుగాని బంగారుపాత్రయందుగాని రెండంగుళములలోతున నీరుబోసి అందు పాక మొకచుక్క వైచినపుడది బుగ్గగలేచి మంచివర్ణమును పరిమళముఁగలిగి రాయివలె నానీటియందు మునిగిన సరియైన పాకమునకు గురుతుగ నెఱింగి గోమయముపైగాని తడియిసుకపైగాని తడిగుడ్డపైగాని యాపాకపుపాత్రమును దింపుకొనవలయును. కొందరు బుగ్గలుగలేచి తెడ్డున కంటికొనినమాత్రముననే యది పాకలక్షణము కాదనియు నీళ్ళలో వైచినప్పుడు మునిగినను నిప్పుపై వైచినపుడు సుగంధము కలిగి యుండినను పాకలక్షణమనియు జెప్పెదరు.

---

* ఇచ్చట లేహ్యశబ్దము బెల్లపుపాకమునకు పర్యాయముగ నెఱుంగునది.

"అప్రాప్తపాకమంగారే స్థాపయిత్వాపునఃపచేత్" క్రిందకు దింపిన వెనుక పాకము రాకుండుట తెలియవచ్చె నేని తిరుగ నిప్పులపైనుంచి పాకము వచ్చునంతదాక కాచవలయునను విశేషము సంస్కృతమున గనబడుచున్నది.

—( ప్రతివాపచూర్ణ పరిమాణము. )—

క॥ అమరగ ప్రతివాపము లే
హ్యామునం దష్టాంశముం దశాంశకమైనం।
గొమరారగ షోడశభా
గమునైనం గలుప గుణము గలుగుచునుండున్॥ ౩౬॥

తా॥ ప్రతివాపచూర్ణము లేహంబున కెనిమిదవభాగంబుగ నుండవలయునని కొందరందురు. పండ్రెండవభాగంబుగ నుండవలయునని మరికొందరు చెప్పెదరు. పదునారవభాగముగ నుండవలయునని యింకంగొందరు వచింతురు.

—( ప్రతివాపచూర్ణమును కలుపురీతి. )—

క॥ ప్రతివాపమొనగ జెదరిన
గతి నుండలు గట్టకుండగల్పుచు మెరుగు।
ప్పతిలంగ మెట్టుచును తా
మ్రతరంబగు బుద్బుదము లమర పాకమగున్॥ ౩౭॥

తా॥ పైజెప్పినరీతిగ లేహ్యంబుల కిట్లు ప్రతివాపచూర్ణంబును కొంచము కొంచముగ చేర్చి చూర్ణమంతయు చెదరి లేహ్యంబున వ్యాపించులాగున నుండలు గట్టకుండ అడుగంటనీయక చక్కగ గరిటెచే కలుపుచుండునది. ఇట్లు కలుపుచుండు సమయమున ఎఱ్ఱనిరంగుగల బుడగలు లేచిన పరిపక్వమైనదిగ నెరుంగునది.

"పాకేతు పేయారిష్టస్య యదాదర్వీప్రలేపితా। రక్తానాంబుద్బుదానాంచ సముత్పత్తిర్యదాభవేత్। క్షౌద్రస్యేవయదాస్వల్ప తను ఫేనప్రదర్శ

నమ్ । సంస్పర్శేతు యదాంగుళ్యా తంతుమత్తాతు జాయతే । తతఃసుపక్వం విజ్ఞాత్వా లేహవచ్చావతారయేత్'' పేయమను నరిష్టమునకు జేయుఃపాకము గరిటెకంటుకొనుచు తేనెవలెనే ఎఱ్ఱనిబుడగలు గలుగుచు కొద్దిగ కొద్దిగ మరుగులుకట్టుచు వ్రేళ్ళతోనొక్కిన తీగలు సాగుచునుండవలయును. అట్లైన చక్కగ పాకము కలిగినదని యెఱిఁగి లేహమువలె దింపుకొనవలయును. అని సంస్కృతమున నిచ్చో విశేషము కలదు.

—⁓ లేహ్యాదుల తేనెను జేర్చుక్రమము. ⁓—

క॥ పాకము వచ్చిన వెనుకం
జేకొని ప్రతివాపమొసగి స్థిరమగు తేనెం ।
గైకొని గూర్పగవలయుఁ
శ్రీకరమగు నన్యపాత్ర జేర్పగవలయుఁ॥  ౩౮॥

తా॥ పైజెప్పబడిన తెరంగున పాకము గలిగినవెనుక నందు ప్రతివాపచూర్ణంబును జేర్చినపిదప తేనెనుకలిపి మరియొకమంచిపాత్రయందు నద్దానినునుపవలయును.

ఇచ్చట "ప్రతివాపితచూర్ణంతత్ క్షిప్రంపాత్రాంతరేక్షిపేత్ । స్నేహారిష్టాదయస్తస్మాత్పాత్రాత్ క్షిప్రమనుద్ధృతాః । యతోభవంత్యతిక్రాంతపాకాః ప్రక్షీణశక్తయః॥" అను నీవాక్యముచే ప్రక్షేపణద్రవ్యముల జేర్చినపిదప పాకము వచ్చినతోడనె యాలేహ్య స్నేహ అరిష్టాదుల నాపాత్రనుండి వేరొక పాత్రయం దుంచవలసినదనియు అట్లు జేయనిచో నాలేహ్యాదులు విశేషమగు పాత్రవేడిమిచే తపింపంబడి ఖరపాకమునొంది హీనవీర్యములగుననియుం సంస్కృత భేషజకల్పమునుండి దెలియుచున్నది.

—⁓ అరిష్టాదుల నుంచదగిన పాత్రనియమము. ⁓—

క॥ తైలంబులు లేహ్యంబులు
చాలగ జేయుటయు బాన సత్వము జెడు నీ ।

లీల మఱియొక్క పాత్రను
గిలింపుచు సంస్కరణమొగిని జేయదగున్॥ ౩౯॥

తా॥ అరిష్టపాకంబునకు నిషపాత్రము నే యుపయోగింపవలయును. అట్లుగాక మృద్భాండము నుపయోగించునెడల నద్దానిచే ననేకపర్యాయంబులు తైలంబులుగాని లేహ్యంబులుగాని వండిన భాండము బలముచెడును. అట్టియెడ మరియొక భాండమును గ్రహించి విధివిహితంబగు సంస్కారము నాచరించినపిదప నట్టిభాండము నుపయోగింపదగు.

సంస్కృత భేషజకల్పమున కుంభసంస్కారమిట్లు చెప్పబడియున్నది. "లోహభాండేచ మృద్భాండం యథోక్తక్రమసంస్కృతమ్। ప్రాక్తోయదుగ్ధమధ్వాజ్యతైలాద్యన్యతమోషితమ్। స్వేషు స్వేషుకషాయేషు చిత్రకక్వథితేథవా। జంబుక్షీరద్రుమాదిత్వక్కషాయేవా చిరోషితమ్। తతోబిల్వకపిత్థామ్రమతులసీమాతులుంగజైః। పత్రైః కుశైశ్చ బహుశో ఘృష్టయేదాతపే స్థితమ్। బహిస్సమంతాత్సశ్లక్ష్ణజతునా పరిమార్జితమ్। వేష్టితం దృఢవస్త్రేణ చర్మణా వల్కలేనవా। రజ్జుభిస్త్రిగుణైర్వేత్రదళైర్వంశత్వచాథవా। బధ్నీయాన్మురజాకారం గవాక్షాకృతివా దృఢమ్। శీతోష్ణవాతమశక కీటలూతాదిశాంతయే। యథోక్తైశ్చూర్ణితైర్ద్రవ్యైః స్వాద్వామ్లమగధోద్భవైః। నాత్యచ్ఛసాంద్రమేవాత్ర ల్లింపేత్ పక్వమధుప్లుతైః। వాసితం వివిధైః పుష్పైః స్వగంధైశ్చమ్పకాదిభిః। గుగ్గుల్వగరుచూర్ణేన ఘృతయుక్తేన ధూపయేత్। లవంగం జాతికోశంచ కుంకుమం కక్కోలీఫలమ్। త్రిజాతకంచ కర్పూరం కస్తూరీమృగనాభికమ్। శ్లక్ష్ణం పిష్ట్వా తతః పశ్చాత్కృష్ణమాత్రం సుధూపయేత్। అరిష్టం శీతమన్యద్యః పక్వతద్ద్రాంశమిశ్రితమ్। ఏవం సుసంస్కృతే భాణ్డే త్రింశమాత్రం వినిక్షిపేత్॥" లోహభాండము లేనియెడల మృద్భాండమును పైగనుబరచినప్రకారము సంస్కరించి దానిని లేహాదులుంచుట కుపయోగింపవలయును. అట్టిభాండము ఉపయోగించుటకుపూర్వము జలముగాని పెరుగుగాని తేనెగాని నేయిగాని నూనెగాని పోసి వాడుకొనినదిగ నుండవలయును, లేక ఆలేహాదుల నుపయోగింపబడిన

కషాయములుపండి యుంచబడినదిగ నుండవలయును. లేనిచో చిత్రమూలము గాని నేరేడు పాల మొదలగు చెట్లయొక్క చెక్కలుగాని వేసి కాచిన కషాయముబోసి యుంచవలయును. అట్టిభాండమును ఎండయందుంచి మారేడు వెలగ మామిడి తులసి మాదీఫలము అనుచెట్ల యాకులచేతను దర్భగడ్డిచేతను బాగుగతోమి ఆకుండకు పైభాగమున మెత్తనిలక్కను పూయవలయును. దానిపై దృఢమగు వస్త్రమునుగాని తోలునుగాని భూర్జాదివృక్షములపట్టలను గాని బాగుగజుట్టి దానిపైని శీతోష్ణములు గాలి దోమలు కీటకములు సాలె పురుగులు మొదలగువానియొక్క బాధ శమించుటకు ముప్పరివేసిన త్రాటి చేనైనను పేముయొక్కగాని వెదురుయొక్కగాని పేళ్లచేనైనను మద్దెలకు గాని గవాక్షమునకుగాని కట్టునట్లు బాగుగ నల్లికవేసి కట్టవలయును. పిమ్మట నాయాలేపాదులకు జెప్పబడిన ద్రవ్యములుగాని చిత్రమూలముగాని లవంగ ములుగాని చూర్ణముజేసి కాచిన తేనెయందు కలిపి మిగులదట్టమును ఎత్తును కానుండునట్లు కుండకు లోభాగమున పూయవలయును. తరువాత నాకుండ యందు సుగంధయుక్తములగు చంపకాది పుష్పములువేసి వాసనపట్టించి గుగ్గిలముయొక్కయు అగరుయొక్కయు చూర్ణములను నేతిలోకలిపి పొగవేసి కుండయందు పట్టవలయును. అనంతరము లవంగములు, జాపత్రి, కుంకుమ పూవు, వాకుడుకాయలు, త్రిజాతములు (లవంగపత్రి, దాల్చినిచెక్క, ఏలకులు), పచ్చకర్పూరము, కస్తూరి వీనిని కర్షప్రమాణమెత్తి మెత్తగనూరి నిప్పులయందువైచి కుండకుధూపము వేయవలయును. ఇట్లు సంస్కారముచేయబడిన కుండయందు ఇతరపాత్రమునందు వండబడిన అరిష్టమును మరునాడు చల్లబడినతరువాత కాచిన తేనెతోకలిపి మూడుభాగము లుంచవలయును. అనగా మూడుభాగము లరిష్టమును ఒకభాగము తేనెయుచేర్చి యుంచవలయుననుట.

### — అరిష్టకల్పనమున గుడాది ప్రమాణము. —

క॥ నలుతూము కషాయము శత
పలములు బెల్లంబుగల్పి పరిశుద్ధినిరం।

జిలు తేనె గుడములో సగ
మలరంగా గూర్పగుణము లమలత కెక్కున్॥ ౫౦॥

తా॥ నాలుగుతూములు (ద్రోణము లేక ౧౦౨౪ పలములు) పరిమాణము గల యరిష్టకషాయంబున నూరుపలముల బెల్లంబును శుద్ధి జేయబడిన తేనె బెల్లపుపరిమాణమునసగమును (ఏబదిపలములు) చేర్చినచో నాయరిష్టము సుగుణయుతంబై వెలయును.

—॥ మతాంతరము. ॥—

సీ॥ తైలంబు తేనియ తగఘృతంబును రెండు
భాగముల్ రోగంపు భావమెరిగి।
గూర్పగదగు ... ... ... ...

తా॥ అరిష్టములు లేహ్యములు మొదలగువానియందు తేనె, నేయి, నూనె యను నీమూటిని జేర్చవలయునెడల నివియన్నియుచేరి రెండుభాగము లుండునటుల జేర్పవలయును. లేనిచో వాత పిత్త కఫములస్థితి ననుసరించి వాని వాని నధికముగ జేర్పవచ్చును. ఎటులనిన:-వాతాధిక్యమున నూనెను, పిత్తాధిక్యమున నేతిని, శ్లేష్మాధిక్యమున తేనెను నధికముగ జేర్చవలయునని భావము. మరియు పైమూడుద్రవ్యములను ప్రత్యేకముగగాని రెండురెండుగాని మూడును జేర్చిగాని దోషములను సాత్మ్యము (అలవాటు) ననుసరించియు నుపయోగింపందగు. లేక పైమూడుద్రవ్యములను వాతపిత్తకఫముల ప్రకోపముల ననుసరించియు సాత్మ్యములననుసరించియు లేహ్యమునకు తైల క్షౌద్ర ఆజ్యములు మూడును సముదాయమున మూడుభాగములుగను లేక రెండుభాగములుగను. లేక ఒక్కొకభాగముగను జేర్చవలెనని విశేషముగ వేంకటేశపండిత వ్యాఖ్యనుండి దెలియుచున్నది.

—॥ అరిష్టపాకానంతరకృత్యము. ॥—

... ... ...లేహకుండిక మూకుడు
మూసి కోకనుజుట్టి మురువమైన।

మన్నునుజుట్టి బేర్కొన్న ధాన్యములోన
ప్రాగ్భాగ మీశాన్య భాగముననను ।
చేతెడు లోతుగా బాతి మాసము పది
యేను దినంబులకైన దీయ ।
గుణ మతిశయిల్లు వైద్యుని మణిసువర్ణ
ధాన్యరాసుల సంతుష్టిధరుని జేసి ।
యాపధము మూడునాలవ యంశమైన
నిడదగును ఈనిచో గుణమీయ బోదు॥ ౮౧॥

తా॥ అరిష్టము పక్వంబైన వెనుక నాకుండను మూకుడునుమూసి గుడ్డను జుట్టి చీలనిచ్చి ధాన్యరాశియందు తూర్పుభాగమునగాని ఈశాన్యభాగమున గాని చేతెడు లోతున పాతి ఒకమాసముగాని లేక పదునైదుదినములుగాని యుంచి దీసిన మిగుల గుణమునిచ్చును. ధాన్యపుటంబునుండి దీసిన వెనుక మణి సువర్ణాదులచే వైద్యునిబూజించి సంతుష్టుంజేసి యాయౌషధంబున మూడవ భాగముగాని నాలవభాగముగాని వైద్యున కీయవలయును. లేనిచో గుణముల నీయంజాలదు.

“ధాన్యస్థకుంభముఖతః ప్రసర్పతి యదా బహిః । అరిష్టోష్మా సుసంపక్వం తదానీం తం సముత్క్షిపేత్ । తతశ్చ స్నేహపాకోక్త విధానేన సమర్చితమ్ । అరిష్ట భేషజాగారె స్వనుగుప్తం వినిక్షిపేత్॥” ధాన్యమున పుటము వేయబడియుండు కుంభముఖమునుండి అరిష్టము పైకిపొంగి వెడలినయెడల బాగుగ పక్వమైనదని యెరింగి స్నేహపాకమున జెప్పబడినట్లు పూజలనుసల్పి అరిష్టము నుంచు గృహమున బాగుగదాచి యుంచవలయును” అని యిచ్చట సంస్కృత భేషజకల్పమున విశేషము గనుబడుచున్నది.

—॥ జలాదుల న్యూనాధిక్యమున గల్గుదోషము. ॥—

క॥ జల మధికమైన మదికిం
పలరని గంధంబు నరుచి గల్గును న్యూనం।
బలరించిన గుణహీనత
గలుగుచు జెడి శోష దప్పి గావించు వెసన్॥ ౪౨॥

తా॥ అరిష్టాదిపాకములయందు జలభాగ మెక్కువయయ్యేనేని పుళ్ళి వాసనబుట్టుటయు ఔషధము రుచివిహీనమై యుండుటయు కలుగును. అయ్యది తక్కువయ్యేనేని ఔషధముయొక్క వీర్యము తగ్గుటయేగాక శోషము దప్పి మొదలగు దుర్గుణములను కలిగించును.

సీ॥ ఔషధం బాధిక్యమైన రోమ్మున నొప్పి
యరుచి తక్కువయైన యగ్నిమాంద్య।
మగు స్వరసాధిక్యమై క్రిముల్ వైవర్ణ్య
మిడు తక్కువై దోష మెచ్చి చెడును।
గుడమెక్కువై క్రిమి పడిశము నరుచియు
తక్కువై శోష సత్వంపు హాని।
ప్రతివాప మెక్కువబడ శోషబుట్టు న్యూ
నంబుగా జెడి దీపనంబు జెరుచు।
మిక్కుటౌ తేనె నోరెండు మెలగు రూక్ష
గుణము దాహంబు నదిజాలకున్న కంపు।
చమురధికమైన గౌరవసరణి జేయు
జాలకుండిన సత్వనాశంబు జేయు॥ ౪౩॥

తా॥ లేహాదులయం దౌషధభాగ మధికమైన హృదయమున శూలయు నరుచియు బుట్టును. తక్కువయయ్యేనేని యగ్నిమాంద్యమును కలిగించును.

స్వరస మధికమయ్యేనేని క్రిములు కలుగుటయు గంగు జెడుటయు సంభవించును. తక్కువయయిన దోషముకలిగి శక్తిహీనమగుటచే నౌషధము చెడిపోవును. బెల్ల మధికమైనచో క్రిములుబుట్టి పడిశమును అరుచిని బుట్టించును. తక్కువయైన నంజును బుట్టించును. ఔషధవీర్యము చెడును. ప్రతివాపచూర్ణ మధికమగునేని శోషను కలిగించుటయు తక్కువయయ్యేనేని ఔషధముచెడి అగ్నిమాంద్యంబును కలిగించుటయు సంభవమగును. తేనెయధికమగునేని ఔషధమునకు రూక్షమును బుట్టించుగుణముకలిగి ముఖశోషమును కలిగించును. తాపము కలుగును. అది తక్కువైనచో దుర్గంధముకలుగును. స్నేహ మధికమైనచో శరీరమునకు గురుత్వము (ఒడలిబరువు) నిచ్చును. తక్కువయయినచో ఔషధమునకు శక్తి తగ్గిపోవును.

క॥ న్యూనం బధికము గాకయె
మానుగ వస్తువులగూర్ప మహితంబైయ।
న్యోన్య గుణంబు లొసంగుఁ
దానే లేహంబు రోగతతులం ద్రుంచుఁ॥　　౭౭॥

తా॥ కావున లేహాదులంజేరు ద్రవ్యంబులన్నియు నధికములుగాని తక్కువగాని కాకుండునట్లు సరిగకూర్చుకొని సిద్ధముజేసినచో పదార్థములన్నియు పరస్పరము గుణమును పోషించుకొనుచు నితరౌషధసహాయ మవసరములేక లేహంబులే సకలరోగముల నివర్తింపజాలియుండును.

—⟩ అభయాలక్షణము ⟨—

క॥ అభయాకారము దెల్పెద
శుభమగు నభయంబు క్రొత్త సుబలము వృత్తం।
బు భరంబు దూచగర్షము
రభసము నీరమున మునుగు రాయిపగిదిగఁ॥　　౭౮॥

తా॥ ఓ పార్వతి! కరకకాయయొక్క స్వరూపమును వివరించెదవి నుము. కరకకాయ క్రొత్తదై బలము కలిగి గుండ్రముగనుండి తూచిన కర్షప్ర మాణము బరువుకలిగి నీటవైచిన రాతింబోలె మునుగునదై యుండిన శుభక రమై వెలయును.

గీ॥ దీనికేమి తక్కువైనను కరకంబు
గుణమునిడదు నదుల కూలములను।
వనుల శైలములను వరుసగ నుత్తమ
మధ్యమాధమంబు లగుచు బుట్టు॥ ౨౬॥

తా॥ పైజెప్పబడిన గుణములలో నేవి తక్కువైనను కరకము త్తగుణ ముల నీయంజాలియుండదు. ఇయ్యది నదీతీరంబుల బుట్టినది యుత్తమమయ్యు వనప్రదేశంబుల బుట్టినది మధ్యమమయ్యు పర్వతంబులబుట్టినది యధమమయ్యు జన్మమును బట్టియు గుణమును బట్టియు త్రివిధ భేదంబులం గలిగియుండును.

—॥ అభయాపరిమాణము ॥—

సీ॥ పదికరకంబులు పలమనగను జెల్లు
పదిపలంబులు నూరు పరిఢవిల్లు।
వేకరకంబులు వెస నూరుపలములు
పదిపలంబులు కుంచ మొదవుచుండు।
పలములు నూరైన భాసిల్లు తులము...

తా॥ పది కరకకాయ లొకపలము పరిమితి గలిగియుండును. నూరుకర కలు పదిపలముల పరిమాణముండును. వేయికరకంబులు నూరుపలంబులు. పదిపలం బుల కరకంబు లొకకుంచ(ప్రస్థ)మని కొందరందురు. నూరుపలములైన నొక తులము. (ఔషధంబులయం దుపయోగింపబడునపు డీపరిమాణంబుల సరిజేసి యుపయోగింపవలయును. అనగా తూనికకు కాయలసంఖ్య తగ్గనేని జలంబుల

మునుగునట్టి కాయలనువైచి తూనిక సరిచేసుకొనవలయును. తూనికకు కాయల సంఖ్య హెచ్చైనేని తూనికకుసరియగునట్లు కాయలను తగ్గించుకొనవలయును. కాలస్థితినిబట్టి కరకల తూనికవిధికి సరిపడదుగాన నీపద్ధతి యేర్పరచబడినది).

—॥ అభయాసంస్కారము. ॥—

.....................................గీ॥

మూత్రమునం దహోరాత్ర ముంచి।
పగులంగగొట్టి చక్కగ విత్తు వదలించి
యిగురంగ వండ సొంపుగ మెలంగు।
మూడుదినములు గోమూత్ర మున్న బలము
నొడిచి వండంగ నెక్కువై బడయుపైని।
బోసి వ్రక్కలుగావించి పొలుపు మిగుల
బెల్లమునవండి దాచంగ పేర్మి దగును॥  ౪౭॥

తా॥ పైజెప్పబడినట్టులు విహితగుణయుక్తములైయుండు కరకముల నొకరాత్రింబగళ్ళు గోమూత్రమున నానవైచి తరువాతదీసి పగులగొట్టి విత్తులను దీసివేసి నీరుబోయక యిగురునట్లుడికించిన సంస్కారము నందియుండును. మూడుదినములు గోమూత్రంబుననుంచి తరువాత వానినెత్తి పగులగొట్టి బెల్లపుపాకమున వండి యుంచదగునని కొందరు వచింతురు.

“అహోరాత్రనిమగ్నాస్తాః పరేహానిసముద్ధృతాః। తీక్ష్ణాగ్రాభిశ్శలాకాభిః ప్రతుద్యబహుశస్త్వచి। అర్ధాంగుళాంతరచ్ఛిద్రా గోమూత్రేమర్దితాః పునః। దర్వ్యావఘృష్యవిపచే స్నిగ్ధలంమృదునాగ్నినా। క్షిప్త్వాస్వేస్వేకషాయేవా ప్రతుద్యైతాఃపచేత్తథా” ఇట్లొక యహోరాత్రకాలము గోమూత్రమున నానిన యీకరకాయలను మరుదినమెత్తి పదునగునినుపకడ్డీలచే అరంగళము లోతుకు కలుగునట్లు పైచర్మమునందంతటను పొడిచి తిరిగి గోమూత్ర

మునవైచి నలుపుచు గరిటతో ద్రొక్కుచు నీరంతయు నిగురునట్లుడికించ వలయును. లేక గోమూత్రమునకు బదులుగ నాయాయరిష్టములకు జెప్పిన కషాయముల నుపయోగించి పైజెప్పినట్లు చేయవలయును. అని సంస్కృతమున నిచ్చుట విశేషముకేఁడు. మరియు "చతుర్గుణేతుగోమూత్రే పచహ్నా త్రిష్మ జ్యాస్థితా స్త్రియహామ్ । పక్త్వా ప్రతుద్యసూచీభి స్తస్మిన్నేవపునఃపచేత్ । దర్వీప్రలేపినాతేన ప్రలిప్యంతేయదాభయాః । తదాసలేహముల్లిఖ్య క్షిపే త్క్వాథగుడాన్వితే । ఇత్యాహురన్యేమునయః పథ్యాసంశోధనక్రమమ్॥" కరకకాయలకు నాలుగంతల గోమూత్రమున కరక్కాయలనువైచి నిప్పుసెగలపై మూఁడుదినములుంచి వండి తరువాత నాకరక్కాయలకు సూదులతో బొక్కలుపొడిచి తిరిగియు గోమూత్రముననేవైచి వండవలయును. ఇట్లామూత్రమునకు జిగురుపాకము కలిగి గరిటెకంటుకొనెడి స్థితికలిగినవెనుక నందలి కరకకాయల కంటుకొనెడి స్థితియుం దాలేహముతోకూడకలిపి ముద్దగనెత్తి బెల్లముతోకూడియుండు కషాయమున వేయవలయును. ఇట్లు కొందరుమునులు కరకకాయలకు శుద్ధినిచెప్పెదరు" అని మరియొక విధముగు శుద్ధిగూడ చూపబడినది.

## —॥ అభయాపాకము. ॥—

సీ॥ ఇటుజేయ కరకంబు లింపుప్రయోగింప
నలక్వాథమున బెల్ల మమరవైచి ।
సంస్కారకరకంబు సంధించి పంద్రెండు
దినములు వండఁగ దేజరిల్లు ।
పాకహీనత నిరువదిదినంబులుగాచ
పాకంబు గుభగుభధ్వనుల నుడుక ।

నుడికిన కాయలో నున్నరసంబు దీ
పము బెట్ట వెలిగిన పాకమనుచు।
నొక్కమతము తేనె చక్కెర ప్రతివాప
మొనరగలిపి కరక ముడుకు వెనుక।
కరకబీజ మెప్పుడు కాటుకవలె నుండు
నదియె ధాన్యపాకమౌ దలంప॥ ౪౮॥

తా॥ పైజెప్పబడినతెరంగున సంస్కారము చేయబడి కరకకాయలు ప్రయోగంబుల నుపయోగింప మిగుల నర్హంబులైయుండును. అరిష్టవిధియందు చెప్పబడినచొప్పున సిద్ధముచేయబడియుండు కషాయంబున యథోక్తముగ బెల్లమువైచి అందు సంస్కరించబడిన కరకంబుల నుంచి పండ్రెండుదినములు కాచవలయును, సరియగుపాకము కలుగనిచో నిరువదిదినములు వండవలయును. గుభగుభమను ధ్వనిని కలిగించుచు నుడికిన నయ్యది పాకలక్షణము. ఉడికినకాయలయందుండు రసంబునుదీసి యందు వత్తిందడిపి దానిని వెలిగించిన చిటపటధ్వనిలేక మండినచో నదియపాకలక్షణమని కొందరు వచింత్రు. అట్లు పాకముకలిగినవెనుక విధిననుసరించి యందు తేనె శర్కర ప్రతివాపచూర్ణము వీనిం జేర్చవలయును. అభయారిష్టమును ధాన్యపుటము వేసినవెనుక నాబీజముల పగులగొట్టిన లోపలి మజ్జ కాటుకవలెనుండిన నయ్యది ధాన్యపాకమనబడును.

"హరీతకీంచనిష్పీడ్య తద్రసంస్రావయేజ్జలే । క్షణాన్మజ్జతిచేత్పక్వలక్షణం ప్రాహు రుత్తమమ్॥" అభయాపాకమున కుపయోగింపబడిన కరకకాయలను దీసి పిడిచి యారసమును నీటిలోవైచిన నయ్యది వెంటనే మునిగెనేని యదియు పాకమని కొందరు వచింతురని మరియొక పాకలక్షణముకూడ సంస్కృతభేషజకల్పమున చూపబడినది.

— తేనెగలుపుట. —

క॥ కరకము గలిసిన లేహ్యము
మెరుగమరుఁ మూఁడు నెలలు మించినమీఁదన్ ।
బరువడియు దేనె గూర్పఁగ
స్థిరతరగుణ జాల మొసగి దీర్ఘాయు విడుఁ॥ ౪౯॥

తా॥ కరకకాయల భాగము చేర్చి సిద్ధముచేయఁబడు లేహంబులు సిద్ధమైన వెనుక మూఁడుమాసములుంచి పిదప యందు తేనెం జేర్చినచో నట్టిదానిని సేవించువారికి మిగుల స్థిరమగు గుణమును కలుగ జేసి దీర్ఘాయుష్యమునిచ్చును.

— గుడరహితాభయాపాకము. —

గీ॥ కరకబీజంబు లెడలించి కలయనూరి
స్వరసమున క్వాథమున గాని వరుసమూఁడు ।
దినములునువండి తైలాదు లునిచి ధాన్య
రాశిలోఁ దాచ గుణములు రమణ కెక్కు॥ ౫౦॥

తా॥ కరకకాయలయొక్క గింజలను తీసివైచి మెత్తగదంచి విధివిహితమగు స్వరసంబునగాని కషాయంబునగాని వరుసగ మూఁడుదినములుడికించి స్నేహములు శర్కర మొదలగువానిని వైచి ధాన్యపుటంబిడిన మంచిగుణంబుల నిచ్చును.

ఇచ్చట "గుడేనరహితానాంతు పథ్యానాంపాక ఉచ్యతే" అని ప్రారంభించి పాకమంతయు జెప్పి "తల్లేహంపాతయేదప్సు బిందుశ్శీర్ణపాకవత్ । బిందోర్విశరణాభావే మాత్రాం తైలాజ్యయోః క్షిపేత్ । అవతార్యప్రతీవాప్యమాశు దద్యాద్యథోదితమ్" ఆపాకంబును బొట్టుబొట్టుగ జలముల యందు విడువవలయును. అట్లువిడిచిన బిందువు జలమున కలిసిపోక యుండెనేని పాకము కలిగినదనియెరింగి విధివిహితపరిమాణ విశిష్టముగ నూనె నేతుల

నందువైచి దింపుకొని ప్రతీవాపము జేర్చవలయును. అని పాకలక్షణము మూలమున చూపబడియున్నది మరియు "చిరాచ్ఛృష్యతిచేత్తత్ర మాత్రయా స్నేహమావపేత్" చిరకాల ముంచబడిన యీలేహ మెండిపోయె నేని యథా పరిమితమగు నేయి చేర్చవలయునని విశేషమొకటి చూపబడియున్నది.

ఇదిగాక "నిదిగ్ధి కామృతావాశా ముస్తారిష్టైఃకుకూలకైః|జలంపక్త్వాప్యమ్మణి తతోగుగ్గులుం పరిశోధయేత్। అథవాగుగ్గులుం తత్ర త్కషాయే సుపరిస్రుతే| నిధాయకించిత్క్వథిత ముష్ణీభూతంసముచ్ఛ్రితమ్|సభాండంభ్రామయిత్వాతు పాత్రేఽన్యస్మిన్ పరిస్రితే। నిషిచ్య తృణకేశాశ్మకంటకాదీన్ వ్యపోహయేత్। నిర్యాసంనిర్మలంశుద్ధం తస్మాదాశుసమాహరేత్। యోగేషు యోజయేత్సమ్యగితికేచిత్ప్రచక్షతే" వాకుడు, తిప్పతీగ, అడ్డసరము, తుంగగడ్డలు, వేపచెక్క, వీనిని జలములయందువేసి ఊకనిప్పుపైనుంచి కాచుచు నాగూవిరియందు గుగ్గిలమునువండి శుద్ధిచేయవలయును. అనగా నీద్రవ్యములువేసి కాచబడుచుండు భాండమునకు గుడ్డకట్టి యాగుడ్డయందు గుగ్గిలముంచి పైనమూసి మంటవేయుచుండిన గుగ్గిలము పక్వమగును. అట్లువండిన శుద్ధియగునట. లేక పైజెప్పబడిన ద్రవ్యములను ప్రత్యేకముగ కషాయములుదీసి యాకషాయంబులయందు గుగ్గిలమును వేసి యాకషాయము వేడియెక్కునప్పుడు కుండను బాగుగ కలియ ద్రిప్పి మరియొకపాత్రయందు వడపోసి ఈవిధముగ నాగుగ్గిలమందుగల గడ్డి వెంద్రుకలు రాళ్ళుకర్రముక్కలు మొదలగు నితరపదార్థముల దీసివైచి చల్లారిన తరువాత కషాయపుటడుగు భాగమున గడ్డకట్టియుండు గుగ్గిలమునెత్తి యోగములయందు చేర్చుకొనవలయును. అను నీరెండువిధములగు గుగ్గులు శోధనములును సంస్కృత భేషజకల్పమున గలవు.

మరియు నీయాశ్వాసమున స్నేహప్రుతాది పాకములు మొత్తముగను వేర్వేరుగను తత్తత్పాకముల విషయమై తెలియదగిన జలమానములు భాండాది సంస్కారములు మొదలగువాని వివరణముతో గూర్చి చెప్పబడియున్నవి. అందిరువదిమూడవపద్యము మొదలు గ్రంథాంతమువరకు ఆసవాది పరికల్పన

ములు చూపబడినవి. అట్లు చూపుచు "అరిష్టము, ఆసవము, మాక్షికము, లేహ్యము, గుడము అనునివి యేకార్థబోధకములనియు నియ్యవి లేహ్యమునియు పేయమనియు రెండుతెఱంగుల నుండుననియు అందు లేహ్యము సాంద్ర (ముద్ద) పాకముగను పేయ మచ్ఛ (ద్రవ) పాకముగను నుండుననియుచెప్పి యిరువది నాలవపద్యము మొదలు ముప్పదియొనిమిదవపద్యమువరకు లేహ్యపాకం బును అది మొద లేబదియవ పద్యమువరకు అరిష్టపాకంబును వివరింపబడినవి. ఇందు మాక్షికపదముయొక్క స్థానమున సంస్కృతభేషజకల్పమునందు క్షోద శబ్ద ముపయోగింపబడియున్నది. మరియు శార్ఙ్గధరాది గ్రంథములయం దీవిష యములను చూచిన "యదపక్వౌషధాంబుభ్యాం సిద్ధం మద్యం స ఆసవః" "పరిమితి భేదములతోఁగూడి పక్వములుగాని ఓషధులును పరిభాషల ననుస రించి జలమునుచేర్చి సిద్ధముచేయబడిన మద్యమాసవము" అనియు "అరిష్టః క్వాథసాధ్యస్స్యాత్" "పరిభాషానుసారముగ ఓషధులను జలంబులయందు వైచి కషాయముగాచి యాకషాయముచే సిద్ధముచేయబడునది అరిష్టము" అనియు "క్వాథాదీనాం పునఃపాకా ద్ఘనత్వంస్యాద్రసక్రియా । సోఽవ లేహశ్చలేహశ్చ" "కాచబడిన కషాయాదులను తిరిగికాచి ఘనభావము (ముద్దకట్టుట) ను పొందించుట రసక్రియయనబడును. దీనికే అవలేహమనియు లేహమనియు పేర్లు" అనియును సమానార్థకములుగ నిచ్చుట గ్రహింపబడిన ఆసవారిష్ట లేహపదంబులకు వాచ్యములగునవి భిన్నములగు పాకములుగనుం డునట్లగుపడుచున్నయది. ఈగ్రంథంబునను ప్రతిజ్ఞకు పిమ్మట చేయబడిన వివ రణమున లేహ్యముయొక్కయు అరిష్టముయొక్కయు విధానప్రకారము లగు పడుచున్నయవి. దీనిని బట్టిచూడగ అరిష్టము అచ్ఛాకారముగ నుండునదియని తెలియదగియున్నది. ఈసందర్భమునంతయు విచారించిచూచినచో ఆసవారి ష్టాదు లిచ్చుట సమానార్థకములుగ చెప్పబడినను ఆసవారిష్టములు పేయభేద ములుగను లేహ్య మాక్షిక గుడములు లేహ్యభేదములుగను మొత్తమున నివియ న్నియు గుడయుతములుగ జేయబడు పాకములలో కించిద్భేదయుక్తములగు విధానములనియు నిర్ణయించుట యుక్తముగ దోచుచున్నయది.

క॥ అని జగముల నేరికిమున్
మనమున దెలియంగరాని మహిత క్రమమున్।
విని పార్వతి పరమేశ్వరు
వినుతింపుచు జెందె ప్రమద విస్తారంబున్॥ ౯౧॥

—॥ ఆశ్వాసాంతము. ॥—

మ॥ పరమోదారరిపుప్రహార జగతీభారప్రధాధార దు।
స్తరసంసారలతాకుఠార విపదుత్తారప్రకాశోప హా।
ర రమాధార సుమేరుధీర వరహార ప్రార్థిమందార భీ।
కరదైతేయవిదార నీలజలదాకార ప్రసాదాలయా॥ ౯౨॥

చ॥ జలధర నీలధీధితివిశాల లసత్కరుణాలవాల ని।
ర్మలతనువర్ణ చేలలసమాననునోహరలీల లోకకా।
శల కృతిమూలవంది సురసాల రమాసురతావిలోల మం।
జులగుణజాల పంచశరసుందర వేంకటశైలమందిరా॥ ౯౩॥

క॥ నారాయణ తారాపతి
భారాజితవదన భువనభారాధారా।
ధారాధరసమ జగదా
ధారా ధీరా రథాంగధర గంభీరా॥ ౯౪॥

గద్య॥ ఇతి శ్రీ వేంకటేశ్వరవరప్రసాదలబ్ధోభయవిధకవితారసామోదశుక బహుపాదకులకలశజలధిశీతపాద శరణ్యాపాదనందన వేంకటాచార్యవిరచితంబగు భేషజకల్పంబను వైద్యశాస్త్రంబునందు తైల లేహ్యప్రకారంబన్నది చతుర్థాశ్వాసంబును సర్వంబును సంపూర్ణము.

తా॥ ఇత్తెరంగున లోకంబుల నేటికి నెఱుగరాని మహోదారములగు వైద్యకపద్ధతుల నన్నిటిని పరమేశ్వరుం డెఱుంగించుటయు పార్వతియెఱింగి యమ్మహానుభావుని నుతింపుచు నతులంబగు సంతసంబు నొందెను.

——:O:——

మ॥ పదియుం దొమ్మిది జేరునూఱులకుపై పద్నాలుగుం గూర్పగా ।
విదితంబై దగు క్రైస్తవాబ్దమున దావిఖ్యాతమై యొప్పుచుం ।
గదితంబౌ మడిశెంబరంపు దగునీ గల్యాణమాసంబునం ।
పదితో జేరెడు నెన్మిదౌదివసముం బ్రాపించి జెన్నారనీ॥

శా॥ ఆనందంబను వత్సరంబున ౯ సత్పౌషాఖ్యమాసాదిమ ।
స్థానంబందు దళింపురెండవతిథిం సచ్ఛుక్రవారంబునం ।
నానామాన్య భిషగ్గణోచితవిధుల్ నాణెంబుగా దెల్పు చ ।
న్యూనాధిక్యగతిం బ్రకాశిక సుపూర్ణోపేతమై రాజిలుం॥

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్న సింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీశ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రీ చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"ప్రకాశిక" యను భేషజకల్పగ్రంథ
తాత్పర్యమున చతుర్థాశ్వాసము
స మా ప్త ము.

———

శ్రీః.

# తప్పొప్పులను దెలుపు పట్టిక.

| తప్పు. | ఒప్పు. | పుట | పంక్తి |
|---|---|---|---|
| థన్వం ... | ధన్వం ... | ౨ | ౮ |
| నిష్టుడ ... | నిష్ఠుడ ... | ,, | ౧౪ |
| వార్ధి ... | వార్థి ... | ,, | ౧౯ |
| న్మృగ్ద ... | స్మృగ్ధ ... | ౩ | ౩ |
| గ్రంధా ... | గ్రంథా ... | ,, | ౧౭ |
| గనుగో ... | గనుంగో ... | ౫ | ౧౪ |
| నహి ... | సహి ... | ౭ | ౧ |
| తదెతద్వి ... | తదేతద్ద్వి ... | ౧౩ | ౧౫ |
| మిజ ... | మింజ ... | ,, | ౨౪ |
| యీవి ... | ఈవి ... | ,, | ౨౫ |
| వీని ... | వీనిని ... | ౧౮ | ౭ |
| ముయ్యా ... | ముయ్యా ... | ౨౧ | ౧౨ |
| జీబి ... | జిబి ... | ,, | ,, |
| యట్టి ... | ఎట్టి ... | ,, | ౧౮ |
| నౌష ... | యశౌష ... | ౨౫ | ౧౧ |
| బదేళ్న ... | బదేళ్ళ ... | ౩౦ | ౧౬ |
| తామరు ... | తామర ... | ౩౧ | ౧౦ |
| బును, ద్రా ... | బును: ప్రతివస్తువులు. ద్రా ... | ౩౩ | ౧౨ |
| క్రానుగుయు ... | కానుగును ... | ౩౪ | ౧౦ |
| యీయ ... | ఈయ ... | ౪౫ | ౧౦ |
| యీశం ... | ఈశం ... | ౪౬ | ౧౩ |
| మూషము: ... | మూషయ ... | ,, | ౧౯ |
| ములు ఆరును ... | ములైదును ... | ,, | ౨౪ |
| యిచ్చట ప ... | యిచ్చట పదునాలవ ప ... | ౪౭ | ౧౧ |
| చెదగు ... | చెగు ... | ,, | ౨౩ |

| తప్పు. | ఒప్పు. | పుట. | పంక్తి. |
|---|---|---|---|
| కను ... | కగు ... | ౪౮ | ౨౧ |
| రాజ ... | తాజి ... | ౫౦ | ౨౫ |
| అంగళి ... | అంగుళి ... | ౫౩ | ౨ |
| అంగళ ... | అంగుళ ... | ,, | ౧౬ |
| పక ... | వక ... | ౭౯ | ౧౯ |
| గడగి ... | గడిగి ... | ౮౩ | ౩ |
| కోదకం ... | మోదకం ... | ౮౬ | ౧౭ |
| భావనం ... | ఖాదనం ... | ,, | ౧౮ |
| యాందలి ... | యందున ... | ,, | ౧౯ |
| నది ... | నవి ... | ,, | ౨౩ |
| కషా ... | కషా ... | ౯౩ | ౬ |
| ధమంబు ... | నమము ... | ౧౦౨ | ౧౬ |
| భావ ... | భావి ... | ౧౦౪ | ౨౨ |
| జెర్చ ... | జేర్చ ... | ౧౦౫ | ౨౧ |
| తద్వై ... | తద్వై ... | ౧౧౪ | ౭ |
| చేర్చు ... | చేర్చు ... | ౧౧౮ | ౨౧ |
| వలయుట ... | వలయుననుట ... | ౧౧౯ | ౧౦ |
| ఘృష్టి ... | గృష్టి ... | ,, | ౨౧ |
| వస ... | అడ్డసరము ... | ౧౨౦ | ౧౦ |
| క్వాథ ... | క్వాథ ... | ,, | ౧౯ |
| యూయు ... | యాయు ... | ౧౨౯ | ౮ |
| దకనా ... | దకయా ... | ౧౩౧ | ౩ |
| ఫల ... | పల ... | ౧౩౩ | ౨౪ |
| కుచంబు ... | కుంచంబు ... | ౧౩౪ | ౨౬ |
| క్షీ పేత్ ... | క్షి పేత్ ... | ౧౩౮ | ౧౫ |
| నింకం ... | యింకం ... | ౧౬౦ | ౧౨ |
| శ్చమ్చకా ... | శ్చమ్పకా ... | ౧౮౨ | ౧౭ |

శ్రీమద్ధన్వంతరయేనమః.

# ఆయుర్వేదాశ్రమ గ్రంథమాలయందు

## సంస్కృతమునకు విపులమగు నాంధ్రవ్యాఖ్యాన రూపములుగను ఆంధ్రభాషయందు కేవల గద్యరూపములుగను మాచే సంప్రదాయానుసారముగ వ్రాయబడి ముద్రితములై క్రయమునకు సిద్ధముగనున్న

# ఆయుర్వేద వైద్యగ్రంథములు.

---

☞ శాశ్వతచందాదారులకు మా మాధవనిదానము తప్ప మిగతపుస్తకములు 100-కి 25-ర్పా. తగ్గించి ఇవ్వబడును.

---

| | | | | |
|---|---|---|---|---|
| 1. | మాధవనిదానము - సంస్కృతము. విపులాంధ్రవ్యాఖ్యాయుతము. రోగనిదానాదులం దెలుపు గొప్ప వైద్యగ్రంథము. వెల ... ... | 3 | 0 | 0 |
| 2. | పథ్యాపథ్యము - సంస్కృతము. విశదమగు తెనుగు తాత్పర్యము వ్రాయబడినది. ప్రతిరోగమునకును హితాహితములగు పథ్యాపథ్యములను దెలుపును. వెల ... | 1 | 0 | 0 |
| 3 | ఆయుర్వేదపరిభాష - అనేకగొప్ప ఆయుర్వేదగ్రంథములనుండి సంగ్రహింపబడినది. సంస్కృతమునకు చక్కని తెనుగుటీక. ఆయుర్వేదౌషధములఁ జేయువారు ముఖ్యముగ నెరుగవలసిన విషయము లనేకము లిందుఁగలవు. వెల ... ... ... | 1 | 8 | 0 |

4 అగస్త్యవైద్యము - దక్షిణదేశపు వైద్యసంప్రదాయములను బోధించు తెనుగువచనము. వెల ... 0 4 0

5. ఆయుర్వేదాంగశల్యతంత్రము - ఆయుర్వేదమున శస్త్రచికిత్స నెట్లు కనుగొనినదియు దానినభ్యసించు మార్గములను బోధించు తెనుగువచనము వెల ... 0 4

6 వస్తికర్మము - "పిచికారి" యొక్క స్వరూపమును దాని నుపయోగించు విధమును అందుపయోగింపబడు చికిత్సామార్గములును వ్రాయబడియుండు తెనుగు వచనము. వెల ... ... ... 0 4 0

7. అర్కప్రకాశము - ప్రతిమూలికనుండియు "అరఖుల" దీయుట కుపాయములను వానిచే రోగములను కుదుర్చు మార్గములను ఆయుర్వేదపద్ధతి ననుసరించి తెలుపు గొప్పచికిత్సా గ్రంథము. సంస్కృతమునకు విస్తృతమైన యాంధ్ర వ్యాఖ్యానము వ్రాయబడి యున్నది. వెల ... ... ... 2 0 0

8. భేషజకల్పము - వైద్యప్రక్రియలను తెలుపు సుప్రసిద్ధ ఆంధ్రపద్యకావ్యము. అతి విపులమగు నాంధ్ర వ్యాఖ్యానము కలదు. వైద్యులుమాత్రమే గాక ప్రతి యాంధ్రుడును చూడదగినయుత్తమగ్రంథము. వెల... 1 0 0

9. ఆయుర్వేద(చరిత్ర)ము - ఆయుర్వేదము అందలి విషయములు మొదలగువానిని విపులముగ చర్చించు తెనుగు వచన గ్రంథము. వెల ... ... 0 4 0

# ప్రకృతము ముద్రణములోనుండు ఆయుర్వేద వైద్యగ్రంథములు.

చరకసంహిత – చికిత్సాశాస్త్రములలో నింతటి యుత్తమగ్రంథ మింకొకటిలేదు. దీని విఖ్యాతినిబట్టి ఇందలివిషయముల వివరించుట యనవసరము. ఇది చక్రపాణి, గంగాధరకవిరాజ, యోగీంద్రనాథులు, మొదలగు వ్యాఖ్యాతల వ్యాఖ్యలననుసరించి విపులముగ విశేషవిషయముల కూర్చి రచింపబడిన యాంధ్రవ్యాఖ్యతో కూడియున్నది.

సుశ్రుతసంహిత – శస్త్రచికిత్సను శారీరవిభాగములను దెలుపు విఖ్యాత వైద్యగ్రంథము. ఇది చక్రపాణి, డల్వణుడు మొదలగువారి వ్యాఖ్యానముల ననుసరించి యనేక నూతనవిషయములం జేర్చి అతిప్రౌఢముగ వ్రాయబడిన యాంధ్రవ్యాఖ్యాసహితము. యంత్రశస్త్రములయొక్కయు శారీరవిభాగములయొక్కయు ప్రతిమలిందు ముద్రించబడుచున్నవి. మరియు నిందలి శారీరసంబంధములగు పేరులకు యింగ్లీషుతో గ్లాసరికూడ జేర్పబడియున్నది.

రసప్రదీపిక – సుప్రసిద్ధమైన రసప్రక్రియలను బోధించు తెనుగు పద్యకావ్యము. రసార్ణవాది గ్రంథముల సహాయముచే తేటతెనుగున తాత్పర్యము వ్రాయబడినది. ఇందు తెలుపబడియుండు లోహాదిధాతువులకు ఇంగ్లీషు పేర్లు చూపబడియున్నవి.

ఆయుర్వేదచికిత్సాప్రకాశిక – ఇందు వ్యాధులకన్నిటికిని ఆయుర్వేద సంప్రదాయమున మా స్వానుభవముచే నిశ్చితములైన సులభములగు

కషాయ, లేహ్య, చూర్ణ, స్వరసాది చికిత్సాప్రక్రియలు ప్రతిచోటను దొరకు పదార్థములతో ప్రతివారును జేసుకొనుటకు అనుకూలమైనవి వ్రాయబడియున్నవి.

అష్టభాషావైద్యకనిఘంటువు – మనరాజధానియందలి వైద్యుల వ్యవహారములో గల మూలికలు సంస్కృతము, తెనుగు, అరవము, మళయాళము, కన్నడము, హిందూస్తాని, ఇంగ్లీషు, ల్యాటనీభాషలలో నాయామూలికలు చక్కగ దెలియునటులను సాధ్యమగునంతవరకు ఆమూలికాదుల గుణములతోకూడ వ్రాయబడియున్నది.

నవనాథసిద్ధప్రదీపిక – ఇయ్యడి పేరయామాత్య విరచితపద్యకావ్యము. ఇందు నవనాథసిద్ధులు దేశహితమునకై గనుగొనిన గొప్పగొప్పసిద్ధప్రక్రియలు మెండుగాగలవు.

శారీరము (ఫిజియాలజీ). శారీరవిభాగము (అనాటమీ) – ఈరెండును మాకలాశాలయందలి గొప్ప ఆంగ్లవైద్యవిశారదులచే విరచితములు. ఆంధ్రమున ఇట్టి గ్రంథములు యింతవరకు లేవు. చిత్రప్రతిమలతో ముద్రితము.

మధుమేహము, రాజయక్ష్మ, చలిజ్వరము, విషూచి, ఓషధితత్త్వము మొదలగు గ్రంథములు శాస్త్రచర్చలతో వచనరూపముగ నుండును.

మరియు భావప్రకాశిక, బృందమాధవము, కల్యాణకారకము, రసార్ణవము, రసరత్నసముచ్చయము, రసరత్నాకరము, రసపరిభాష, నిదానపరిశిష్టము మొదలగు గ్రంథములను నాంధ్రవ్యాఖ్యలతోడ ముద్రించుచున్నాడను.

---

## నాగరాక్షరములతో ముద్రణములోనున్న ప్రాచీన వైద్యగ్రంథములు.

ఆయుర్వేదసూత్రములు - నిత్యానందసనాథవిరచిత వ్యాఖ్యాసహితము.
ముద్రణ త్వరలో పూర్తియగును.

| | |
|---|---|
| భేడసంహిత. | మహర్షి భేడవిరచితము. |
| కల్యాణకారకము. | ఉగ్రాదిత్యాచార్య విరచితము. |
| యోగశతకము. | వరరుచివిరచితము. (వ్యాఖ్యాసహితము) |
| ప్రశ్నోత్తరరత్నమాల. | అగ్నివేశ పునర్వసు సంవాదరూపము. |
| భేషజకల్పము. | చద్దనాచార్య వ్యాఖ్యాసహితము. |
| వాగ్భటమండనము. | పండితభట్టు నరహరివిరచితము. |
| చారుచర్య. | భోజమహారాజ విరచితము. |
| ఆయుర్వేదసారము. | రేవణసిద్ధవిరచితము. |
| ఆనందకందము. | మన్థానభైరవసిద్ధ విరచితము. |
| కాశ్యపసంహిత. | మహర్షి కశ్యపవిరచితము. (అతిప్రాచీనము) |
| శివతత్వరత్నాకరము. | కేరళిబసవరాజ విరచితము. |
| భేషజతర్కం. | ప్రాచీనము. |
| రసప్రదీపము. | ప్రాచీనము. |
| నాడీతంత్రము. | ప్రాచీనము. |

మొదలగు గ్రంథములు అనేక గ్రంథముల సాహాయ్యమువలన నాయుర్వేదాశ్రమమున జక్కగఁ బరిశోధింపంబడి ముద్రణమునకు సిద్ధముగనున్నయవి. మఱియుఁ బైగ్రంథములుగాని యింక నితరవైద్య గ్రంథములుగాని యెవరివద్దనైన నుండినయెడల మాకార్యాలయమునకు దయతోఁ బంపిన వందనములతోనందుకొని మాపుస్తకములతో సరిచూచుకొని పంపెదను.

మఱియు ముద్రణానంతరము ముద్రితమగు నొక గ్రంథమునుగూడ నుచితముగ బంపెదను.

వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్లు,
ఎ.వి.ఎస్., ఎ.ఎమ్.బి.,
ఆయుర్వేదాశ్రమం, జి. టి. మదరాస్.

టెలిగ్రాఫ్ అడ్రసు
"పండిట్" మదరాస్.

# శాశ్వతపు చందాదారులు.

---

మా గ్రంథమాలయందలి గ్రంథములు ప్రతి ఆంధ్రునకును ప్రతి ఆంధ్ర దేశపు వైద్యునకును ఇతరవైద్యులకును మిక్కిలియుపయోగమగునట్లు తక్కువ వెలల కీయదలచినారము.

మా గ్రంథములన్నియు చవుకగా కావలయునేని మా గ్రంథమాలకు శాశ్వతపు చందాదారులగుటయే యుత్తమము. శాశ్వత చందాదారులగువారు మొదట చందాధనము నీయనక్కరలేదు.

తాము సంతకము జేసిపంపిన దరఖాస్తు అందగానె ఇదివరకు ప్రకటింపంబడిన గ్రంథములలో నిలవయున్న గ్రంథములన్నియు తమకు వి. పి. గా పంపబడును. తరువాత క్రొత్తగ్రంథములు ఎప్పటికప్పుడు వి. పి. గా పంపబడుచుండును.

చందాదారులగువారు మేము పంపిన వి. పి. లు తిరుగగొట్టకుండగలందులకు యెక్కువగ ప్రార్థించెదము. అట్లు తిరుగగొట్టినవారివద్దనుండి గ్రంథముల పూరా వెలలును మాకగు నష్టమును క్రమముగ రాబట్టుకొనబడును.

కొందరివలె మున్ముందుగ పోషకులవద్దనుండియు చందాదారులవద్దనుండియు ద్రవ్యమును స్వీకరించి ఒకటిరెండు సంచికలనుమాత్రము యెచ్చటనో ముద్రించి బంపియో లేక బంపకయోయుండు గ్రంథమాలలవలె గాక మా గ్రంథమాలయందలి గ్రంథములను ఆంధ్రసోదరుల సౌకర్యమునకై విశేషమగు మూలధనముతో స్వకీయమగు ముద్రణాలయమును యేర్పరచుకొని అధిక ధనవ్యయముతో పుస్తకములను ముద్రించి ముద్రణము పూర్తియైనతోడనే వెలిపి వి. పి. మూలకముగ పంపుచున్నారము.

శాశ్వతచందాదారులుగ నుండగోరువారు ముందుగ ప్రవేశరుసుము క్రింద రెండుఅణాలు పోష్టుబిళ్లలను పంపుకొనవలెను. శాశ్వతచందాదారులుగా నున్నవారికి మా గ్రంథమాలయందలి గ్రంథములన్నిటికిని నియమితములగు ఖరీదులో రూపాయికి నాలుగణాలు తగ్గించి యివ్వబడును. చక్కని కాకితములు చక్కనిఅచ్చు మనోహరమగు బైండుతో జేరిన ఆయుర్వేద వైద్యశాస్త్రగ్రంథములు ఇంతకన్న తక్కువవెలల కిచ్చువారు ఆంధ్రదేశమునం దెచ్చటను లేరని జెప్పగలము.

---

ఆయుర్వేద ముద్రాయంత్రమున ముద్రితము, మదరాస్.

శ్రీరస్తు.

భరతఖండమునందలి కలకత్తా, బొంబాయి, బనారస్,

మొదలగు పట్టనములయందు జరిగిన చిత్రవస్తు మహాప్రదర్శనములయందు

బంగారు పతకములను, మొదటితరగతి యోగ్యతాపత్రములను

శ్రీ శ్రీ శ్రీ గద్వాలమహారాణిగారినుండి మహామారినివారకౌషధములకై

బంగారు పతకమును బొంది

శ్రీమత్పంచమజార్జిచక్రవర్తి సార్వభౌమునిచే "వైద్యరత్న" యను

బిరుదమునుబొందిన ఆయుర్వేదమార్తాండ, భిషజ్మణి

# పండిత డి. గోపాలాచార్యులు, ఎ వి ఎస్.,

గారిచేత, శాస్త్రోక్తముగ తయారుచేయబడిన

# ఆయుర్వేదీయౌషధములు.

ప్రమేహాభంజని:—మధుమేహము, బహుమూత్రము అను క్రూర వ్యాధులను బోగొట్టి, యెట్టియవస్థలోనయినను రోగికి శ్రమ నివారణమును కలుగజేయుటకు నిశ్చయమునయిన యౌషధము. ఈ యౌషధమువలన గుణమునుగాంచిన గొప్పవారనేకులు దీనివలన తమకు కలిగిన అధిక ప్రయోజనమును కృతజ్ఞతాపూర్వకముగ నొప్పుకొనుచున్నారు. వెల రు. 2—8—0.

వజ్రదంతచూర్ణము:—ప్రతిదినము దంతధావనము జేసినయెడల దంతములనుండి రక్తము కారకుండజేసి, దంత సంబంధమగు నితరవ్యాధులను నిర్మూలముచేసి దంతమూలములకు మిగుల దారుఢ్యము గలుగచేయును.

డబ్బా 1-కి 4 అణాలు.

వృష్యయోగము:—వీర్యవృద్ధినిచ్చి బలమును కలుగచేయుటయందు ఉత్తమోత్తమమయినది. మెదడునకు మెదడునుండు నరములకును ప్రధానాద్యవయవములకును పటుత్వమును, రక్తవృద్ధిని, దృఢబలమును కలుగజేయుటయందిది సంజీవివంటిది. వె. డబ్బా 1-కి రు. 1—0—0.

**పూజ్యపాదవటి:**—నరముల నొప్పులను నరముల ఈడ్పులను పక్షవాతములను, చచ్చువాతములను, నిర్మూలముచేయును. హృదయమునకు మిక్కుటమగు బలమును గలుగజేయును. వెల సీసా - 12 - అణాలు.

**పంచానన లేపము:**—ఈ యౌషధము తామరను శుభ్రముగపోగొట్టి విడవకుండ నుపయోగించినయెడల, తిరిగి యెప్పటికి పొడచూపకుండచేయును. వెల డబ్బా 1-కి 8-అణాలు.

**సుఖవిరేచనవటి:**—మాత్ర మినపగింజకంటె నధిక ప్రమాణముండదు అసహ్యములేకుండ సేవించదగినది. మలబద్ధకమును నివారించును. పశిబిడ్డలు కూడ నుపయోగింపనగును. వెల సీసా 1-కి 8-అణాలు.

**అజీర్ణపంచాననము:**—అజీర్ణమువల్ల కలిగెడు అనేక వ్యాధులలో జ్వరము, నిద్రలేకపోపుట, రొమ్ములో బరువు, నిస్త్రాణ, బలహీనము, కడుపు నొప్పి యనునవి పోగొట్టుటకు రాజౌషధము. వెల డబ్బా 1-కి రు. 1.

**తాంబూలవటి:**—ప్రతిదినము తాంబూలముతో నుపయోగించుట కుద్దేశింపబడినది. మిక్కిలి బలమును కలుగజేయుటయేగాక, తాంబూలమునకు రుచిని పుట్టించి నోటిదుర్గంధమును పోగొట్టి, కంఠనాళములకును స్వరమునకును జీర్ణశక్తికిని సహాయముచేయును. 50 మాత్రలుగల సీసా 8-అణాలు.

**కేశప్రసాదనతైలము:**—శిరస్సు చల్లపడునట్లు చేసి వెంట్రుకలు ఊడిపోకుండ పెరుగుటను వృద్ధిచేసి, అకాలమున నెరవకుండునట్లుచేయును. మెరుగునూనెలకు బదులు దీని నుపయోగించుటచే కలిగెడు లాభము అసదృశము. వెల సీసా 1-కి రు. 1.

**భృగువటి:**—రెండురోజులలో శగరోగములను పోగొట్టి మర్మస్థానమునుండి విషజల స్రావమునాపును. దీర్ఘకాలమునుండి బాధింపుచున్న వ్యాధియందు వారముదినముల సేవవలన రోగిని మిక్కిలి మంచిస్థితికి తెచ్చుట నిస్సంశయము. వెల 24 మాత్రలుగల సీసా 1-కి రు. 1—8—0.

**చంద్రకల:**—ఒంటికణతనొప్పులు, అన్నివిధములగు తలనొప్పులు, పడిశము, రొమ్ముపడిశము, కళ్లె, దగ్గు, సామాన్యవాపులు, కీళ్ళవాపులు మొదలగు వాటియందు దీనినిరుద్దినతోడనే, బాధ మాయమగును. ఇది ప్రతి యింటనుండదగిన కుటుంబౌషధము. వెల బుడ్డి రు. 0—8—0.

అశోకవటి:—స్త్రీల దురవస్థలను తొలగించుటకు అమూల్యమయిన యౌషధము. ఋతు సంబంధమగు నొప్పులను, ఇతరజబ్బులను, రజోగర్భాశయములు జెడుటవలన నేర్పడినవ్యాధులను మొదలంటు రూపుమాపుటలో నిస్సందియము. వ్యాధినివారణమయినపిదప గర్భోత్పత్తియు సుఖప్రసవమును ఈ యౌషధ సేవవలన నేర్పడుచున్నవి. వెల సీసా 1-కి 12-అణాలు.

రక్తశోధక:—సవామేహములచేతను, రసదోషములచేతను, యింక ననేక కారణములచేతను, చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. కురుపులు, చీడ, తామర, మేహపొడలు, మొదలగు చర్మదోషములను నిర్మూలము జేయును, నోటిపూతలను, అపుడపుడువచ్చు కండ్లకలకను బోగొట్టును.

వెల బుడ్డి రు. 2—8—0.

అబలాసంజీవిని:—(స్త్రీలకుగలుగు మదమూర్ఛలకు సిద్ధౌషధము) యువతులగు స్త్రీలకు ననేక కారణములచే గలుగు అపస్మారములను, మూర్ఛలను, గర్భాశయదోషములను, పలువిధ మనోవికారములను, బోనడచును. గర్భిణీ స్త్రీలు దీనిని సేవించిన గర్భాశయమునకు మిక్కిలి బలమును, సుఖప్రసవమును, గలుగంజేయును, మఱియు, ఇయ్యది స్త్రీలకేకాక మనుజ సామాన్యముగ సంభవించు మూర్ఛలను అపస్మారములనుకూడ నశింపజేయును.

వెల బుడ్డి రు. 1—8—0.

వృశ్చికదంశ నివారిణి:—తేలుకుట్టినచోట దీనిని రుద్దినయెడల, 5 నిమిషములలోనే కుట్టినచోటకూడ బాధలేకుండునట్లు జేయునని అనేక వేల మహనీయులు గొనియాడుచున్నారు. వెల బుడ్డి 0—8—0.

జంబీరరసాయనము:—(పైత్యములకు మంచిది.) నోట నీళ్లూరుట, తలతిరుగుట, రొమ్మునొప్పి, రొమ్ములోమంట, కడుపులో త్రిప్పుట, వాంతియగుట, పసరువెళ్లుట—ఈ మొదలగు పైత్యవికారములకు మిగులమంచిది. మఱియు, పైత్యాజీర్ణములకు, మిక్కిలి గుణకారి. వెలబుడ్డి రు. 0—8—0.

చ్యవనప్రాశన:—ఉబ్బసము దగ్గులను, క్షయదగ్గులను, సామాన్యపు పొడిదగ్గులను, రొమ్ముపడిశము వలన కఫము జాస్తిగానుండుటను, నివర్తి జేయును. రొమ్మునకు, ఊపిరితిత్తులకు బలమును కలిగించును. క్షయరోగులంతటివారి కసమానపుష్టిని శరీరమునకు శక్తినికలిగించును. బాలురును, వృద్ధులు

నుగూడ సేవించదగును బలమునకు దీసికొను చాపనూనెకంటె (Cod liver Oil) వేయిరెట్లు పనిజేయును. ఉబ్బసమువగయిరోగాలను రాకుండ కాపాడును.

వెల టిన్ను రు. 2—8—0.

అశ్వనివటి:—ప్రతిదినము వచ్చెడి జ్వరములను, దినమువిడిచి దినము వచ్చెడి జ్వరములను, వర్షాంతములవరకు విడువని జ్వరములను, బల్లలతోకూడిన జ్వరములనుకూడ నతిశీఘ్రములో మాయము జేయును. వెల బుడ్డి రు. 0-12-0.

మకరధ్వజ:— రోగసామాన్యములను రాకుండ జేయుటయందును, అనేక కారణములచేత బలహీనతనొందిన వారికి బలమును కలుగజేయుటయందును, హిందూవైద్యశాస్త్రమున నింతటి ఖ్యాతిగలమందు వేరొకటిలేదు. నియ్యది, బంగారు మొదలగు మిక్కిలి విలువగల పదార్థములచేత తయారు చేయబడినది. వెల తు 1-కి రు. 24—0—0.

7 డోసులమందు రు. 1—0—0.

సిద్ధ మకరధ్వజ:—పై మందువలనే, అత్యధికముగ బలమును, మెదడుకు నరములకు శక్తిని కలిగించును. మఱియు నపుంసక దోషములనుకూడ బోగొట్టును. నియ్యది, ముత్యములు, బంగారు, మఱియు యితర లోహములతో చేయబడిన యమూల్యౌషధము. వెల తు 1-కి రు. 80—0—0.

7 రోజులమందు రు. 5—0—0.

నారాయణతైలము:—పక్షవాతములు, చచ్చువాతములు, కీళ్ళ నొప్పులు, వాపులు, శిరోవాతములు, దీనిని పైన రుద్దుటచేత నిర్మూలము చేయును. వెల బుడ్డి రు. 2—8—0.

నాడీవ్రణాంతక:— నారికురుపులకు వజ్రాయుధమువంటిది. గొప్ప వారనేకులు దీనిని యుపయోగించి దీనిపేరు సార్థకమనిరి.

వెల బుడ్డి రు. 0—12—0.

మాతులుంగరసాయనము:—(గర్భిణీ స్త్రీలకు సంజీవి) గర్భిణి స్త్రీలకు అనేక కారణములచే సంభవించు వాంతులు మొదలగు వ్యాధులను, బలహీనమును బోనణచును, మఱియు గర్భాశయమునకు బలమును కలుగ జేయును. అధిక ప్రయాసచే ప్రసవించెడి స్త్రీలకు, బాధయనునది దెలియకనే సులభముగ ప్రసవముజేయుటలో, గర్భిణి స్త్రీల పాలిటికి సంజీవనియిదియే.

వెల బుడ్డి రు. 1—8—0.

వ్రణగోపణి:——గజ్జి, చీడ, పాసినపుండ్లు, కాలినపుండ్లు, వీనిని నిస్సంశయముగ నిర్మూలము జేయును. వెల డబ్బా రు 0—4—0.

వసంత కుసుమాకరం:——బహువిధ మూత్రవ్యాధులకును, మూత్ర మండలిగల తీపు దోషములకును, ఆర్యవైద్యశాస్త్రమున సుత్తమతమౌషధమని ఘంటాపథముగ జెప్పంబడుచున్నది. మఱియు, మధుమేహ బహుమూత్ర వ్యాధులచే గలుగు రాచ కురుపులను రాకుండ జేయును. గుండెకాయ కును, నరములకును, బలమునిచ్చుటలో దీనికి సరిపోల్చుటకు వేరొకయవుష ధము మాకు గోచరముగాకున్నది.

వెల తు 1-కి రు. 30—0—0; 7 రోజులమందు రు. 5—8—0.

ఆత్రేయవటి:——కీళ్ళనొప్పులు, సవామేహవాతనొప్పులు, కీళ్ళవా పులు మొదలగు వానిని, విడువకుండెడు దీర్ఘకాలపు నొప్పులనుకూడ రూపు మాపును. వెల బుడ్డి రు. 0—12—0.

బాలసంజీవనివటి:——ఈ మాత్రలను ప్రతి నిత్యము రేపుమాపువకటి చొప్పున యుపయోగించిన, అజీర్ణములు, దోమువిరేచనములు, జలుబు, దగ్గు, జ్వరము, మొదలగునవి రాకుండయుండును. వచ్చిన నిర్మూలము జేసి ఆరోగ్య మును గలిగించును. పసిబిడ్డల సంరక్షణకుగాను ప్రతికుటుంబమున నుండదగినది.

వెల 50 మాత్రలుగల సీసా 1-కి రు. 0—8—0.

విచిత్రరత్న లేపం:—— చాలాకాలమునుండి పీడించెడు సవాయి పుండ్లు, కొరుకుపుండ్లు, భగందర వ్రణములు, గండమాలా వ్రణములు, ప్రధా నావయవమందలి వ్రణసామాన్యములు, స్త్రీల మర్మస్థలములయందలి వ్రణ ములు, మేహవ్రణములు, మొదలగువానిని శీఘ్రములో గుణము జేయును.

వెల డబ్బా 1-కి రు. 1—8—0.

కదళీకందపాకం:——రక్తవిరేచనములను, నోటివెంట, ముక్కువెంట పండ్లవెంట రక్తముపడుటను, రక్తవమనమును, రక్తకుసుమమును, శరీరతాప మును, ఎదురురొమ్ము అరకాళ్లు అరచేతుల మంటలను, మూత్రనాళమందలి పోట్లు మంటలను బోనణచును. సెగరోగులకుగల మూత్రపు చురుకునకును చాలామంచిది. పసిబిడ్డల కారకములకు సంజీవనియె!

వెల టిన్ను 1-కి రు. 1—8—0.

మృగమదవటి:—కస్తూరి మాత్రలుగల ఒక ఈసీసా ప్రతికుటుంబ ములో నుండవలసియున్నది. సకాలములో నీ మాత్ర లుపయోగింపబడిన యెడల జ్వరముసరాకుండ జేసికొనవచ్చును. మఱియు జలుబు, రొమ్ము పడిశము, సన్నిపాతములను బోగొట్టును. వెలసీసా 1.కి రు 1.

సిద్ధగంధక రసాయనమ్:—రక్తశుద్ధిని చేయుటయందీ యౌషధము నంగల అత్యద్భుతమగు గుణమునుబట్టి చర్మవ్యాధులు కొద్దిరోజులీ యౌషధ సేవవలన నివారణమగుచున్నది. ఏడుదినముల యౌషధమునకు వెలరు. 2-8-0

వాశారిష్టం:—జలుబుతో కూడినట్టిగాని, జలుబులేనట్టిగాని ఉబ్బ సములను నశింపజేయును. క్షయరోగులకు, రొమ్ముపడిశములకు, ఊపిరితిత్తు లకు జేరిన ప్రతివ్యాధికిని, రక్తపిత్తమునకును, రత్నమువంటిది

వెల బుడ్డి రు. 1—0—0.

సౌరణపాకం:— రక్తముతోకూడిన మూలశంఖును అత్యద్భుతముగా కుదుర్చును. మఱియు మొలలతోకూడిన మూల జాడ్యమును కొంతకాలము సేవించిన నివర్తిజేయగలదు. వెల టిన్ను రు. 2—0—0.

స్వర్ణక్రవ్యాదరస:— చిరకాలమునుండియున్న అజీర్ణవాతములకు అమ్లపైత్యములకు అసమానమైనది. కడుపుబ్బరములను, పులితేపులను, బోనణ చును. 7 రోజులమందు రు. 4—0—0.

స్వర్ణవంగం:—శుక్లనష్టములకు, స్వప్నస్ఖలనములకు, సంజీవివంటిది. మఱియు చిరకాలపు శగరోగములను ధ్వంసముచేయును.

7 రోజులమందు వెల రు. 4—0—0.

చందనబలాలాక్షాతైలము:—ఉబ్బసరోగము, క్షయరోగము, పురాణ జ్వరములు, పాండు, తలనొప్పులు, శిరోవాతములు, శరీరతాపము, ఉడుకు— ఇవియన్నియు, ఈతైలముచే నొకటిరెండుతడవలు అభ్యంజనము చేసుకొనిన గుణమగును. వెల బుడ్డి రు. 2—0—0.

ఖండకూశ్మాండలేహ్యము:—ఎండిపోవు శరీరస్వభావముగల బిడ్డలకు పెద్దలకును మాంసమునకు పుష్టిజేయును. క్షయము, ఉబ్బసము, పొడిదగ్గు, కలవార్లకు మిగుల మేలుజేయును. ఊపిరితిత్తులకు మంచి బలమును గలుగ జేయును. వెల టిన్ను 1-కి రు. 2—8—0.

# వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లు,

## ఎ. వి ఎస్., ఎ ఎమ్. బి., వారి

## జీవామృతము.

హిందూదేశమందలి మంచిమూలికలచే తయారుచేయబడినది.

రక్తమును వృద్ధిజేయును
మేహావాతనొప్పులను బోగొట్టును
అన్నివిధములగు బలహీనములను అణచును
పాండురోగులకు మంచిది
గుండెదడను నివారణ జేయును
గర్భకారకములను దురుమును
బాలులకు గర్భిణీలకు నుత్తమము
చనుబాలను వృద్ధబరచును
మూర్ఛలకు మంచిది
మెదడుకు బలము గలుగ జేయును
నరములకు శక్తిని హెచ్చించును
విద్యార్థులకు ప్రాణమిత్రము
ప్రాణశక్తిని హెచ్చించును
క్షయరోగులకు మిగుల మంచిది
కాసరోగులకు అమృతము
గుండికాయకుమిక్కిలి బలమునిచ్చును
ఊపిరి తిత్తులకు అధిక బలముజేయును
ఉబ్బసరోగులకు మిగులహితము

**వెలబుడ్డి 1-కి రు. 3-0-0.**

**12 బుడ్లు వెల రు. 34-0-0.**

ప్యాకింగు పోస్టేజి వేరుగా నివ్వవలెను.

## అమృతామలకతైలం

శిరస్సునకండ్లను సర్వదా కాపాడును
అన్నివిధ శిరోరోగములనుబోగొట్టును
పార్శ్వనొప్పులను దూరము జేయును
కణతనొప్పులను నిర్మూలము జేయును
పీనసరోగముల రానివ్వను
మెదడుకు బలము జేయును
కర్ణరోగములను నశింపజేయును
కండ్లకు చలువజేయును
అపస్మారముల దూరము జేయును
తలనరములకు బలమునిచ్చును
నేత్రరోగములకు హితము
మూర్ఛలను బోగొట్టును
తల మండును బోనణచును
వెంట్రుకలను నెరయకుండ జేయును
విద్యార్థులకు సర్వదా హితము
వెంట్రుకలను పట్టుకుంచవలెబెంచును
యోచన జేయువారికి మిక్కిలి హితకరము
మాడుపోట్లను నిర్మూలము జేయును
చర్మరోగులకు మంచి జేయును
తలమంటలను మాన్పును
అధికనిద్రను తగ్గించును
నిద్రలేమిని బోగొట్టును
దీనిగుణములను అనుభవజ్ఞులకు దెలుసును

**వెల బుడ్డి 1-కి అణాలు 12.**

# వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లు

ఎ. వి. ఎస్. ఎ. ఎమ్. బి., వారి

## ప్లేగుమందులు.

మహామారి (ప్లేగు) నుండి ఎంతమాత్రము భయము లేదు

శ్రీ గద్వాల మహారాజు గారి మెప్పుచే బంగారు పతకమును బొందిన మా ప్లేగు మందులను గడచిన పదునాలుగు వత్సరములుగ బర్మాలోను ఇండియా యందలి పలుభాగములయందును వుపయోగించి అనేక ప్రాణులు సుఖము బొందిరి.

ప్లేగుగల ప్రదేశముల దీనిని మేము చెప్పుప్రకారము సేవించుచుండిన ప్లేగు బాధ యెంతమాత్రము బాధించదు. చిన్నలు, పెద్దలు, గర్భిణి స్త్రీలకు కూడా నుపయోగించవచ్చును.

### హైమాదిపానకం.

పెద్దసీసా 1-కి రూ. 1—0—0
చిన్న సీసా 1-కి 0—10—0

### శతధౌతఘృతం.

పెద్దసీసా 1-కి రూ. 0—12—0
చిన్న సీసా 1-కి 0—8—0

## కలరామందులు.

మా కలరామందులు అనేక మ్యునిసిపాలిటీల వారిచేత బొగడబడి యున్నవి.

ఈ రాజధానిలో నీ కలరావ్యాధికై నుపయోగించెడు మందులలో నెల్ల మా కలరామందులు శ్రేష్ఠమైనవని ఖ్యాతి వహించెను.

మా మందులు కలచోట కలరా లేదనియే నమ్మవచ్చును. మేము అనేక వేల జనులకు యిచ్చిచూచి దీని మహిమను దెలిసికొనియున్నాము - అనుట అతిశయోక్తిగా నెంచకూడదు. పసిబిడ్డలు మొదలు పెద్దలకును, గర్భిణీస్త్రీలకు కూడా నుపయోగించనగును. ఇతర మందులవలె మూత్రము బంధించుట మొదలగు దుర్గుణములు లేవు.

కర్పూరాద్యరిష్టం 0-8-0 } అ. 1-2
విషూచిసంజీవని 0-4-0 }

ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

## ఆయుర్వేదాశ్రమం, జి. టి. మదరాస్.